*Issued on 8-6-60*

Volume · XI
No. 2

15th December, 1959
(Tuesday)

6 SEP 196

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## DEBATES

# OFFICIAL REPORT

**Part II—Proceedings other than Questions and Answers.**

## *CONTENTS*


| | Pages |
|---|---|
| Adjournment Motions re | |
| Police firing on the labourers of Visakhapatnam Port (Disallowed) .. | [55–58] |
| Proposed strike of the Andhra Municipal and Local Boards Employees Union in respect of their Demands (Disallowed) | [59– ] |
| Business of the House | [59-60] |
| Statement on the Second Part of the Report of the Pay Committee. . | [61–66] |
| Government Bill | |
| The Andhra Pradesh Village Panchayats Bill, 1959 | [67–72] |
| Announcement re Change in Party position | [73– ] |
| Government Bill | |
| The Andhra Pradesh Village Panchayats Bill, 1959 | |
| —Referred to Joint Select Committee . | [73–121] |


Note—* at the commencement of the speech denotes cofirmation not received in time from the Member

# The
# Andhra Pradesh Legislative Assembly
# Debates

*(Part II—Proceedings other than Questions and Answers)*

OFFICIAL REPORT

**Twenty-sixth day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly**

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Tuesday, the 15th December, 1959.*

The House met at Nine of the Clock.

*[Mr. Speaker in the Chair]*

## QUESTIONS AND ANSWERS

( SEE PART I )

## *ADJOURNMENT MOTIONS*

### *re: Police Firing on the Labourers of Visakhapatnam Port.*

**Sri G. Latchanna (Sompeta)*: The following is the news-item published in the Deccan Chronicle on the 9th December, 1959:

"One labour was killed this evening when police opened fire in the Port area to quell rioting which broke out between two parties of port labourers.

The Visakhapatnam Dock Workers' Union and Visakhapatanam Port Khalasis Union were having bickerings for a ling time. Labourers from these two unions began a riot in the port area this noon. Police was called in. Lathies were used by the police to separate the rioters. Stones fell on the police party who then fired two rounds.

Fifteen persons who sustained minor injuries in the rioting, were given first-aid. The port area continued disturbed till late in the evening.'

ఈ వార్తను పత్రికలో చూచిన రోజునే తమకు నేనీ అడ్జర్నమెంట్ మోషనును అందజేయడం జరిగింది.

ఆ తరువాత, నేను దానికి సంబంధించిన సమాచారమును తెప్పించుకున్నాను. ఆ సమాచారం ప్రకారం, ఫైరింగ్ జరిగిన వెంటనే, అక్కడనే ఒకరు చనిపోయినట్లు, ఆదేరోజున ఆసుపత్రిలో మరొకరు చనిపోయినట్లు తెలిసినది. అక్కడ, హార్బరులో కంట్రాక్టులు యిచ్చే సందర్భములో ఏర్పడిన కొన్ని తగాదాలను పురస్కరించుకుని, ఆ రెండు కార్మిక యూనియన్ల మధ్య వైరుధ్యాలు పెంపొందుతున్నాయని తెలిసి, పోర్ట్ అడ్మినిస్ట్రేటర్ గారు ఒక కంట్రాక్టును సీజ్ చేసి, మరొక కంట్రాక్టును డిక్లేర్ చేయకముందు రెండు యూనియన్ల నాన్-స్ట్రైక్ అగ్రిమెంటు మీద సంతకాలు పెట్టించి తరువాత అదివరకు వున్న కంట్రాక్టును రద్దుచేస్తే దానిమీద వైరుధ్యాలు పెరిగి కొట్లాటలు జరిగాయని తెలిసింది. ఏది ఏమైనప్పటికి అక్కడ పోలీసులు జోక్యం కలుగజేసుకొని కాల్పులు జరపడం వలన వెంటనే ఒకరు, తరువాత ఆసుపత్రిలో ఒకరు చనిపోయినారు. తరువాత జిల్లా కలెక్టరు సెక్షన్ 144ను అమలుజరిపి యీ పరిస్థితిని విచారిస్తున్నట్లు మరుసటి రోజు పేపర్లో చూశాము. అక్కడ రెండు కార్మిక సంస్థలమధ్య వైరుధ్యములు పెరిగి కొట్లాటకు సిద్ధమైన సమయములో అసలు పోలీసులు కాల్పులు జరుపవలసిన పరిస్థితి ఎందుకు కలిగింది? ఈ విషయాలన్నీ, సాకల్యంగా విచారించుటకు గాను యీ సభను వాయిదా వేయవలసిన అవసరముందని నేను మనవిజేస్తున్నాను. ఒకవేళ యీ సమయములో సభను వాయిదా వేసే అవకాశం లేదని మీరు చెప్పే పక్షములో కనీసం ప్రభుత్వం యీ సంఘటనపై బహిరంగ విచారణ జరుపుటకు పూనుకొనవలసి వుంటుందని తమ ద్వారా ప్రభుత్వమును కోరుతున్నాను. ఉత్తరోత్తరా యిటువంటి పరిణామాలు జరుగకుండా అక్కడ శాంతియుత పరిస్థితుల యొక్క ఆవశ్యకత దృష్ట్యా నేను యీవిధంగా కోరుతున్నాను.

*ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. సంజీవరెడ్డి) —అధ్యక్షమహాశయా! ఒకరు చనిపోయిన మాట నిజమే కాని రెండవ వారు కూడా చనిపోయినట్లు నావద్ద సమాచారం లేదు. వారి వద్ద అడిషనల్ ఇన్ఫర్మేషన్ వుంటే దానిని నేను కాదనలేను. నేను ఫోన్ మొదలైన విధానాలద్వారా ఇన్ఫర్మేషన్ తెప్పించుకున్నాను. కాని రెండవ వారు కూడా చనిపోయినట్లు నాకు తెలియరాలేదు. గౌరవసభ్యులు చెప్పినట్లు ఇది అక్కడి రెండు యూనియన్ల మధ్య తగాదావలన సంభవించినది. ఏవో కంట్రాక్టులు తీసుకోవడంలో వైరుధ్యాలు పుట్టి, పెరిగినట్లు తెలుస్తున్నది. అసలు అందులో వ్యక్తిగతమైన ద్వేషాలకు ఎక్కువపాలు వున్నట్లు నేను అనుకుంటున్నాను. అందులో రాజకీయాలేమీ లేవు. అప్పుడప్పుడు అక్కడ వారు దెబ్బలాడుకోవడం జరుగుతూ వుండేది, ఆ దినం మాత్రం దాదాపు వెయ్యిమంది మనుష్యులు, రెండు పక్షాలు ఆర్మీ మాదిరిగా నిలబడి చేతుల్లో కత్తులు పట్టుకుని కేకలు వేస్తూ దెబ్బలాటకు తలపడ్డారు. అప్పుడు పోలీసు మధ్యలో వుండి, ప్రివెంట్ చేయడానికి ఎంతో ప్రయత్నం చేశారు. మెగాఫోన్స్ ద్వారా 'డిస్పర్స్ కండి, లేకపోతే ఏమైనా చేస్తాం' అని చెప్పారు. ఎంతో ప్రయత్నం చేశారు. ఆ

తరువాత ఉద్రేకముతో రెచ్చిపోతుంటే లాఠీఛార్జీ చేశారు ఇదేమీ పోలీసులకు, వాళ్లకు వాచ్చిన క్లాష్ కాదు. ఆ రెండు పక్షాలు 'నరుక్కుంటాము' అంటుంటే శాంతియుత పరిస్థితులు కల్పించడానికి పోలీసు సాధ్యమైనంతవరకు ప్రయత్నించింది. ఉద్రేకాలు పెరిగి ఒకరిమీద ఒకరు పడడానికి ప్రయత్నిస్తుంటే పోలీసులు లాఠీలు ఉపయోగించారు అప్పుడు రాళ్ళు విసరడం మొదలుపెట్టారు. పోలీసు సూపరింటెండెంట్‌కు డెప్యూటీ సూపరింటెండెంట్‌కు తదితర ఆఫీసర్లు మొత్తం యిరవై మందికి దెబ్బలు తగిలాయి. వాళ్ళకు దెబ్బలు తగలడం యిప్పుడు ప్రశ్న కాదు. ఆ తరువాత పోలీసు పార్టీని సరౌండ్ చేశారు. అప్పుడు ఆ రెండు పక్షాలు ఒకరి నొకరు చంపుకోకుండాను, పోలీసు పార్టీకి ప్రమాదం జరుగకుండాను, పరిస్థితులను కంట్రోలు చేయడం కొరకు రెండు రౌండ్లు కాల్చడం జరిగింది ఆ విధంగా కాల్చినప్పుడు—దురదృష్టవశాత్తూ—ఎక్కడ ఏవిధంగా కాల్చినా, అది దురదృష్టము వలననే- ఒకరు చనిపోయారు. అది నిజంగా దురదృష్టకరమే. ఆ పరిస్థితులలో—తలలు బద్దలుకొట్టుకొని, యింకా ఎక్కువమంది చంపుకొనడానికి సిద్ధముగా వున్న సమయములో- ప్రివెంట్ చేయడానికి ప్రయత్నించడం తప్పు కాదనుకుంటాను. Preventive action is much more important than taking action after the incident. పోలీసులు మొదటి నుండి వారి దెబ్బలాటను ఆపడానికి ఎంతో ప్రయత్నం చేశారు వారు మధ్యలో చిక్కుకునిపోయారు, పాపం. They are doing a thankless job కొట్టుకో వద్దయ్యా అని మాగఫోన్సు ద్వారా చెప్పారు పైగా అక్కడ వున్నది చిన్న ఆఫీసరులే కాదు డి.వై. యస్.పి. మొదలైన వారంతా అక్కడ వున్నారు. సభ్యులు చెప్పినట్లుగా కలెక్టరుగారు సెక్షన్ 144 అమలుచేశారు. ఇప్పుడు పరిస్థితులు ప్రశాంతముగానే వున్నవి— at the cost of one man's life ...

*Mr. Speaker:* Or two men's lives?

*Sri N. Sanjeeva Reddy:* I do not know. If that is correct, it does not matter.

ఇప్పుడు పరిస్థితులు ప్రశాంతముగనే వున్నవి. Collector has already ordered a Magestrial enquiry. ఈ సమయములో మన మెవరమైనా అందులో జోక్యం కలుగజేసుకొనడానికి ప్రయత్నిస్తే ఫలితం లచ్చన్నగారి మాటల్లో చెప్పాలంటే- విషపరిణామాలకు దారితీయవచ్చు. The best thing that we can do is to allow the officers to create a peaceful atmosphere there. లేకపోతే అక్కడ మరల ఉద్రేకాలను రెచ్చగొట్టడానికి ప్రయత్నించడమే అవుతుంది. పైగా అక్కడ మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ జరుగుతున్నది కూడా. కనుక యిప్పుడు దీనికిగాను సభను వాయిదా వేయడమువలన లాభమేమీ లేదని అనుకుంటున్నాను.

శ్రీ లచ్చన్నగారు నేనిచ్చిన సమాధానముతో అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.

*Mr. Speaker:* I disallow this adjournment motion:

(Sri Ravi Narayana Reddy rose)

I have closed. Adjournment Motion is disallowed. It is going on in the normal way and, therefore, no adjourment arises.

*శ్రీ జి. లచ్చన్న:* On a point of information, Sir. దీనివిషయములో మేజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ జరుగుతున్నదని మంత్రిగారు చెబుతున్నారు.. కలెక్టరు గారు కూడా దర్యాప్తు చేస్తున్నట్లు పత్రికలలో వచ్చినది. లేక ప్రభుత్వమే ప్రత్యేకంగా ఆర్డర్సు జారీచేసి, ఒక మెజిస్ట్రేటును విచారణకు నియమించారా?

*శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—* ఇప్పుడు ప్రత్యేకంగా ఆర్డర్సు జారీచేసి ఆవిధంగా చేయవచ్చు. కాని వారు చర్య పుచ్చుకున్నారనే విషయం తెలిసిందే. కనుక ప్రభుత్వం యిప్పుడు ప్రత్యేకంగా చర్యలేమీ తీసుకోవలసిన అవసరం లేదనుకుంటాను. అవసరమైన దర్యాప్తునంతా వారక్కడ చేస్తున్నారు

*శ్రీ ఆర్. నారాయణరెడ్డి (భోన్‌గిరి):—* అధ్యక్షా, దురదృష్టవశాత్తు ఆ సంఘటన జరిగిందనే విషయముతో నేను ఏకీభవిస్తున్నాను. ఆ రెండు గ్రూపులు కొట్టుకోడానికి తయారైనప్పుడు వారిని డిస్పర్స్ చేయవలసి వున్నమాట నిజమే. అయితే వారిని డిస్పర్స్ చేయుటకు అన్ని ప్రయత్నాలు చేసిన తరువాతనే కాల్పులు జరిగినవా? టియర్‌గాస్ వలన కూడా గుంపును చెల్లాచెదరు చేయవచ్చు. పోలీసులు ఆ చర్యను తీసుకున్న తరువాతనే కాల్పులు జరిపారా?

*శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—* అధ్యక్షా, నేనా విషయమును చెప్పడం మరచిపోయాను. టియర్‌గాస్‌ను అన్ని సమయాలలో ఉపయోగించడానికి వీల్లేదు

It depends upon the position of the police and the mob. అది ఆ గుంపును చెల్లాచెదరు చేయడానికి గాక పోలీసులకే అప్లయి అయ్యే పరిస్థితి ఏర్పడింది. The breeze was flowing on the side of the police. అక్కడికీ ఎంతో ప్రయత్నం చేశారు. లాభం లేకపోయింది. వాళ్లనే అది చుట్టుముట్టే పరిస్థితి ఏర్పడితే మానివేశారు.

*Sri R. Narayana Reddy:* Police could have gone to the other side and thrown the thing.

*Mr. Speaker:* The matter is closed now.

### *re: Proposed Strike of the Andhra Municipal and Local Boards Employees Union in respect of their Demands*

*శ్రీ జి. యల్లమందారెడ్డి (కనిగిరి):– అధ్యక్షా, 15వ తేదీన సమ్మెచేస్తామని స్థానిక సంస్థల ఉద్యోగులు నోటీసు ఇచ్చారు. వారికి యిదివరకు వున్న House Rent Allowance ను cut చేయడం జరిగింది. రెండవ వేతనాల కమిటీ సిఫార్సులలో ఏమి ఉన్నాయో మంత్రిగారు చెబుతారనుకోండి. వారి కోర్కెలలో 'enjoyment of week-end holiday as stated in G O Ms No 860, Health dated 7-4-58 ప్రకారం, pay committee సూచించిన scales ను implement చేయాలని కూడా వున్నవి. ఈ పై మూడు కారణాలను పురస్కరించుకొని వారు one-day protest strike' చేయుటకు నిర్ణయించి నోటీసు ఇచ్చారు. ముఖ్యంగా House Rent Allowance విషయమై మంత్రిగారు సెలవివ్వాలి. ఈ విషయాలను చర్చించుటకుగాను సభను వాయిదా వేయాలని నేను కోరుచున్నాను.

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారు దీనిని గురించి యీవేళ చెప్పబోతున్నారు. Hence there is no necessity for considering this.

శ్రీ జి. యల్లమందారెడ్డి:– మంత్రిగారి statement లో యీ విషయాలన్నీ వస్తే ఇబ్బంది లేదు. కాని యీ సిఫార్సులు కూడ అన్ని conditions ను satisfy చేయలేవు కదా! కాబట్టి యీ విషయాలు వస్తాయని మంత్రిగారు చెబితే నాకు ఆక్షేపణ లేదు.

మిస్టర్ స్పీకర్.–మంత్రిగారు statement ఇచ్చిన తరువాత వారు సంతృప్తి పడతారో లేక అసంతృప్తిగా ఉండి మళ్ళీ strike notice ఇస్తారో- చూద్దాము. So, for the present not necessary. మంత్రిగారు చెప్పబోతున్నారు కనుక ఇప్పుడే మీ అవసరం లేదు. కనుక disallow చేస్తున్నాను.

## *BUSINESS OF THE HOUSE.*

మిస్టర్ స్పీకర్:—శ్రీ ఆర్. చంద్ర ఓబులరెడ్డిగారు, కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో చేరాను' అని నాకు ఒక ఉత్తరం వ్రాశారు.

*శ్రీ బసవ మానయ్య (అందోల్):— అధ్యక్షా, మెదక్ జిల్లా పరిషత్తు సమావేశము డిసెంబరు 17వ తేదీన ఉన్నదని మాకు నోటీసులు వచ్చినవి. M.L.As అంతా కూడా జిల్లా పరిషత్తులో సభ్యులు శాసనసభల సమావేశం జరుగుతున్నప్పుడు Planning Committee మున్నగునవి సమావేశాలు జరపడం ఇదివరకు సాంప్రదాయంగా లేదు. ఇప్పుడు కూడ ఆ సాంప్రదాయమునే అనుసరిస్తే బాగుంటుంది. మరి దీనిని గురించి మంత్రిగారు తగు ఏర్పాట్లు చేస్తారా?

*ఆర్థిక ప్రణాళికశాఖల మంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) :– ఇదివరకు ఉన్న బ్లాకు కమిటీలు, ప్లానింగ్ కమిటీలు నామినేట్ చేయబడినటువంటివి. ఇప్పుడు జిల్లా పరిషత్తులు, సమితులు ఎన్నుకోబడిన సంస్థలు. గౌరవ సభ్యులందరూ వాటిలో సభ్యులే. శాసనసభ సమావేశాలు జరిగేటప్పుడు వారు సమావేశాలకు పిలవకుండా ఉండడం మంచి సాంప్రదాయం. వాటిలోని సభ్యులే అక్కడ నిర్ణయాలు చేసుకోవాలి కాని, ఇక్కడ నుంచి ప్రభుత్వం వాయిదా వేయాలని ఆజ్ఞలు పంపించడం మంచిదికాదు.

మిస్టర్ స్పీకర్ :—అది interference అవుతుంది. ప్రభుత్వానికి అధికారం లేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఆ భయంవల్లనే ఈ విషయం గౌరవ సభ్యులకు వదలివేయడమైనది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) :— "మీటింగు వాయిదా వేయండి"... అని ప్రభుత్వం వారు చెప్పినంత మాత్రాన interfere అవుతున్నారని మేము అనడం లేదు. వారు అనేకం చేయడంవలన interfere అవుతున్నారని చెప్పవలసి వస్తోంది

మిస్టర్ స్పీకర్ :—అక్కడి ప్రెశిడెంటులకు, సెక్రటరీలకు శాసనసభ సమావేశం జరుగుతున్నదని తెలుసు. ప్రభుత్వం interfere కాదు, కాకూడదు.

శ్రీమతి వై. సీతాకుమారి (బాన్స్వాడ) :– శాసనసభ సమావేశాలు జరిగేటప్పుడు జిల్లా ప్లానింగు కమిటీలకు శాసనసభ్యులను పిలవకపోవడమనేది ఆచారంగా వస్తున్నది. ఆ కమిటీవారు లెజిస్లేచర్ సెక్రటరీగారికి వ్రాసి తెలుసుకొన్న తరువాత శాసనసభ సమావేశం లేని సమయంలోనే నిర్ణయిస్తున్నారు. కాబట్టి మంత్రిగారు యిప్పుడు తగు చర్య తీసుకుంటారా ?

మిస్టర్ స్పీకర్ :– నాకు, మన శాసనసభకు మంత్రిగారికి కూడ అట్టి అధికారం లేదు. ఆ సంస్థలు కొత్తగా వచ్చాయి. అందులో సభ్యులైనవారంతా తగు ఏర్పాటు చేసుకోవాలి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులు :– Interfere కాదలచుకున్నా కూడ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి అధికారం లేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :–అధికారం ఉండకూడదనే నేను అనుకొంటున్నాను.

శ్రీ బసవమానయ్య :. నేను కొన్ని Short Notice Questions పంపించాను. వాటిని తమరు allow చేశారు. వాటికి జవాబులు ఎప్పుడు వస్తాయి?

మిస్టర్ స్పీకర్ :– 23వ తేదీలోపున వస్తాయి.

# STATEMENT ON THE SECOND PART OF THE REPORT OF THE PAY COMMITTEE

**Sri K. Brhammananda Reddy* Mr. Speaker, Sir,

With your permission, I wish to make a Statement on the Second Part of the Report of the Pay Committee dealing mainly with the Revised scales of pay of employees of Local Bodies other than the Teaching Staff, printed copies of which will be made available to the Hon'ble Members of the House shortly. I would recapitulate that the Pay Committee appointed in May 1958 submitted in November 1958, Part I of its report relating to the pay scales of Government employees and the teaching staff of the Local Bodies and Aided Schools. Copies of the Report were also made available to all the Members of this House after acceptance of its main recommendations by Government. I would also recapitulate that on receipt of certain representations on the recommendations of the Committee, the Government set up a Cabinet Sub-Committee in March 1959, to look into the grievances of the employees and to report its findings to the Government. The Government after considering the findings of the Cabin e Sub-Committee, issued final orders in June 1959, on the firs part of the Committee's Report.

2. The Pay Committee has now submitted part II of its Report. I am glad to state that the Pay Committee while proposing revised scales of pay for various categories of posts under the Hyderabad and Secunderabad Municipal Corporations and other Local Bodies, has eliminated, as far as possible, the existing disparities in the matter of pay scales between the Government employees and the employees of Local Bodies Hon'ble Members may be aware that the teaching staff of the District Boards and other Aided Educational Institutions were already sanctioned the same scales of pay as for their compeers in Government services, as recommended in Part I of the Pay Committee Report.

3. I shall now briefly refer to the salient features of Part II of the Report. The Committee has recommended for the employees of the Local Bodies the same scales of pay as it had recommended in Part I of its Report for similar categories of posts in Government services. Class IV employees,

Lower and Upper Division Clerks under the Local Bodies are proposed to be given the same scales of pay as under Government. Similarly, for Engineering Supervisors of Buildings, Water Works and Town Planning, and for Agricultural and Veterinary Graduates, the Committee has recommended the same scales of pay which it recommended for their counterparts under Government. The Sanitary Inspectors under the Local Bodies have been proposed to be given the same scales of pay which the Committee had recommended for Health Inspectors under the Government. The License Inspectors under District Boards possessing the same qulification as that of Health Inspectors in the Public Health Department of the Government, have been proposed to be given the same scale of pay recommended for Health Inspectors under the Government. For Health Assistants in Andhra area, the scales of pay applicable to similar categories of posts under Government have been proposed. The scales of pay now recommended for Accounts and Revenue Officers in the Andhra Muncipal Subordinate Service have been improved upon to facilitate transfers by removal of some of the existing disparities.

4. For all whole-time employees, excluding Work-Charged Establishments or those met from contingencies, of Local Bodies, the Committee recommended the same rates of Dearness Allowance and Compensatory Allowance in certain towns and cities sanctioned by Government to their employees in G.O Ms. No. 1044 Finance dated 24-6-1959. The Committee also suggested that the revised scales be given effect from 1st October 1959 and that the fixation of pay of the existing incumbents in the revised scales should be subject to the same principles which governed the fixation of pay of Government employees. The Government have accepted the above recommendations of the Committee. The employees will continue to draw House Rent Allowance at the existing rates till the date of enforcement of the revised pay scales.

5. The upward revision of pay scales calculated on average basis including the cost on account of the salaries of the teaching staff of Local Bodies and aided institutions involves an extra cost of about Rs. 135 lakhs per annum. The Committee has noted that without adequate financial

aid from Government, the Local Bodies would not be in a position to implement the Committee's recommendations. The Committee, has therefore, suggested that a portion not exceeding half of the additional cost on salaries and allowances of all employees of Local Bodies including School Teachers, should be met by Government in the form of grant-in-aid, and that the position might be reviewed at the end of five years. This recommendation of the Committee has also been accepted by Government

6. Following this rise in the salaries of the employees of the Local Bodies to the level of those obtaining in Government departments, I hope that the standards of work and qualifications of employees of the Local Bodies will come up to the standards prescribed in Government services, which is imperative in view of the larger responsibilities which with the passage of time Local Bodies will have to shoulder.

Sir, in this connection, as Chairman of the Pay Committee I have to express my grateful thanks to the Chief Minister and my other colleagues in the Cabinet for accepting our recommendations *in toto*.

I would like the House to recall to its memory the fact that even when the Central Pay Commission was sitting and conducting its deliberations, it has been the view of this State Government that disparities in scales of pay between the Central and State Government employees should not exist, except possibly in regard to allowances etc. depending upon the place and population I have made my intention and the intention of the State Government clear in that regard. Unfortunately, however, Sir, after the recommendations of the Central Pay Commission were announced this view was, for various reasons, not accepted either by the Central Pay Commission or by the Government. I am not entering into the merits of that matter now—whether it is good or not good : that is absolutely irrelevant in the present context. But so far as this Government is concerned, whether it is a Government employee or a local body employee, we thought that it is in the fitness of things that we should recommend the same scale of pay for both the Government as well as the local body employees. I am very glad I am

sure the House will join with me in an expression of satisfaction, namely, that, so far as this State is concerned, this State will be the first to implement this kind of decision. namely, that there shall be no distinction in the scales of pay-not only in the scales of pay, but in the matter of dearness allowance, compensatory allowance, that is to be granted. I am very glad about it I know the condition of things existing in some other states also. We are glad that this State and this Government have taken a very wise decision and necessary decision in view of the importance, that we attach to the decentralization programme and the importance we attach to the services serving under local bodies.

Reference was made about the house-rent allowance. You will recall to your memory that the first part of the report as accepted by the Government does not have any house rent fixed. It has been merged with pay. There is some dearness allowance and some compensatory allowance, depending upon the population. We hold the same view so far as employees of local bodies are concerned, and give the same concession regarding the dearness allowance or compensatory allowance. Therefore, in view of the fact that the house-rent got merged with pay and in view also of the fact that Government has decided to accept the recommendations from 1-10-1959, the question of house rent does not arise and it need not trouble anybody, as the employees will not lose a single pie in that regard. I have nothing more to say, and I am sure that the 15 or 20 thousand employees of local bodies will be satisfied with the recommendations of the Pay Committee and their acceptance by the Government. I am also sure that the expression of opinions by hon. members of this House as well as of the Upper House in this regard has been fully met by the Government.

*(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):-On a point of information Sir, మంత్రిగారు స్టేటుమెంటులో contingencies క్రిందను work-charged establishment క్రిందను వచ్చే staff ఈ రికమెండేషన్సులో రారని చెప్పారు. వారిని గురించి ఇంకా decide చేయలేదా? వారిని వదిలివేసినట్లేనా?

*Sri K. Brahmananda Reddy:* I have read clearly, Sir.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- Contingencies క్రింద work-charged establishment క్రింద వచ్చేవారు చాలా మంది ఉన్నారు మునిసిపాలిటీలలోనే వేలకొలది sweepers ఉంటారు వారికి benefit ఏమైనా రాబోతున్నదా, లేదా ?

*Sri K. Brahmananda Reddy:* That is a matter, Sir, which cannot be disposed of in this manner.

*Sri Pillalamarri Venkateswarlu* It is not to be disposed of. The only point of information that I am raising is, that the House will be satisfied if the information is supplied.

*Sri K. Brahmananda Reddy* At the opportune time, Sir, that will be disclosed.

మిస్టర్ స్పీకర్ :- వారి విషయం విచారణలో ఉన్నదా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :- విచారణలో ఉన్నదని చెప్పలేను, thinking లో ఉన్నది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — ఇంతవరకు నిర్ణయం చేయలేదా, లేక దాని మీద కూడా ఒక ప్లాన్ ఉందా ?

మిస్టర్ స్పీకర్ :- ఇందులో లేదు.

శ్రీ జి. యల్లమందారెడ్డి :- వెంకటేశ్వర్లుగారు చెప్పిన విషయం ఆలోచనలో ఉన్నా, ఆలోచించి నిర్ణయించిన ఈ స్టేటుమెంటులోని విషయాలపైనైనా సభ వారు చర్చించడానికి అవకాశం ఎప్పుడు కల్పిస్తారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి .— ఈసారి ఎప్పుడైనా అవసరమని తోస్తే చర్చించ వచ్చు. Discussion కు అవకాశమే లేదు

There is no disparity between a Government employee and a local body emplyee. That is the main recommendation here. It is a very laudable thing. I have to supply copies of these things to hon. members-copies of the statement I made as well as the several scales of pay etc., and they will have also opportunity to look into those things. If the hon. members want and if sometime is found later when we next meet, we may consider this question then, if need be.

మిస్టర్ స్పీకర్: ఇది ఒక భాగము; మరొక భాగం ఏదైనా ఉన్నదా ? లేక మీ కమిటీకిచ్చిన terms of reference దీనితో ఆఖరైనదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ఇంకొక పార్టు ఉన్నది Conditions of service కు సంబంధించిన పార్టు అది. అందులో ప్రభుత్వోద్యోగులు, లోకల్ బాడీస్ ఉద్యోగులు, అందరూ వస్తారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— ప్రభుత్వం తరఫున మంత్రిగారు ఒక స్టేటు మెంటు వేసినపుడు దానిపై చర్చ కావాలని అడిగే అవకాశం సభ్యుల కున్నది. స్పీకరుగారు అనుమతి ఇస్తే చర్చ పెట్టుకోవచ్చును. ఇది చాలా ముఖ్యమైన విషయం. లక్షల మంది ప్రజలకు సంబంధించిన విషయం. ప్రభుత్వం చేసిన laudable పనికి అభినందించే అవకాశం ఉంటుంది. లేకపోతే ఎవరైనా విమర్శించ దలచినా విమర్శించే అవకాశం ఉంటుంది. 21 వ తారీఖు లోపలనే అట్టి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. Service conditions నిర్ణయించడంతో Pay Committee report finalise అయిపోతుంది. Contingencies కు work-charged establishment కు చెందినవారిని వదిలివేసినట్లు కనిపిస్తున్నది. చర్చకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి .—దానిపై చర్చ చేయడానికి ఈ సభకు అధికారం లేదని నేను మనవిచేయలేదు. ఊరికే ఉపన్యాసాలు చెప్పడంవల్ల లాభంలేదు. ఈ వివరాలన్నింటిని నా స్టేటుమెంటుతో సహా అచ్చువేయించి సభ్యులకు కాపీలు పంచిపెడతాము. వారు అన్నీ క్షుణ్ణంగా తెలుసుకుని అధ్యక్షుల వారి ఇష్టమైతే మరొకపుడు చర్చ జరుపవచ్చును, వచ్చే సమావేశంలో జరుపవచ్చును.

మిస్టర్ స్పీకర్ — వాటి కాపీలు సభ్యులకు పంపుతారు. సరోజ్ఞతో తేలే విషయం కాదు. ఒక నెలలో పోయేది లేదు. All that will come up in the next session. Not now.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : తమరు తొందరగా ఒక నిర్ణయానికి రావద్దని ప్రార్థన. అయిదు సంవత్సరాల పరిపాలనలో ఒక నెలలో పోయేది ఏమీ లేదు. నిజమే. ఇప్పుడు పరిస్థితి చాలా తీవ్రంగా ఉంది. కొన్ని సంఘాలు సమ్మె నోటీసు లిచ్చి ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్: ఇస్తే ఇస్తారు. దానికేమిచేస్తాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: మంత్రిగారి స్టేటుమెంటును సైక్లోస్టయిల్ చేసి అయినా ఇవ్వవచ్చును. అనేక వేల మంది కార్మిక జనాభా దీని విషయమై ఆతాతనకంగా ఎదురుచూస్తున్నారు. వదలిపెట్టిన వారి విషయం చెప్పుకునేందుకు మాకు వీలుంటుంది. చర్చకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఈ రిపోర్టు శాశ్వతముగా ఉండేది కనుక తప్పిశ్శన్నీ అచ్చువేసి మెంబర్లకు పంచిపెట్టవలసిందిగా గవర్నమెంటు వారికి చెబుతున్నాను.

ఈ సమావేశములో దీనిపై చర్చకు వీలులేదు. వీలు వెంబడిని వచ్చే సమావేశములో చూసుకుందాము. అప్పుడు అడగండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): అన్ని డిపార్టుమెంటులలో ఉన్న work-charged వాళ్ళకు *ad hoc* allowance ఆరు రూపాయి లిమ్మన్నారు.......

మిస్టర్ స్పీకర్: మీరు ఆ రిపోర్టుమీద మాటలాడుతున్నారా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: Information అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: దేనికింకా information? ఆ subject close అయినది మరల సందర్భము వచ్చిన తరువాత చెప్పండి.

## GOVERNMENT BILL

## *The Andhra Pradesh Village Panchayats Bill 1959.

శ్రీ కె. వి. నరసింహారావు (మంథాని): అధ్యక్షా, ఆంధ్ర తెలంగాణా ప్రాంతములలో వేరువేరుగా ఉన్న పంచాయతీ చట్టములను సమన్వయముచేసి సమగ్రముగా ఒకే చట్టమును ప్రవేశపెట్టినందుకు మన ప్రభుత్వాన్ని అభినందించవలసిన అవసరముంది. రెండు చట్టములలో ఉన్న మంచి provisions అన్నింటినీ పొందుపరచి తయారుచేయవలసిన అవసరం ఎంతయినా ఉందని చాలా కాలము నుండి అనుకుంటున్నాము. కాబట్టి క్రొత్తగా మనముందుకు వచ్చిన బిల్లును చాలా జాగ్రత్తగా పరిశీలించి ఆమోదించవలసిన అవసరముంది. ఈ బిల్లులో ఉన్న చిన్న చిన్న provisions అన్నింటినీ ఒకటొకటే తీసుకుని చర్చించవలసిన సందర్భము యిది కాదు. కాబట్టి general గా ఇందులో ఉన్న సామాన్యమైన విషయాలను అన్నింటిని కొంతవరకు సమీక్షించి దానిలో నా అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నాను. ఈ బిల్లులో ప్రతి గ్రామపంచాయతీకి ఒక నిధిని వేరుగా ఏర్పాటుచేయడం, గ్రామ పంచాయతీలకు చాలా విషయాలలో చాలా అధికారాలు ఇవ్వడం ముదావహమైన విషయములు. ఈ అధికారాలన్నీ కూడా సరిగ్గా అమలుపరచాలనీ, వాటిలో ఏవిధమైన అవకతవకలు ఉండకూడదు అనే విషయములో తగు జాగ్రత్త తీసుకొనవలసిన అవసరముంది. ఆవిధముగా అమలు జరిపినట్లయితే దేశములో గ్రామ స్వరాజ్యము సుస్థిరముగా ఉండడానికి అవకాశాలు ఏర్పడతాయని నేను అభిప్రాయపడుతున్నాను. అయితే ఈ సందర్భములో కొన్ని సందేహాలు నాకు కలుగుతున్నాయి. గౌరవనీయులైన మంత్రిగారు వాటిని పూర్తిగా నివారణ చేస్తారని నేను ఆశిస్తున్నాను. ఈ బిల్లును తయారుచేయునపుడు బహుశః మనం యిటీవలనే pass చేసుకొన్న పంచాయితీ సమితి జిల్లా పరిషత్తు చట్టాన్ని దృష్టిలో ఉంచుకొన్నారో లేదో అనే అనుమానము నాకు మొట్టమొదట కలుగుతున్నది. ఉదాహరణకు యీ బిల్లులో గ్రామ పంచాయతుల term of office 5 సంవత్స

రాలు ఉంటున్నది. కాని గ్రామపంచాయతి అధ్యక్షులంతా ex-officio membersగా పంచాయతీ సమితులలోను, పంచాయతీ సమితుల అధ్యక్షులు ex-officio members గా జిల్లా పరిషత్తులలోను ఉంటారు. ఆ సంస్థలకు 3 సంవత్సరములు గడువు మాత్రమే ఉంది. 5 సంవత్సరములకు 3 సంవత్సరములకు సమన్వయము కుదరక చాలా చిక్కులు సంభవించడానికి అవకాశముంది. కాబట్టి వాటి గడువు 5 సంవత్సరాలైనా చేయవలసిన అవసరముంది. లేక, గ్రామ పంచాయతీల గడువు 3 సంవత్సరములవరకు దింపవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. మూడు సంవత్సరములా, అయిదు సంవత్సరములా అనేది ఇక్కడ అంతగా చర్చనీయాంశము కాదు. దీనిని సెలెక్టు కమిటీలో చర్చించుకోవచ్చు. కాని యీ రెండింటికి సరిపోకుండా సమన్వయముండి తీరాలని మనవిచేస్తున్నాను.

ఈ బిల్లులో చాలా provisions లో జిల్లా బోర్డులు, జిల్లా బోర్డులు అని reference యివ్వడం జరిగింది. ప్రస్తుతము యీ నిముషములో జిల్లా బోర్డులు అంటూ మన రాష్ట్రములో లేవు. వాటికి ప్రత్యామ్నాయముగా యితర సంస్థలు వచ్చినవి. కాబట్టి జిల్లా బోర్డులకు ఉన్న references యీనాడు ఎంత వరకు lagal గా correct అనేది ఆలోచించవలసి ఉంది. జిల్లా బోర్డులకు ఎక్కడెక్కడ references ఉన్నాయో వాటిని అన్నింటిని తీసివేయవలసిన అవసరముంది. జిల్లా బోర్డులను దృష్టిలో పెట్టుకొని ఏ provisions ఎంత వరకు చేశామో వాటిని అన్నింటిని మార్చవలసిన అవసరముందని మనవిచేస్తాను.

ఈనాడు మనం democratic decentralization అనే బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని అమలుపరుస్తున్నాము. ప్రప్రథమముగా భారత దేశమంతటిలో మన ఆంధ్రప్రదేశ్ లోనే యీ ప్రయోగాన్ని మనం సాగిస్తున్నాము. కాని యీ బిల్లును సమగ్రంగా చదివిన తరువాత దాని spirit ఇందులో అంతగా ఉన్నట్లు లేదు. గవర్నమెంటు వారు చిన్న చిన్న విషయాలలో కూడా చాలా అధికారాలు తీసుకొన్నారు. ఇదివరకు ఉన్న జిల్లా బోర్డు బిల్లులోగాని గ్రామపంచాయితీ బిల్లులోగాని యిదివరకటి spirit మాత్రమే కనబడుతున్నది. కాని యీనాడు నవీనముగా మనరాష్ట్రములో ఏర్పరచుకున్న democratic decentralization అనేది ఎక్కడా నాకు అంతగా గోచరించలేదని చెప్పడానికి విచారిస్తున్నాను. అన్ని అధికారాలను గవర్నమెంటు వారు తమ అధీనములో ఉంచుకొని గ్రామపంచాయతీల విషయములో వ్యవహరించడము అంత సరియైన విషయము కాదు. కాబట్టి యీనాడు ఎక్కడెక్కడ గవర్నమెంటు వారు అధికారాలను తీసుకున్నారో వాటిని అన్నింటినీ జిల్లా పరిషత్తుకైనా లేక పంచాయితీసమితికైనా యిచ్చివేయడం బాగుంటుంది. లేకపోతే ఆ spirit కు యీ spirit కు వైరుధ్యము వస్తుంది. ఒక చట్టములో ఒక రకముగా నిబంధనలు చేస్తే యింకొక చట్టములో మరొక రకముగా ఉండకూడదు. ఈ రెండు చట్టములు ఒకదానితో ఒకటి కలిసి ఉన్నాయి. గ్రామపంచాయతీలు, పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తు ఈ మూడు సంస్థలు organic link up లో ఉన్న సంస్థలు. వాటికి సంబంధించిన చట్టముల

లోని provissions లో కూడా ఏవిధమైన వైరుధ్యము ఉండకూడదని మనవి చేస్తున్నాను. ఆ విధముగా యీ బిల్లును సవరించవలసిన అవసరము ఎంతయినా ఉందని నేను అభిప్రాయపడుతున్నాను.

గ్రామ పంచాయతిలో ఉండే ఏడుగురు లేక పదిమంది సభ్యులు ఒకవైపు, గ్రామంలో ఉండే, మిగతా జనాభా ఇంకోవైపు యీ విధముగా రెండు పార్టీలుగా మారి ఎన్నో అవకతవకలు రావడానికి అవకాశముంది. ఎన్నుకోబడిన గ్రామ పంచాయితికి గ్రామంలో ఉండే యితర జనాభాకు సమన్వయము, ఆచరణలో సహకారము ఉండడానికి అంతగా అవకాశము కనిపించడము లేదు ఇది అఖిల భారత స్థాయిలో కూడా ఆలోచనలో ఉంది. కాబట్టి యిదివరకు మన Central Community Development Minister శ్రీ ఎస్. కె. డే గారు చెప్పిన ప్రకారం గ్రామ జనాభాతో గ్రామ పంచాయతికి ఎప్పటికప్పుడు దైనందిన సంబంధము ఉండడము చాలా అవసరము ఇదివరకు హైదరాబాదు చట్టములో గ్రామ సభను పిలవడం ఎప్పటికప్పుడు వారిని సంప్రదించడం, వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరగాలని ఉంది దానికంటె నాలుగడుగులు ముందుకు వెళ్ళి గ్రామ సభతో గ్రామ పంచాయితికి organic సంబంధము ఏర్పరచడము చాలా అవసరమని నేను అభిప్రాయపడుతున్నాను. తెలంగాణా ఆక్టులో వున్న గ్రామ సభనుకూడ ఈబిల్లులో వుంచకుండా తీసివేయడము జరిగింది అది సరియైనది కాదేమోనని నేను అభిప్రాయపడుచున్నాను. గ్రామ సభ ప్రొవిజను మరల ఇక్కడ పెట్టడము దానిని రెషనలైజేషన్ చేసి దానితో ఉపయోగముగా అమలుచేయడానికి ప్రయత్నము చేయాలని మనవిచేయుచున్నాను కొత్త పంచాయితీలు ఎన్నికై వారు వచ్చి పని ప్రారంభించేంతవరకు పాతవారే మెంబర్లుగా వుంటారనే ప్రొవిజను ఇందులో వుంది. అది సరియైన ప్రొవిజను కాదేమోననుకొంటాను. ఆ విధముగా వుండడము వల్ల ముందు జరిగే ఎన్నికలపైన దాని ప్రభావము పడే అవకాశముంటుంది. డెమొక్రటిక్ కన్వెన్షనుకు అంత అనుకూలముగా వుండదు. కాబట్టి ఆ ప్రొవిజనును కూడ మార్చవలసిన అవసరముందని మనవిచేయుచున్నాను. ఆ గ్రామ పంచాయితికి సంబంధించిన నిధిలో ఏయే డబ్బు చేరుతుందనే సెక్షనులో గ్రామ రెవెన్యూ నుంచి ఒక పోర్షన్ ఇస్తామని ఎక్కడ చెప్పబడలేదు. గ్రామ రెవెన్యూనుంచి కనీసం 15% అయినా ఇవ్వాలనే విషయమిదివరకు ఒప్పుకొన్నదే. ఈ విషయములో చాల వరకు యాజిటేషన్ జరుగుతున్నది. కాని ఆమాట ఇందులో ఎక్కడా లేకపోవడము ఆశ్చర్యాన్ని కలుగజేయుచున్నది. అయితే రెసిడ్యూయరీ ప్రొవిజన్సులో ఏదో వుంది కదా అని అనవచ్చును. కాని ఆ రెసిడ్యూయరీ ప్రొవిజనులతో సంతృప్తిపడకుండా గ్రామము యొక్క భూమి ఆదాయమునుంచి ఇంత భాగము తప్పకుండా వుండాలని నిశ్చితముగా ఇందులో చెప్పడము ఎంతైనా అవసరము ఉందని మనవిచేయుచున్నాను. దానిమూలముగా అవకతవకలకు దారితీయకుండా వుండుటకు వీలుగా వుంటుంది. గ్రామ పంచాయితీ మొదట క్షేత్రము ఆదాయమును తెలుసుకొని, దానినిబట్టి ప్లాను చేసుకొనడానికి అవకాశముంటుంది. ఆ ప్రొవిజను

కూడ ఇందులో వుండడము చాల అవసరమని మనవిచేయుచున్నాను. డెమొక్రటిక్ డిసెంట్రలైజేషన్ యొక్క స్పిరిటు మాత్రము యితర చట్టములో వున్న ప్రకారముగా ఇందులో నాకు కనపడ్డం లేదు. సెలక్టు కమిటీ స్టేజిలో బాగా క్షుణ్ణంగా ఆలోచించి సవరించవలసిన అవసరముందని మనవిచేయుచున్నాను. పాతచట్టములో వున్న ప్రొవిజనులను చక్కగా పొందుపరచి సమగ్రమైన బిల్లును తయారుచేసినందుకభినందిస్తూ, నేను ఇంతకుమ్పుందు చెప్పిన విషయాలన్నింటిని ఆలోచించి తగిన రీతిగా చేయడానికి పూనుకొంటారని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

**श्री रंगनाथ बोलनवार (आदिलाबाद)**'- मिस्टर स्पीकर, सर, जो ग्राम पचायत का बिल हाउस के सामने आया है मिनिस्टर साहब ने उसके साथ एक सूची भी दी है। इस सिलसिलेमे हमारे बहुत से दोस्तोंने सूचनाये भी दी हैं। इस बिल और सूची के सबंधमे यह बतलाया गया है की हमारे देहातो के सोशल और एकनामिक अभ्युदय के लिये और डेमोक्रेटिक डीसेंट्रलाइजेशन (Democratic decentralisation) के खातिर इसे हाउस के सामने लाया जारहा है। इस बिल का सबध ग्राम पचायत एक्ट से है। इस बिलके सेकशंस और इसके ढाचेको देखने के बाद मुझे ऐसा मालूम होता है कि हैद्राबाद मे पोलिस एकशन के जमाने मे और पोलिस एक्शन के बाद लोकल बाडीज का जो एक्ट था जो ग्राम पचायतों और म्यूनिस्पल बाडीज के बारे में था उस एक्ट की स्प्रिट उस बिल मे नही है। उस एक्ट के लेहाज से लोकल बाडीज ग्राम पंचायतो और म्युनिसिपालटीज को जो अधिकार थे वे हमे इस आंध्रप्रदेश ग्राम पंचायत बिल में नजर नही आते। हमे लोकल बाडीज पर विचार करते समय तीन बातो को ध्यान मे रखना है। एक तो ग्राम पचायतो का काम्पोजीशन (Composition) है, यानी डीलिमिटेशन और कांस्टीटुवेनसीज का काम्पोजीशन किस तरह से होना चाहिये। दूसरी बात उनके पावर्स (powers) और ड्यूटीज (duties) के बारे में है। और तीसरे हमे फाइनानसेस (Finances) पर विचार करना है। काम्पोजीशन के सिलसिले मे बहुत से दोस्तो ने अपने विचार दिये हैं कि वह कैसा होना चाहिये और क्या इसमें डेमाक्रटिक स्प्रिट है। मैं इस विषय पर अधिक समय न देते हुवे ग्राम पचायतके पावर्स और ड्युटीज के सबंध में अपने विचार हाउस के सामने रखना चाहता हू। ग्राम पंचायत एक्ट में जो एगजिक्यूटिव आफीसर्स कहलाते हैं और जिन्हे एगजिक्यूटिव एथारिटीज बतलाया गया है आप उनके पावर्स देखिये :

The Executive officer will be appointed by the Inspector General of Local Administration with the approval of Government.

यह इस ढंग से है। इनको तनखाहें ग्राम पंचायत के फंड से दीजाती है। लेकिन उनका एपाइंटमेंट ग्रामपंचात नहीं करती बल्कि Inspector General Local

Administration उनका एपाइटमेंट करता है । इसकी वजह से वह पूरी तरह से सरकार ही के सामने जिम्मेदार रहते है । इसके कारण होसकता है कि ग्राम पंचायत जो कोई रेजोल्युशन पास करेगी वह उसको पूरी तौर पर अमल न करे । इस लिये मेरा कहना यह है ग्राम पचायत के अदर मे जो सरवेंटस् (servants) रहते है या एग्ज़िक्यूटिव एथारिटीज या एक्ज़िक्यूटिव आफीसर्स या कलर्कस रहते उनका कनट्रोलिंग पावर ग्राम पचायत ही को होना चाहिये । वे ग्राम पंचायत ही के कट्रोल मे रहे ।·· उनपर कोई डिसिप्लिनरी एक्शन (deciplinary action) लेने का अधिकार भी ग्रामपचायत ही को देना चाहिये । लेकिन इस बिल मे ऐसा नही है । यहा यह बतलाया गया है कि यह अधिकार इनस्पेक्टर जनरल लोकल एडमिनिस्ट्रेशन को रहे । यह भी कहा गया है कि A new provision has been made imposing penalty on the executive authority including the President and Vice-President who fail to submit registers and other records called for by the Inspecting Officer upto Rs. 2000-/.

यह पेनाल्टी ऐसे लोगो पर डाली गई है जो प्रेसीडेंट और वाइस प्रेसीडेंट है । अगर यह लोग हाइयर आफीसर्स को टाइम पर कोई रिकार्ड या रेजिस्टर नही भिजवातेहैं तो उनपर इनस्पेक्टर जनरल लोकल एडमिनिस्ट्रेशन यह पेनालटी डालसकता है । यह विचार करने की बात है । हम आज ग्राम पचायतो और म्युनिस्पालटीज में यह बात नही पाते । हम यह भी जानते है कि पूरी गवर्नमेंट मशीनरी में रेडटेपिजम (redtapism) रहता है और गवर्नमेंट के अधिकारियो को भी कई मुशकिलात पेश आती है । इसी तरह होसकता है कि ग्राम पचायतो में भी कुछ रेडपेपिजम रहे । तो ऐसी सूरत में इस बिल में इस तरह का प्राविजन रखना गलत है । मैं कहूँगा कि इस प्राविजन को पूरे तौर पर निकाल देना चाहिये । इस तरह का प्राविजन रखने की वजह से मै समझता हूँ कि जो नान-आफीशल्स (non-officials) सेवा के उद्देश्य से वहा आना चाहते है वे इस प्राविजन को देखकर आगे नहीं आयेगे । और इसके कारण हम लोकल एडमिनिस्ट्रेशन को जिस ढंग से चलाना चाहते है और जिस बुनयाद पर हम अपना भारत देश बनाने जारहे है हम उस काम में सफल नही हो सकते । इसमे पूरे पावर्स चाहे वह इनस्पेक्टर्स के सबध में हों या कलेक्टर्स के सबध मे, गवर्नमेंट ही को दिये गये है । और ग्रामपचायतों के कमेटीज के एगज़िक्यूटिव एथारिटीज को जो एगजिक्युटिव पावर्स दिये गये थे वह इस बिल में नही है । मैं यह महसूस कर रहा हूँ कि ग्राम पंचायतो के ड्यूटीज तो हद से ज्यादा कर दिये गये है लेकिन उनके पावर्स को महदूद करदिया गया है । इस तरह से यह काम मुझे डर है कि ठीक ढग से नही चल सकेगा ।

इसके बाद आप फाइनानशल पोजीशन के सिलसिले में देखिये। खास तौर पर तेलंगाना एरिया में जो ग्राम पंचायतें हैं उनमें से ६६ प्रतिशत पंचायतों का फाइनानशल पोजीशन (financial position) कमजोर है। हमें इसपर भी विचार करना चाहिये। हमारे मन्त्रीजी ने यह बतलाया कि आज हम उनको लेन्ड रेवेनिव का ३०% दे रहे हैं। मगर मुझे शक है कि ३० % लेन्ड रेवेनिव ग्राम पंचायतों, पंचायत समितियों और जिला परिशद के लिये देते हैं तो उसमें से ग्राम पंचायतों को उनका हिस्सा बराबर दिया जायेगा। यहां ऐसा कोई एशोरेन्स (assurance) नहीं है जैसा कि बंबई गवर्नमेंट ने यह प्राविजन रखदिया है कि लेन्ड रेवेनिव का ३० फीसद हिस्सा ग्राम पंचायतों को देदेना चाहिये। मैं कहूँगा कि यहां भी ऐसा कोई डेफिनिट प्राविजन रखदेना चाहिये। इसके अलावा जैसा कि लोकल बाडीज कानफ्रेन्स में बतलायागया था तेलंगाना एरिया के पंचायत कमेटीज का फाइनेंशनल पोजीशन कमजोर होने के पेशे-नजर उनकी इनकम को बढ़ाने के लिये उस एरिया में एकसाइज इनकम का कुछ हिस्सा भी ग्राम पंचायतों को देना चाहिये। किसी एरिया में शराब की दुकान रहने से सरकार को उस से सालाना तीन चार हजार रुपये की आमदनी होती है। उस से अगर ४० फीसद ग्राम पंचायत को दिया जाये तो उसको सालाना हजार देढ हजार रुपये आसकते हैं। इसी तरह फारेस्ट डिपार्टमेंट भी है। यहां फारेस्ट की जिम्मेदारी किसी हद तक पंचायत पर डाली गई है इस लेहाज से फारेस्ट की भी कुछ आमदनी पंचायत को देनी चाहिये। लेकिन यह असल चीजें रेवेनिव, एकसाइज फारेस्ट इनको न लाकर दूसरी मामूली चीजें लाई गई हैं। और टूल टेक्स को निकाल-कर आक्ट्राय ड्यूटी लाया गया है। मैं समझता हूँ टूल टेक्स ग्राम पंचायत में रखना ठीक नहीं है। इसके साथ ही साथ आक्ट्राय ड्यूटी लगाना भी गैरवाजबी है। इस से ग्राम पंचायत को कुछ आमदनी होने की बजाये उसके लिये सरवेंटस् और स्टाफ वगैरा रखने पर अखराजात ही ज्यादा होजायेंगे। इस नुकतानजर से यह गलत है। छोटे छोटे मौजों में आक्ट्राये ड्यूटी लगाना नामुनासिब रहेगा। इसलिये इसको निकालदेना चाहिये। पहले लोकल बाडीज का फाइनानशल पोजीशन कमजोर न रहने के बावजूद आडिट एक्सपेनसेस (audit expences) और एलेक्शन एक्सपेनसेस (election expences) का बार उनपर नहीं था और यह एक्सपेनसेस गवर्नमेंट ही अदा करती थी। मगर यहां ग्राम पंचायतों का फाइनानशल पोजीशन कमजोर रहने के बावजूद इनपर यह बार भी डाल दिया गया है। इससे उनका बजेट मार खाता है। इसलिये इस बारे में भी जैसा पहले था वैसा ही रहना चाहिये।

मैंने यहां आपके सामने जो सूचना रखी है, उनपर विचार किया जाये और सेलेक्ट कमेटी भी उसी ढंग से सोचे तो बहुत ही मुनासिब रहेगा।

## *ANNOUNECEMENT*
### *re: Change in Party Position*

*Mr. Speaker :* I have received the following letter from Sri G Ramu Naidu :-

"In view of the decision of the S. D P. to dissolve its organisation and join the Congress, I have also joined the Congress Legislature Party "

I shall allot a seat for him later on.

*(Sri P Narsinga Rao In The Chair).*

## *GOVERNMENT BILL*
### *The Andhra Pradeseh Village Panchayats Bill 1959*

*శ్రీ షేక్ మౌలాసాహెబ్ (ఉదయగిరి) :— అధ్యక్షా! గాంధీమహాత్ముడు కలలో చూచిన గ్రామపంచాయితీ రాజ్యమును ఈనాడు మన ప్రభుత్వము ఏర్పాటు చేస్తున్నందుకు నేను అభినందిస్తున్నాను దీనివల్ల వికేంద్రీకరణ అధికారం పల్లె పల్లెకు చేకూరింది ఈనాడు మన ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికలలో దాదాపు 14 వేల మంది పంచాయితీ అధ్యక్షులుగా, దాదాపు 400 మంది సమితి అధ్యక్షులుగా, దాదాపు 20 మంది జిల్లా పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా వచ్చారు. కాని ఈ ఎన్నికలలో కాంగ్రెస్ 1,2 ఓట్ల తేడాతో గెలిచింది అంటే ప్రతిపక్షం దాదాపు సమానంగా నిలవగల్గిందని మనం గుర్తించక తప్పదు. ఈ ఎన్నికలలో అల్ప సంఖ్యాకులు. షెడ్యూల్ ట్రైబ్స్ మైనారిటీ వర్గాలవారు ఎంతవరకు తోడ్పడ్డారన్న విషయం ఆలోచించవలసి వుంది. ఎంతో కష్టపడి సంపాదించిన మన స్వాతంత్ర్యము శాశ్వతంగా ఆచంద్రార్కంగా నిలవాలంటే ప్రజా సహకారం కావాలి. Madras Government ఈ లోకల్ బోర్డు యాక్టు తయారుచేసినపుడు చాల కొద్ది కాగితాలలో తయారైనది. కాని క్రమేణా వచ్చిన అటంకాలకు amendments చేసుకొంటూ వస్తుంటే నేటికది చాలా పెద్ద Act అయింది. ఈ మధ్య ఈ నగరంలో జరిగిన ఒక సమావేశంలో రాజగోపాలచారిగారు ఉపన్యసించినపుడు నాకొక అభిప్రాయం కల్గింది. ఈనాడు మన పరిపాలనావిధానం చూస్తుంటే రాజగోపాలచారిగారి భావాలను ఈ ప్రభుత్వం బలపరుస్తున్నదేమోననిపించింది అట్లా కాకుండా చూడాలని నేను ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ అల్ప సంఖ్యాకుల, ఈ వెనుకబడిన జాతుల, ఈ మైనారిటీ వర్గాల అభివృద్ధికే ఈ వర్గాలు ఎక్కువ పట్టుదలతో పాటుపడాలని హెచ్చరిస్తున్నాను ఇతరుల దుర్బోధలను వినకుండా, ఈ ప్రభుత్వాన్ని బలపరచి, దాని నీడలో నిలవటానికి ఈ వర్గాల వారికి నేను ఈ సలహా ఇస్తున్నాను.

అంతే గాక, ఎన్నికలవల్లనే ముందు ఉండినటువంటి జాగీర్దార్లు, జమీందార్లు పోయినారు. కనుక ఈనాడు పద్ధతులు మరీ ఈరకంగానే ఉంటే, మరీ

తాలూకాకు ఒకరిద్దరుగాని, జిల్లాకు ఒకరిద్దరుగాని జాగీర్దార్లు, జమీందార్లు బయలు దేరుతారు ఆరకంగా జరగకుండ చూడవలెనని మనవిచేస్తున్నాను ముమ్ముందు కాంగ్రెసుకు బలము చేకూర్చడానికి అవసరం వచ్చినప్పుడు, ఇది నా దేశము, మా స్వాతంత్ర్యము అని ప్రతి వ్యక్తి, హిందూదేశములోని 39½ కోట్ల జనాభా, ఏ దేశానైనా ఎదిరించడానికి, తమకనుగుణంగా మన ప్రభుత్వ కార్యకలాపాలలో తోడ్పడవలసిన బాధ్యత హిందూదేశములో ఉండేటటువంటి ప్రతి వారుడికి ఉన్నది. మనం అనుకొంటున్న సమానత్వాన్ని, socialism ను కల్పించి మన విధానాలను ఇతరదేశాలు చూచి దిగ్భ్రమ చెందేటట్లు చేయడానికి ప్రభుత్వము కొన్ని యుక్తమైన సూత్రాలను చేయవలసిన అవసరం ఉన్నదనీ, ఆవిధంగా చేయడం మంచిదని నా వ్యక్తిగత అభిప్రాయమును చెప్పుకున్నాను రెండవది ఈ చట్టములో అల్పసంఖ్యాకులకి, sheduled tribes కు అవకాశము లేక పోయినాగాని, proprotional representation పద్ధతులలో అయినా కానటువంటి ఈ sheduled tribes ను, minorities ను చేర్చుకోవడం అవసరమని మంత్రిగారికి-బ్రహ్మానంద రెడ్డిగారికి స్వయముగా తెలియపరచినాను, ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పబోయే సమయంలో, వారు ఏదో పనిమీద ఉండి చీటి ఇవ్వమంటె చీటి ఇచ్చినాను. కనుక అన్నివిధాలా వస్తున్నటువంటి వర్గాలనే cooption లో కూడా తీసుకోవడం జరుగుతున్నదంటె ఈ minorties ను కేవలం బహిష్కరించడమే అవుతుందన్నమాట ఆరకంగా కాకుండే ఈ proprotional representation పద్ధతిలోనైనా వారిని తీసుకోవడం సమంజసంగా ఉంటుందేమోనని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మొత్తం మీద మనం చేసేటటువంటి మంచి చెడ్డలన్ని, అవి గ్రామస్థాయిలో పోయేటప్పటికి, అవి రాతన రూపము దాల్చి, మంచిది అనేది చెడు అవుతున్నది, చెడు అనేది మంచిది అవుతున్నది, కాబట్టి ఆ బాగోగులను కూడా ప్రభుత్వము గుర్తించాలి. మనం చేసినటువంటి ఈ గ్రామ పరిపాలన యొక్క విధానం రామరాజ్యం అని అనుకొన్నాము. కాని ఆ రామరాజ్యంపోయి, తుదకు ప్రతి గ్రామంలోను రెండు తెగలుగా బయలుదేరి ఆఖరుకు ఇప్పుడు మన లచ్చన్నగారు చెప్పినట్లు, కాల్పులు వగైరాలకు గురిఅయి యుద్ధభూమిగా తయారు అవుతుందేమో, ఆవిధంగా కాకుండా చేయడం అవసరం. ఈనాడు కాంగ్రెసుకు ఎన్నికలలో జరిగిన ఘన విజయాన్ని మనం చూచి సంతోషపడడమే కాకుండా దాంట్లో ఉండేటటువంటి నలుపు ఎంత ఉన్నది, ఎంత సంఖ్యా తేడాలో గెలిచాము, ఈ సంఖ్యా తేడా కావడానికి కారణమేమి, ఇదివరకు జరిగిన పరిపాలనా విధానంలో లోపమా, లేకపోతె, ప్రజల లోపమా అనేది ప్రభుత్వము గమనించి బాధ్యతతో వ్యవహరించవలసి యుంటుంది. అదేవిధంగా ఈనాడు తయారు చేసినటువంటి చట్టము యొక్క బాగోగులు, ప్రభుత్వంపైన, ఈ మంత్రివర్గంపైన శాశ్వతంగా నిలబడిపోతాయి. కనుక అటువంటి నిందారోపణ ఈ కాంగ్రెసు ప్రభుత్వానికి రాకుండా ఈ కాంగ్రెసు ప్రభుత్వము శాశ్వతంగా ఆచంద్రతారార్కంగా నిలబడేటట్లు, ప్రపంచమంతా మన విధానాలను చూచి నేర్చుకొనేటట్లు చేయడానికి ఇటువంటి

మార్పులు చేయడం అవసరమేమో. ఈనాడు పంచాయితీలకు ఇచ్చాము, మీరె రాజ్యాన్ని పరిపాలించుకోండని ఈ సమితుల యొక్క ఈ బ్లాకుల యొక్క ముఖ్యోద్దేశము, నిరుద్యోగ సమస్య నివారింపబడుతుందని, వృత్తులు లేనివారికి వృత్తులు కల్పించడం అవుతుందనే. ప్రజలకు వృత్తులు కల్పించాలంటె, అనేక గనులు ఉన్నాయి. వాటినన్నిటిని ప్రభుత్వము తీసుకోవచ్చు. వాటివల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. కాని ఒకరిచేతిలోని బత్తె పాలు ఒకరు తీసుకొనే ఓట్లు ఉండకూడదు. ఇదివరకు unreserved forests లో పంచాయితీలకు హక్కు ఉండేది. అదేవిధంగా ఈ గనులకు సంబంధించి, అన్నీ కూడా పంచాయితీలకు సమితులకు అప్పగించినట్లయితే, అక్కడ ఉండేటటువంటి నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి వీలు అవుతుంది. అంతేగాకుండా పరిశ్రమల విషయంలో కూడా వాళ్ళకు తగిన అవకాశాలు కల్పించాలి గృహ పరిశ్రమలుగాని, భారీ పరిశ్రమలుగాని నెలకొల్పేటటువంటి స్వేఛ్ఛ వాళ్ళకు ఉండాలి. ఆ రకంగా ఉంటేనే బీద ప్రజానీకం, అల్పసంఖ్యాకుల, minorities తదితరులు అభివృద్ధి చెందడానికి మార్గదర్శకం అవుతుంది. లేకపోతె, ఇది ఒక ధనవంత వర్గమనో, లేక ఒక labour వర్గమనో అనిపించుకొంటుంది. England, America దేశాలలో conservatives, labourites ఆరకంగానే విభజిస్తారు ప్రభుత్వాన్ని ఆరకంగా ఏమీ కాకుంటే అంతా కూడా ఒకే జండాక్రింద, ఒకే ఆశయాలతో, ఒకే పద్ధతులతో నిలబడి, ఏ దేశాన్ని అయినా ఎదిరించడానికి తయారు కావలసిందని దీని ముఖ్యోద్దేశము. హిందూ దేశం యొక్క అభిమతం ప్రపంచానికి ఇప్పుడు తెలియజేయడం కూడా అవసరం. కనుక ఈ చట్టములో ఉన్న లోపాలను సరిదిద్దవలసిందని మంత్రిగారిని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి నా హృదయపూర్వక కృతజ్ఞతాభినందనాలు తెలుపుతూ విరమిస్తున్నాను.

*శ్రీ జి సూర్యనారాయణ *(గజపతినగరం-రిజర్వుడు)*:— అధ్యక్షా, ఈనాడు మనము గ్రామ స్వరాజ్య పరిపాలన గురించి చర్చిస్తున్నాము. మహాత్మా గాంధీగారి మొదటి ఆదేశాలలో ఇది ప్రధానమైనటువంటిది. ప్రజానీకం యొక్క శ్రేయస్సుకు గ్రామ స్వరాజ్యం ప్రధానంగా అవసరమని గుర్తించి ఈ చట్టము ఇంత త్వరగా తీసుకు వచ్చినందుకు ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. అంతే కాకుండా, ఈ చిన్న చిన్న గ్రామాలలో తగాదాలు పెంచుకొని కోర్టులకు పోయి చాలా హీన పరిస్థితులలో క్షీణించిపోతున్న సమయములో, పంచాయితీలవ తగాదాలు పరిష్కరించేందుకు ఒక Conciliation Board ను, న్యాయస్థానాన్ని కల్పించినందుకు కూడా ప్రభుత్వాన్ని మరొక సారి అభినందిస్తున్నాను. గ్రామ పంచాయితీలలో ప్రతి గ్రామములోను పంచాయితీ area లో ఉండవలసిన ఆ స్థానాలలో కొంత reservation నియమించారు. చాలా సంతోషం. హరిజన condidates కు దీనిలో ఒక ప్రాతినిధ్యం ఇచ్చారు. అది కూడా సంతోషమైన విషయమే. కాని ఈ హరిజన ప్రతినిధులకు మాత్రం అక్కడ చాలా హీనంగా చూస్తున్నారు. వారికి ఇవ్వవలసిన గౌరవస్థానం ఇవ్వడం లేదు. నాకు తెలిసినంత వరకు, అనేక

గ్రామాలలో అక్కడ ఉండే గ్రామ పంచాయితీలు హరిజన సభ్యులను పిలవకుండానే సమావేశాలు జరిపిస్తారు. ఒక్కొక్కసారి పిలిచినా కూడా వారిని ఎంత దూరము ఉంచదలచుకొంటారో అంత దూరం ఉంచుతారు. వారిని దూరంగా ఉంచి, పంచాయితీ రూములో లోపల జరిపిస్తారు. వీళ్లను లోపలికి పిలవరు కనుక ఇటువంటి అన్యాయాలు జరగకుండా ప్రభుత్వము జాగ్రత్తగా చూడవలసిన అవసరం ఉన్నది. ఒక ప్రక్క అంటరానితనము పోవాలని చెప్పుతూ, మరొక ప్రక్క గ్రామ పునరాభివద్ధిని తీసుకువచ్చిన వారే, అంటరానితనాన్ని పాటిస్తున్నారంటే ఇది సబబు కాదు అని, దీనివల్ల ప్రభుత్వానికి చాలా నష్టం కలుగుతుందని నేను అభిప్రాయపడుతున్నాను. అట్లాంటిది జరగకుండా, ప్రతి మెంబరుకు కూడా అందులో సరియైన ప్రాతినిథ్యం ఉండేటట్లు చూడాలని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. అయితే జిల్లా పరిషత్తులో చాలా అన్యాయం జరిగింది. జిల్లా జనాభాను బట్టి అయినా సరే, వారికి రెండు మూడు సీట్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందేమో అనుకుంటాను. ఈ విషయం మొట్టమొదలు జిల్లాపరిషత్తు యొక్క సంఖ్య హెచ్చించినప్పుడు కొంతమంది సభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఒకే ఒక రిజర్వుడు స్థానాన్ని ఏర్పాటు చేయడం మంచిది కాదు జిల్లా మొత్తం మీద జనాభాను బట్టి రెండు మూడు స్థానాలైనా ఏర్పాటు చేయడం అవసరమని భావిస్తున్నాను.

ఈ పంచాయితీ రాజ్యంలో బహిరంగ వోటింగు జరిగించడం ప్రజాస్వామ్యానికి లోటు అని అభిప్రాయ పడుతున్నాను. ప్రజా స్వామిక పద్ధతిలో గ్రామాలను అభివృద్ధి చేయాలనుకున్నప్పుడు, ముఠా రాజకీయాలకు స్థానం ఉండకూడదు అటువంటి మనుష్యులకు దోహదం యివ్వకూడదు అందుకొరకు సీక్రెట్ బాలట్ పద్ధతిన ఎన్నికలు జరిపించాలని కోరుతున్నాను. గ్రామాభ్యుదయం మన ఆశయం అయితే, రహస్య వోటింగ్ జరిపించాలని కోరుతున్నాను

గ్రామాలలో అంటరానితనము పంచాయితీల ద్వారా రూపుమాపుటకు ఎక్కువ అవకాశములున్నవి. మహాత్మాగాంధీ గారు గ్రామాలకు స్వపరిపాలన కావాలని, గ్రామ రాజ్యం ఏర్పడాలని, అంటరానితనం నిర్మూలనం చేయాలని సందేశం యిచ్చారు. వారి సందేశాన్ని ప్రభుత్వం గుర్తించి గ్రామ స్వపరిపాలన తెచ్చారు. గ్రామ స్వపరిపాలనలో మొట్టమొదటగా అంటరానితనము పోగొట్టుటకు ప్రభుత్వము బాధ్యత వహించి బాపూజీ ఆశయాన్ని నెరవేర్చాలని కోరుతున్నాను. ప్రభుత్వము కష్టపడి పని చేస్తోంది. కాని అమలు చేసే అధికారులు నిర్లక్ష్యము చేస్తున్నారు. ప్రభుత్వము అధికారులకు నర్సైన తాఖీదులు యిచ్చి దీనిని ప్రథమ సమస్యగా పరిష్కరించాలి. గ్రామ స్వపరిపాలన సుస్థిరం చేయుటకు మొట్టమొదటగా అంటరానితనం నిర్మూలనం చేసి గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశిస్తూ అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

**Sri P. Anthony Reddy (Anantapur)**:- Mr. Speaker, Sir. I commend the Government in bringing out a comprehensive panchayat raj Bill In the ancient days our Country, it was said, was ruled only by the panchayats and the best type of panchayat administration existed during the Chola times. A village or a group of villages was being governed by what is called 'Mahsabhha'. The members of this Mahasabha were usually people who had certain literary as well as professional qualifications and members who have got certain amount of knowledge of nyaya sastra But during our days when we have got a democratic set up as Gladstone said: "A democracy is a Government by the heads without noting what they contained". So, to introduce some sort of literary qualifications for the members of the panchayats may be out of date. But as it is now a number of village panchayats are being governed by panchayatdars who are not quite literate. They are finding it very difficult to carry on the village administration—especially keeping accounts and so on For this, I think the Department should frame certain rules to compel the departmental people in order to help these panchayatdars and give them certain training, so that they may carry on the panchayat administration for the welfare of the villagers.

Secondly, Sir, this comprehensive scheme has done every thing for the development of villages. If all the duties of the panchayats are implemented, I am sure, every village will be an ideal village, clean, healthy and prosperous But unfortunately, Sir, Government has given the panchayats lot of duties without giving sufficient funds. The only tax that the panchayats can collect is the house tax. The professional tax in any village is almost very little. In our own village where we have over 4000 people the profession tax does not exceed Rs. 60, a year. So, this profession tax cannot be elastic and cannot bring good income to the panchayats. The house tax also is not quite elastic because the houses in the villages are very small and most of them are some thing like howels and we cannot levy heavy tax on them. And now the Government has again introduced Vehicle tax. In Madras, Vehicle tax was introduced. But later on during the regime of Andhra when hon. Sri Thimma Reddy was the Local Administration Minister, that tax was removed. Now, again, in the present Bill that tax

is to be levied. I think this is rather harsh. For most of the villagers, carts are the real necessities They are purely agriculturists and these carts are used purely for agricultural purposes and not even a pie is got from them Just to levy vehicle tax on these country carts is rather harsh according to me They may levy tax on, for instnce, jatkas and others, but not on these bullock carts which are used mainly for agricultural purposes, Therefore, Sir, the income of the panchayats is very little and it is not elastic. Here the Government should come to the rescue of these villages to augment their funds. In the Madras Act I think. 12½% of land tax was to be given to the villages. but it was never implemented. In the present Bill no mention is made about it I only pray that the Government at the Select Committee stage introduce a clause stating that a certain percentage of the land revenue will be allotted to the panchayts Also, sir, the Government of India, too, should come to the rescue. Most of the excise—excise on cloth, etc.—is collected in the villages. Taking the case of our own village, where we have a cooperative sales society, we are selling cloth to a tune of about Rs 40 000 and it is said, sir, that on every rupee worth of cloth, we are paying an excise duty ranging from four to six annas. If this is to be taken into consideration, in a small village like ours where we sell about Rs. 40,000 worth of cloth, about Rs. 10,000 go to the Government of India. Therefore, the Goverument of India should be forced to give some sort of grant to these villages on per capita basis. If this is done the funds of the villages will be greatly enhanced and they will be able to implement all their duties and see that panchayat raj becomes ultimately 'Ram Raj'.

The introduction of compulsory labour to do the village work, I think, is very commendable and I congratulate the Government for bringing in this novel legislation.

Coming to the nyaya panchayats there are lot of troubles. It is said that the President of the Village Panchayat is the ex-officio President of the Nyaya Panchayath. I think it is not quite fair. Usually Panchayat Presidents are elected not so much for their intelligence or for their knowledge, but because of their influence and popularity. To hear a case and give a decision, these people may not be

the proper persons. There is intelligence and talent in the villages. There are very able people Opportunities should be given to these people to become members of the Nyaya Panchayats For this, I suggest that at the select committee stage, the hon. Minister introduces a clause by which any member of the panchayat—and if need be, any intelligent and well educated man, or a man noted for his sense of justice is able to become a member of the Nyaya Panchayat. I see a lot of difficulties in the implementation of the decisions of the nyaya panchayats. It is said that the nyaya panchayats can summon Suppose the people do not obey the summons Then they have to go to the First Class Magistrate. Suppose a decision is taken and people disobey the decision. Again they have to go to the Judicial Magistrates. The Magistrates are usually stationed at Taluk headquarters - and if he is a First Class Magistrate, probably at the Division Headquarters. With the number of panchayats in each Division, do the Government think that the Magistrate can look to all these things and see that all the summons as well as decisions of these panchayats are implemented? It will be almost impossible and these Magistrates will consider these only as a nuisance. Therefore, Sir, some other method should be followed by which summons of the nyaya panchayats as well as their decisions are implemented.

Coming to the Conciliation Boards, of course, I agree with the provisions of the Bill because there as much choice is given to the defendant as to the complainant. Therefore we hope that some justice can be done.

Therefore, Sir, I have made a few suggestions and am sure that the hon. Minister in charge of the Bill will make a thorough study of all these suggestions at the Select Committee stage and see that suitable remedies are suggested for the actual difficulties in the implementation of provisions of this Bill as also the Nyaya Panchayats and Conciliation Boards, and bring the Bill into a new form. I once again congratulate the hon. Minister for bringing such a comprehensive Bill to establish panchayat raj in our State as was visualished by the Father of our Nation. I also thank you, Sir, for giving me this opportunity.

*శ్రీ ఎస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం-రిజర్వుడు) :— అధ్యక్షా, లోగడ ఉన్నటువంటి చట్టములో ఉన్న ముఖ్యమైనటువంటి ప్రజానుగుణ్యమైనటువంటి క్లాజులను ఇప్పుడు తీసుకువచ్చిన పంచాయితీబిల్లులో తీసివేయడము జరిగింది. హైదరాబాదు చట్టములోను, మద్రాసు చట్టములోను ఉన్నటువంటి మంచిని గ్రహించి, అందులో ఉన్నటువంటి ప్రజలకు అనుకూలంగా ఉండు క్లాజులను యీ బిల్లులో తీసుకురావటానికి బదులు, కేవలము ప్రజలకు నష్టముకలిగించే క్లాజులను మాత్రమే యీ బిల్లులో తీసుకురావటం జరిగింది. కొన్ని ముఖ్యమైన అంశాలు యీ బిల్లులో లోపించటం జరిగింది. అయితే యీ బిల్లు సెలక్టుకమిటీకి పంప బడుతోంది కనుక, సెలక్టుకమిటీవారు యీ బిల్లును జాగ్రత్తగా పరిశీలించి, ఇందులో గల లోట్లను తొలగించటానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను రామ రాజ్యం, పంచాయితీ రాజ్యం పర్పడటానికి అనుగుణ్యంగా యీ బిల్లును సవరించి, తిరిగి మన శాసనసభ ముందుకు తీసుకువస్తారని ఆశిస్తూ మంత్రిగారికి కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను.

ముఖ్యంగా ఓటర్స్‌లిస్టు తయారుచేయటంలో చాలా లోపాలు జరుగు తున్నవి. ఎన్నికలు జరిగే రోజువరకు కూడ, కొత్త వోటర్స్‌ను లిస్టులో నమోదు చేయటం జరుగుతోంది. అందువల్ల ఎన్నికలు జరిగే రోజున ఒక పక్షంవారికి ఒక లిస్టు రావటం, మరొక పక్షంవారికి అసలు ఓటర్స్‌లిస్టు రాకపోవటం జరుగు తున్నది. ఓటర్స్‌లిస్టు, అసెంబ్లీ కాన్‌స్టిట్యుయన్సీస్ ప్రకారం ఉండాలని ఒకవైపు, చెబుతూ, మరొకవైపున, ఓటర్స్‌లిస్టు తయారుచేసే విధానాన్ని ఎలక్షన్ అథారిటీస్ యొక్క డిస్క్రీషన్‌కు వదలిపెట్టటం జరుగుతోంది. దానివల్ల చాలా లోపాలు పర్పడుతున్నవి. రూపాయి స్టాంపు కట్టి, కొత్తగా వందమంది ఓటర్స్ లిస్టులో తమ పేరు నమోదు చేయించుకొంటారు ఆవిధంగా ఎన్నికలు జరిగే రోజువరకు కూడ జరుగుతూ ఉంటుంది కాబట్టి, కంటెస్టుచేసే అభ్యర్థులకు ప్రతి ఓటరు ఎవరో తెలుసుకొని, కనుక్కొనేదానికి సాధ్యపడదు. కాబట్టి ఎన్నికలు జరిగే తేదీకి ఒక నెలరోజులు ముందర, (నెలరోజులుగాని, పది రోజులుగాని— ఇదమిద్ధంగా ఒక టైమ్‌పెట్టి ఆ టైమ్‌లోపల) యీ ఓటర్స్‌లిస్టు ప్రకటించాలి. ఆ ప్రకటించిన లిస్టు ప్రకారమే ఎన్నికలు జరగాలనేది స్పష్టంగా యీ బిల్లులో పేర్కొనటము చాలా అవసరము. అప్పుడే ఎన్నికలలో కంటెస్టు చేసేవారికి ఇబ్బంది లేకుండా ఉంటుంది. దానిని ముఖ్యంగా మంత్రిగారు గుర్తు పెట్టుకో వాలని కోరుతున్నాను.

మనము ఎప్పటినుండో సీక్రెట్ బేలట్ పద్ధతిప్రకారం పంచాయితీ ఎన్నికలు జరగాలని చెబుతున్నాము. పంచాయితీలకు సీక్రెట్ బేలట్ పద్ధతి ప్రకారం ఎన్ని కలు జరగాలి అనేది మన ఆశయము. మన ముఖ్య ఆశయము అయినటువంటి దానిని యీ బిల్లులో చేర్చకుండా పోవటం జరిగింది. రహస్యబేలట్ పద్ధతిప్రకారం ఎన్నికలు జరిపితే ప్రభుత్వానికి ఎక్కువ ఖర్చు అవుతుంది, పంచాయితీలకు ఎక్కువ

ఖర్చు అవుతుంది అనే మిషతో, ఆ ప్రిన్సిపుల్‌ను యీ బిల్లులో పెట్టకుండా వదలి వేయటం సబబు కాదు. రహస్య బేలట్ పద్ధతి ప్రకారం ఎన్నికలు జరిపితే, న్యాయంగా ఎన్నికలు జరగటానికి వీలవుతుంది. కాబట్టి, ఆ ఆశయాన్ని యీ బిల్లులో నమోదు చేయాలని కోరుతున్నాను. ఈనాడు అనేక విషయాలలో ప్రభుత్వం జోక్యం కలుగజేసుకొంటున్నది. గ్రామాలలో ఎటువంటి తగాదాలు, అశాంతి లేకపోయినప్పటికీ, అక్కడ ఎన్నికలను వాయిదా వేయటం జరుగుతున్నది. ప్రభుత్వం స్టే ఆర్డర్స్ వేస్తూ, అక్కడ జోక్యం కలుగజేసుకొంటున్నది. ఉదాహరణకు ఒక విషయం మనవి చేస్తాను. మా నియోజకవర్గంలోని జగదేవపేటలో ఎన్నికలు జరపటానికి ప్రకటించారు. అక్కడ అందరు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నారు. అక్కడేమీ తగాదాలు లేవు. అక్కడ ఏమీ అశాంతి లేదు. అక్కడ రెండు మూడు రోజులకు ఎన్నికలు జరుగుతాయనగా, ప్రభుత్వం నుండి ఒక స్టేఆర్డర్ రావటం జరిగింది. ఎన్నికలకు రెండు మూడు రోజులముందు స్టేఆర్డర్ వచ్చింది "అక్కడ బ్రహ్మాండమైన గలాటా జరుగుతోంది, అక్కడ శాంతికి భంగం ఏర్పడింది" అనేటటువంటి అబద్ధమైన రిపోర్టును ఆధారం చేసుకొని అక్కడ ఎన్నికలు జరగకుండా స్టేఆర్డర్ ఇవ్వటం జరిగింది. ఈ విధముగా ప్రభుత్వము చేసినట్లయితే, అక్కడి ప్రజలలో అసంతృప్తి కలుగుతుంది. చీటికి మాటికి, ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ లోకల్ ఎడ్మినిస్ట్రేషన్‌గాని, ప్రభుత్వముగాని జోక్యం కలిగించుకోవటం బాగాలేదు. వారంతటవారే ఎన్నికలు జరుపుకోటానికి వీలుగా, వారికి ఎలాంటి ఆటంకం లేకుండా ఉండేదానికి వీలుగా, ప్రభుత్వం గాని, ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ లోకల్ ఎడ్మినిస్ట్రేషన్‌గాని, వారి విషయంలో జోక్యం కలుగజేసుకోకుండా ఉండే విధానాన్ని యీ బిల్లులో పొందుపర్చాలని కోరుతున్నాను.

వార్డ్స్ విభజనకూడ చాలా లోప భూయిష్టంగా ఉంది. వీధులనుబట్టి కాలవలనుబట్టి, రోడ్స్‌నుబట్టి వార్డ్స్‌ను విభజించుటకు బదులు, నానావిధాలుగా వార్డ్స్ విభజించటం జరిగింది. ఆవిధంగా కాకుండా, నేచురల్ బౌండరీస్ ననుసరించి వార్డ్స్ విభజన జరగాలి. ఏ ఏ వార్డ్‌లకు ఎంతమంది అభ్యర్థులు ఉండాలనేదాని విషయంలో చాలా అక్రమాలు జరుగుతున్నవి. ఇద్దరు అభ్యర్థులకు తగినంతమంది ఓటర్స్ సంఖ్యగల వార్డ్స్‌లో నలుగురు అభ్యర్థులను, నలుగురు అభ్యర్థులకు సరిపోయినంతమంది ఓటర్స్ సంఖ్యగల వార్డ్స్‌లో ఒక్క అభ్యర్థిని, ఇవ్వటం జరిగింది. ఏ ఏ వార్డ్స్‌కు ఎంతమంది ఓటర్స్ ఉండాలి—అనేది ఎలాట్ చేసే విధానము చాలా లోపభూయిష్టంగా ఉంది. ఆయా వార్డ్స్‌లో ఉన్న ఓటర్స్ సంఖ్యను దృష్టిలో పెట్టుకొని, ఆయా వార్డ్స్‌కు ఉంపడవలసిన అభ్యర్థుల సంఖ్యను నిర్ణయించవలసి ఉన్నది.

షెడ్యూల్డ్ కాస్ట్ వారికి, షెడ్యూల్డ్ ట్రయిబ్స్ వారికి ఇవ్వబడుతున్న రిజర్వేషన్ విషయంలో కూడ చాలా అక్రమాలు జరుగుతున్నవి. వారి[illegible]

లేషన్ ఎక్కడైతే అధనంగా ఉన్నదో, అక్కడ రిజర్వేషన్ ఇచ్చేదానికి బదులు, మరొకచోట యీ రిజర్వేషన్ ఇవ్వటం జరుగుతున్నది. దానినిగురించి అనేకచోట్ల నుండి కంప్లయింట్స్ వచ్చాయి. మొన్న జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంలో, మనం అనుభవంలో చూశాము.

కాబట్టి షెడ్యూల్డ్ కాస్టు వారు, షెడ్యూల్డ్ ట్రయిబ్స్‌వారు అధనంగా ఉన్న ప్రదేశంలో వారికి తప్పనిసరిగా రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతున్నాను. అందుకు మన బిల్లులో ఖచ్చితంగా వ్రాయాలని కోరుతున్నాను. ఎక్కడ వారికి రిజర్వేషన్ ఇవ్వాలో— ఆ డిస్క్రిషన్ రైట్ లోకల్ బాడీస్ అథారిటీస్‌కు ఇవ్వటం జరిగింది, ఇప్పుడు మనకున్న చట్టము ప్రకారం. దాని ప్రకారం వారి ఇష్టం ఉన్నచోట రిజర్వేషన్ ఇవ్వటం, ఇష్టంలేనిచోట మానివేయటం జరుగుతోంది. పూర్వము ఉన్న చట్టముప్రకారము ప్రతి గ్రామములోను నిమ్నజాతులకు ఒక రిజర్వుడ్ సీట్ ఇవ్వటం అన్నది జరుగుతూ వచ్చింది. కాని మద్రాసు చట్టము వచ్చిన తరువాత, కొన్ని గ్రామాలలో రిజర్వేషన్ ఇవ్వటం, కొన్ని గ్రామాలలో ఇవ్వకుండా పోవటం సంభవించింది. ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ లోకల్ ఎడ్మినిస్ట్రేషన్ డిస్క్రిషన్ ఉపయోగించి ఫలానా ప్రాంతంలో రిజర్వేషన్ ఉండాలి, ఫలానా ప్రాంతంలో రిజర్వేషన్ అక్కరలేదు అని చెప్పటం జరుగుతోంది. కాబట్టి, ఇప్పుడు ఆ డిస్క్రిషన్ ఉపయోగించే అధికారం వారికి ఇవ్వకుండా, షెడ్యూల్డ్ కాస్టువారి, షెడ్యూల్డ్ ట్రయిబ్స్‌వారి పాపులేషన్ ఎక్కువ ఉన్న అన్ని గ్రామాలలో తప్పనిసరిగా వారికి రిజర్వేషన్ ఇవ్వాలనే సూత్రాన్ని యీ బిల్లులో పొందుపర్చాలని కోరుతున్నాను. దానిని స్పష్టంగా యీ బిల్లులో ఉంచాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ బి శ్రీరామమూర్తి (విజయనగరం) — అధ్యక్షా, మంత్రిగారు తమ ప్రసంగంలో పూర్వం పంచాయితీలు భారత జాతీయ జీవితంలో నిర్వహించిన పాత్ర గురించి ప్రసంగించి ఉన్నారు. అది కూడ మంచిదే. ఎందుకంటే—గతంలో ఉన్న మంచిని సేకరించి మన వర్తమాన పరివర్తనానికి అనుకూలమైన విధానములో దానిని తీసుకు వచ్చేందుకు చేసే ప్రయత్నం కూడ ఎంతో ప్రశంసాపాత్రంగానే ఉంటుంది. ఆ రకంగా చూసుకున్నప్పుడు మనం మరికొంత వెనకకు పోవలసి ఉంటుంది. పూర్వం భారతం వ్రాసేటప్పుడు గ్రామ సభలు ఉండేవని గ్రామసభల పరంగా పరిపాలన జరుగుతూ ఉండేదని శాంతిపర్వంలో వ్రాశారట. అదేరకంగా మనుస్మృతిలో జాతక కథలలో గ్రామసభల గురించిన ఉదాహరణలు అనేకం ఉన్నాయి. పూర్వం ప్రతి గ్రామం ఒక రిపబ్లిక్‌గా పనిచేస్తూ వచ్చినది. Greek City State చూచినట్లయితే ఈ సంగతి ఋజువౌతుంది.

"The Greek City State was at once a Parliament and Government, an executive, a legislature and judiciary in one." అన్నారు. పరిపాలన చేయడానికి అనుకూలమైన గ్రామ సభలు తెలంగాణాలో

ఉండేవి ఇకముందు కూడ అదేస్థితిలో ఉంచే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈ సూచన ప్రత్యేకించి నేను చేసేది మాత్రమే కాదు. Congress Village Panchayat Committee వారి recommendation 9 లో ఈ విషయాన్ని వారు రూపొందించి గ్రామసభలను ఏర్పాటు చేయాలని సూచించి ఉన్నారు. అందుచేత ఆ విషయం ఆలోచించవలసిందని నేను మనవి చేస్తున్నాను గ్రామసభ general body గా, పంచాయితీ executive గా ఉంచే బాగుంటుంది ఏ కారణం చేతనైన ఈ general body unwieldly గా ఉంటుందని అనుకున్నట్లయితే ప్రతి family కూడ అందులో represent అయ్యేటందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తే బాగుంటుంది పంచాయితీ అనేది ప్రజాస్వామ్యానికి, అధికార వికేంద్రీకరణకు ప్రధానమైనటువంటి కీలకస్థానం వహించినటువంటి primary unit గా మనం తీసుకోవలసిన అవసరం ఉన్నది ప్రజాస్వామ్యానికి ప్రాణం పోయడానికి కావలసినటువంటి ఎన్నిక విధానాలను మనం అనుసరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది ఈనాడు ఉన్న ఎన్నిక విధానం సరైనది కాదు. దేశంలో ఉన్న పరిస్థితులు మనకు తెలుసు ఆర్థిక స్థితిగతులు మనకు తెలియనివి కావు. ఆర్థికంగా ఉన్నటువంటి హెచ్చుతగ్గులవల్ల సరైనటువంటి భావప్రకటనకు అవకాశం ఏ మేరకు ఉంటుందో ఊహించడానికి మనకు వీలు ఉన్నది. ఏ మేరకు అయితే దేశంలో సోషలిజం రాదో, ఎంతవరకయితే సమతా సమాజం రాదో అంతవరకు అభిప్రాయ ప్రకటనకు స్వేచ్ఛ ఉండని మాట నిజమే ఎందుకంటే- సోషలిజము ప్రజాస్వామ్యం రెండుకలిసే పయనిస్తాయి అందుచేత సోషలిజం వచ్చేవరకు ప్రజాస్వామ్యానికి దెబ్బలేని విధంగా ప్రతి ఒక్కరూ కూడ ఆర్థికంగా ఉన్నటువంటి ఒత్తిడికి తట్టుకుని నిలిచి పనిచేయడానికి వీలుగా రహస్య ఓటింగ్ విధానం ఉంచే బాగుంటుంది. ఆ విధానం సరైనదని కేవలం నేను మాత్రమే చెప్పడం లేదు. కొంతమంది మిత్రులు కూడ చెప్పారు. Congress Village Panchayat Committeeవారి 54వ report లో

"The Committee also feels that to ensure free and unfettered elections, they should be held by secret vote" అని ఉన్న అంశాన్నే నేను మనవిచేస్తున్నాను.

"That property differences will continue in the villages and there is a possibility of the richer sections bringing pressure on the poorer folk to vote in a particular manner which would certainly be undesirable." అని ఆ కమిటీ report లో ఉన్నది. అందుచేత ప్రజాస్వామ్యాన్ని పోషించేదానికి వీలుగా ఉండే పద్ధతిలో పంచాయితీ ఎన్నిక విధానాన్ని ఏర్పాటు చేయాలని నేను మనవిచేస్తున్నాను. గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వం పంచాయితీ ప్రభుత్వం ఈ రెండూ కలిసి ద్వంద ప్రభుత్వంగా తయారు గావడం మంచిదికాదు. Executive Officer ఒక పద్ధతినపోయి, పంచాయితీ ప్రెసిడెంట్ వేరొక పద్ధతిన పోయినట్లయితే ఈ యిద్దరి మధ్యన గ్రామంలోని ప్రజలు సతమతమవుతూ

ఉంటారు. నాకు తెలిసినటువంటి కొన్ని పంచాయితీలలో పంచాయితీ బోర్డు అధ్యక్షునికి, Executive Officer కు మధ్య తగాదాలు ఉంటే అక్కడ ఉన్న మనుష్యులకు ఏమి చేయాలో తెలియనటువంటి పరిస్థితి ఏర్పడింది అందుచేత Executive Officer పంచాయితీ బోర్డు అధ్యక్షుడికి subordinate గా ఉండడం మంచిదేమోనని అనుకుంటున్నాను. B.D.O. పంచాయితీ సమితి ప్రెసిడెంట్ అయినప్పటికీ, పంచాయితీ సమితి ఆధ్వర్యం క్రింద subordinate గా B.D.O. పని చేస్తున్నాడు. అదేరకంగా Executive Officer పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్ ఆధ్వర్యం క్రింద పనిచేయాలి. లేకపోయినట్లయితే అక్కడ ద్వంద ప్రభుత్వం ఏర్పడడమో, కీచులాటలు, తగాదాలు రావడమో సంభవిస్తుంది. Executive Officer seperate గా ఉంటాడు. అతని functions వేరు అని అన్నప్పుడు, అతను పంచాయితీ బోర్డు నిర్ణయాన్ని అమలు చేయకపోయినట్లయితే ఈ Executive Officer పనికిరాడని చెప్పేందుకు వీలుగా Act లోనే ఏదైన provision ఉంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను పంచాయితీల మీద supervision అనేక రకాలైన అంతస్థులతో అధికారులు చేస్తూ ఉండడం సామాన్యంగా జరుగుతూ ఉన్నది. ఇది బాగున్నదని అనుకున్నా దీనికి మించి నటువంటి యింకొక మంచి మార్గం ఉన్నదని. దానిని మంత్రిగారు కూడ ఆలోచన చేయవచ్చునని మనవిచేస్తున్నాను. ఈ సలహా కూడ కేవలం నాది మాత్రమే కాదు. Congress Village Panchayat Committee Report నుంచి తీసుకున్నటువంటి సలహా.

"A supervisory body be created including a majority of non-officials elected by the panchayats and some experts nominated by the Government to keep vigilant watch over panchayat activities and advise." జిల్లా లెవెల్‌లోనో తాలూకా లెవెల్‌లోనో ఒక advisory body ని ఏర్పాటు చేసినట్లయితే అందులో పంచాయితీ ప్రతినిధులు ఉంటారు. ప్రభుత్వం నియమించిన experts కొంతమంది ఉంటారు, వాళ్ళు ఎప్పటికప్పుడు ఏరకంగా పంచాయితీ కార్యకలాపాలు నిర్వహిస్తే బాగుంటుందనే విషయంలో కొన్ని సూచనలు యివ్వడం గాని, లేక మందగొడిగా పని చేస్తూఉంటే ముందుకు వచ్చేందుకు తగిన సూచనలు చేస్తారు. తప్పుడు మార్గంలో పోయినట్లయితే యిక్కడ కొన్ని penal clauses , పెట్టారు. Supersede చేస్తాం, resolution suspend చేస్తాం, అని రకరకాలైన clauses ఉన్నాయి. అవి ఉండడం ఎవరికి happy కాదు. అటువంటి అవసరం లేకుండానే పొరపాటులను eliminate చేయడానికి advisory body ఉపయోగపడుతుంది. కనుక advisory body ని ఏర్పాటు చేయడం మంచిది. ఆరకంగా చేసినట్లయితే న్యాయం జరుగుతుందని నేను అనుకుంటున్నాను. ఏవైన అధికారుల దగ్గరనుంచి సహాయంగాని, సూచన గాని కావాలనుకున్నట్లయితే "యిది కావాలి తీసుకుంటాం" అని చెప్పే అవకాశం

పంచాయితీలకు ఉండాలి గాని ఆ వచ్చిన అధికారి వాళ్ళనెత్తిన కూర్చోడానికి వీలు ఉండకూడదు. పంచాయితీలకు కొన్ని అధికారాలు యిస్తూ, రెవెన్యూలో కొంత భాగం వారికి యివ్వడం ఎంతైనా సంతోషించదగ్గ విషయం. చాల considerable portion గా యిచ్చారు అందుకు ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూ రెవెన్యూ collection కూడ వాళ్ళకు అప్పగించేటందుకు ఆలోచనచేస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. ఇదికూడ Congress Village Panchayats Committee వారి report లో ఉన్నది. ప్రస్తుతం collection కొరకు చాల time పడుతోంది అందుచేత ఈ పనిని ఆ పంచాయితీలకు అప్పజెప్పి 100కి 15 వంతులో, 20 వంతులో ఖర్చుల క్రింద యిచ్చినట్లయితే సమగ్రంగా వసూలు చేయడానికి వీలుంటుంది.

"Moreover, experience has shown that whenever land revenue collection has been left to panchayats, the process of collection is speedy and arrears insignificant mainly because the village community has direct interest in the realisation of land revenue.

ఇది అందులో వారు వ్రాసినటువంటి విషయం వారు దానిలో ప్రత్యక్షంగా అనుభవం కలిగి interest తీసుకున్నట్లయితే ప్రభుత్వానికి అయ్యే ఖర్చు తగ్గుతుంది ఈ విధానం మంచిదని మనవి చేస్తున్నాను పంచాయితీలకు, Planning కు ఉన్న సంబంధాన్ని గురించి మనవి చేస్తాను. జాతీయ జీవనంలో పంచాయితీ కీలకమైన స్థానం వహించనటువంటి విషయం అందరు గమనించినదే. అటువంటి స్థానం దానికి యివ్వాలనే ప్రయత్నం కూడ చేస్తున్నాం. ప్రణాళిక అంటే మీదనుంచి క్రిందికి వచ్చేది కాదు క్రిందనుంచి మీదికి పోయేదని నా అభిప్రాయం. అందుచేత ప్రణాళికా నిర్వహణలో పంచాయితీలకు సమగ్రమైనటువంటి స్థానంఉండాలి. పంచాయితీ వారు కేవలం requirements చెప్పడం మాత్రమేకాదు. శ్రమదానం చేయాలి. కొంత బాధ్యత వారు కూడ తీసుకోవాలి. పూచీ నెత్తిమీద వేసినట్లయితే బాధ్యతాయుతమైన, నిర్మాణాత్మకమైన సూచనలు అక్కడనుంచి కూడ వస్తాయి అందుచేత ప్రణాళిక ముందు గ్రామాలలో తయారు కావాలి జిల్లా level లో consolidate అయిన తరువాత మీదకు పోతుంది. ఈ రకంగా చేసినట్లయితే ఎంతైనా బాగుంటుంది. Development Councils, villages లో ఉండాలనే సూచన పూర్వం కాంగ్రెస్ స్థాయిలో చేయబడింది. ఆ Development Council లో పంచాయితీ సభ్యులు కానటువంటి మనుష్యులు కూడ ఉన్నట్లయితే వాళ్ళు కూడ కొన్ని సూచనలు చేస్తే వాళ్ళ సూచనల ప్రకారం గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని ఆ సూచనలలో ముఖ్యమైన భాగంలో ఉన్నది.

"Unless the new agency can assume responsibility and initiative for developing the resources of the village, it will be difficult to make a marked impression on the rural life, for only a village organisation representing the com-

munity as a whole can provide the necessary leadership as the agencies of the State Government cannot easily approach each individual villager separately Progress depends largely on the existence of active organisation in the village which can bring the people into common programmes " అని కూడ వారు డెవలప్‌మెంటు కౌన్సిల్స్ నియామకము యొక్క ఆవశ్యకతను గురించి తెలిపారు వారు మొదటి పంచవర్ష ప్రణాళిక సందర్భంగా తయారు చేసిన తమ ఫైనల్ రిపోర్టులో కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు వెంటనే ఉత్తర్వులు జారిచేసి పంచాయితీలకు సంబంధించినంతవరకు లెజిస్లేషన్ మార్చడం అవసరమని తెలిపినట్లు నాకు జ్ఞాపకం ఆ సమయంలోనే పంచాయితీలకు అప్పగించవలసిన కొన్ని బాధ్యతలను కూడా వారు సూచించినారు అవి మొత్తం తొమ్మిది. వాటన్నింటిని యిప్పుడు చదవడం అవసరమైనా—అందులో ఆరు అంశాలను యిక్కడ పొందుపరుస్తాను.

1 Framing programmes of production for the village.
2. Framing budgets of requirements for supplies and finance needs for carrying out the programmes.
3. Acting as the channel through which increasingly Government's assistance, other than assistance which is given through agencies like co-operatives, reaches the village.
4. Securing economies, standards of cultivation to be observed in the village with a view to increasing production.
5 Bringing waste lands under cultivation.
6. Arranging for the cultivation of lands not cultivated or managed by the owners.

ఈ మొత్తం తొమ్మిది సూచనలు ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలములో Planning Commission వారు ప్రభుత్వానికి అందజేసినవి.

తరువాత—"As a matter of fact, the Planning Commission envisages the formation of Development Councils in the villages round-about the village panchayats. In case it was found that the association of certain persons with the Council who are not elected members of the village panchayats were helpful for village panchayat work, they could be accommodated in the Council." అని కూడా అన్నారు. అందువలన ప్రభుత్వం యీ విషయమును గూడా తిరిగి యోచించవలసియున్నదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం పంచాయితీలకు యిచ్చిన అధికారములు, అవకాశములు బాగుగా నున్నవి. తరువాత, శ్రమదానమును పంచాయితీకి యివ్వవచ్చునన్న అంశం కూడా చాలా బాగున్నది.

شری مادھو راو (حوکل) ـ جناب صدر ـ آنریبل فینانس منسٹر صاحب نے گرام پنچایت کا جو بل پیش فرمایا ھے میں اس بل کی تائید کرتے ھوئے ان کا شکریہ ادا کرتا ھوں اور اس سلسلہ میں میں ایسے چند خیالات کا اظہار کرنا ضروری سمجھتا ھوں ـ میں نے اس بل کو کافی صراحت کے ساتھہ پڑھا ھے ـ میں سمجھتا ھوں کہ یہ بل تھوڑی بہت ترمیمات کے ساتھہ کیورٹ حیدرآباد گورنمنٹ کے زمانہ کے بنائے ھوئے گرام پنچایت بل کے مماثل ھے ـ ھمارے ایکٹ میں یہاں بھی گرام پنچایت کو ـ نیائے پنچایت کے اختیارات تھے اسکے علاوہ لوکل فنڈ اور لوکل سس اور بہت سے فنڈس کو منتقل کرنے کا اختیار اس ایکٹ میں موجود تھا ـ لیکن گورنمنٹ کی جانب سے اس ایکٹ کی تعمیل وقتا فوقتا نہ ھوسکی ـ جسکی وجہہ سے ھمارے تلنگانہ میں جس قدر بھی پنچایتیں موجود تھیں وہ جسطریقہ پر کام کرنا چاھئے تھا نہ کرسکیں ـ مجھے اب بھی یہ اندیشہ ھے کہ اس ایکٹ میں جن چیزوں کا شمار کیا گیا ھے اگر ان کے متعلق پنچایتوں کو اختیار نہ دیا جائے تو اس کا ماننا نہ ماننا مساوی ھوگا ـ اس لئے میں جناب منسٹر صاحب سے یہ اپیل کروں گا کہ جن چیزوں کو آپ اس ایکٹ کے اندر لانا چاھتے ھیں انہیں بہت سوچ سمجھہ کر لائیے اور پھر ان کے متعلق پورے اختیارات پنچایتوں کو دیجئے اس سلسلہ میں یہ بھی عرض کرنا ضروری سمجھتا ھوں کہ سابقہ ایکٹ میں تلنگانہ میں جو لوکل فنڈ وصول ھوتا تھا اس کا ایک تہائی حصہ پنچایتوں کو دینے کے متعلق طے کیا گیا تھا لیکن اس ایکٹ میں میں اس کے متعلق کچھہ نہیں پاتا ـ میرا خیال یہ ھے کہ ایک تہائی نہیں بلکہ سنٹ پرسنٹ حصہ پنچایتوں کے حوالے کرنا چاھئے ـ اس وجہہ سے کہ لوکل فنڈ جو وصول کیا جاتا ھے اسکا مقصد تعمیری کاموں پر صرفہ کرتا ھے ـ اس لحاظ سے جو لوکل فنڈ وصول کیا جاتا ھے وہ پورا پنچایتوں کے حوالے کرنا چاھئے ـ مالگزاری کا (۱۰) فیصد پنچایتوں کو دینے کے متعلق اس ایکٹ میں ذکر ھے ـ وہ بھی اب تک نہیں دیا جارھا ھے میں یہ مناسب سمجھتا ھوں کہ بجائے (۱۰) فیصد کے (۲۵) فیصد پنچایتوں کے حوالے کرنا ضروری ھے ـ کیونکہ جب تک گرام پنچایتوں کی فینانشیل پوزیشن مضبوط نہ ھو وہ ٹھیک طرح سے کام نہیں کرسکتیں ـ اس کے علاوہ اور جو چھوٹی چھوٹی چیزیں ھیں مثلا امرائی کا ھراج ـ تمرھندی کا ھراج ـ ماھی گیری

کے حق کا ھراج وغیرہ - ان کے متعلق بھی اختیارات پنچایتوں کو دینا چاھئے اور اس کے متعلق اس ایکٹ میں ذکر ھونا چاھئے - الکشن کے تعلق سے بہت سے ممبروں نے یہ خیال ظاھر فرمایا ھے کہ یہ الکشن سکرٹ بیالٹ کے ذریعہ ھو - میں بھی اس خیال کی تائید کرتا ھوں کیونکہ موجودہ حالات میں یہ ضروری ھے کہ حقیقی جمہوریت کی ترقی ھو - اس لئے سکرٹ بیالٹ کے ذریعہ الکشن ھونا چاھئے وطن داروں پر پابندی عائد کرنے کے متعلق ایک دفعہ (۱۶) اس ایکٹ میں موجود ھے اس کے متعلق میں یہ عرض کروں گا کہ اس میں صاف صراحت نہیں ھے کہ کن لوگوں کو اس میں ممانعت کی گئی ھے بظاھر ایسا معلوم ھوتا ھے کہ جو کارگزار لوگ ھیں ان کو ممانعت کی گئی ھے بہر حال اس کی تشریح ھونا چاھئے کہ جو لوگ کارگزار ھیں وہ کھڑے نہیں ھوسکتے لیکن جو لوگ وطن دار ھیں ان کے لئے ممانعت نہیں ھونا چاھئے - آکٹرائے ٹیکس جو عائد کیا گیا ھے وہ پنچایت کے لئے مناسب نہیں معلوم ھوتا - دوسرے اراکین نے بھی اسکی مخالفت کی ھے - میں سمجھتا ھوں کہ اسے اس بل سے نکالدینا چاھئے ایک ضروری چیز یہ ھے کہ جسطرح سے ایک اگزیکٹیو آفیسر کا تقرر پنچایت میں ھونا چاھئے اسی طرح ایک ٹیکنیکل اڈوائزر کو بھی پنچایت میں مقرر کرنا چاھئے ٹیکنیکل اڈوائزر برابر نہ ملنے کی وجہہ سے پنچایت کے کاروبار وقت پر انجام نہیں پاتے اس لئے اس ایکٹ میں ٹیکنیکل اڈوائزر کے متعلق ایک دفعہ ھونا چاھئے اور ایک انجینیر یا اسسٹنٹ انجینیر جو بھی مناسب سمجھا جائے پنچایت کے لئے دینا چاھئے تاکہ ٹیکنیکل اڈوائز مل سکے -

آخر میں میں یہ عرض کروں گا کہ پنچایتوں کا ایک سالانہ جلسہ ھونا چاھئے جس میں سالانہ رپورٹ عوام کے سامنے پیش کرکے اسپر ان کی رائے اور مشورہ لیا جاسکے اس سالانہ جلسہ میں ھر پنچایت کی سابقہ کارگزاری اور آئندہ کا پروگرام پیش ھونا چاھئے تاکہ کاروبار میں سہولت ھوسکے - ان خیالات کے اظہار کے بعد میں اپنی تقریر ختم کرتا ھوں -

*శ్రీ టి. గోపాలకృష్ణగుప్త (మదనపల్లి) — అధ్యక్షా, ప్రజాభ్యుదయమునకు అనుగుణమైన యీ పంచాయితీ బిల్లును ప్రభుత్వము యీ సభ ముందు ప్రవేశ పెట్టడమే గాకుండా, దీనిని సెలెక్టు కమిటీ ముందుకు పంపి దాని ప్రాశస్త్యమును పెంపొందించుటకు తగు అవకాశమును కలుగజేసినందుకు ప్రభుత్వమునకు మీ ద్వారా నా ధన్యవాదములను తెలుపుచున్నాను.

అధికార వికేంద్రీకరణ కేంద్రీకరణమునకుగాను మన దేశములోని యితర రాష్ట్రములలోను మనము జిల్లా పరిషత్తులను, బ్లాకు సమితులను ఏర్పాటు చేసుకుంటున్నాము. వాటికి పునాది గ్రామ పంచాయితీలు. ఈ గ్రామ పంచాయితీలు సక్రమముగా కార్యక్రమములను నిర్వర్తించినపుడే మనం తలచిన తలపులన్నీ యథార్థము లవుతాయి. ప్రస్తుతము మనముందు వుంచిన బిల్లులో ప్రభుత్వము గ్రామ పంచాయితీలకు అనేక విద్యుక్త ధర్మములను నొసగినది ముఖ్యంగా గ్రామ పంచాయితీల భవితవ్యము ఆయా పంచాయితీలకు ఎన్నిక అయిన సభ్యులమీద, అధ్యక్షులమీద ఆధారపడి వుంటుంది. అను విషయము గమనార్హం. ఇప్పుడు రహస్య బాలెట్ పద్ధతి లేకుండా ప్రత్యక్షంగా ప్రతి ఒక్కరు బూత్ దగ్గరకు వెళ్ళి, అభ్యర్థుల పేరు చెప్పుట ద్వారా ఆయా సభ్యుల, అధ్యక్షుల నియామకము జరుగుననెడి పద్ధతి ద్వారా అనుభవంగల, నిజాయితీగల దేశ సేవా దురంధరులకు స్థానము లేకపోయెడి ప్రమాదమేర్పడుతుంది అటువంటివారు సభ్యులుగా నిలబడినప్పటికి కూడ యీనాడు ఓటమి సంభవించింది గ్రామాలలో బలవంతులు, నియంతలు ఉన్నారు వారికి గ్రామాలలోని చిన్న చిన్న రైతులు, బీదలు...... అంతా భయపడుతారు ఎన్నికలలో ఆ బలవంతులపేరు చెప్పకపోతే ఏమి హాని సంభవిస్తుందోననే భయంతో ప్రజలంతా వారికే ఓట్లు ఇచ్చారు అందువల్లనే నేడు గ్రామాలలోని పంచాయితీలలో సభ్యులుగాగాని, అధ్యక్షులుగాగాని బలవంతులు వచ్చారని చెప్పుటలో అతిశయోక్తి లేదు. Secret ballot system పెట్టి వుంటే యీనాడు సభ్యులుగా గాని, అధ్యక్షులుగా గాని వచ్చిన వారిలో నూటికి 50 వంతులకు పైగా వచ్చివుండరని నా దృఢమైన విశ్వాసం. నేను యీ విషయమును సవాల్ చేస్తున్నాను. (ప్రతిపక్షాల హర్షం). అటువంటి పరిస్థితులలో పంచాయితీల కాలపరిమితిని 3 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాల వరకు పొడిగించాలని యీ బిల్లులో పొందుపరచబడినది. కాని కనీసం యీదఫా అయినా 3 సంవత్సరములే అట్లే పెట్టి, secret ballot system తెచ్చినప్పుడు కాలపరిమితి 5 సంవత్సరాలు చేయడం బాగుంటుందని నా అభిప్రాయం. కొన్ని ప్రాంతాలలో ఒకటి, రెండు గ్రామాలకు ఒక పంచాయితీ ఉన్నది. రెండు మూడు రెవిన్యూ గ్రామాలకు కలిపి ఒకే పంచాయితీ ఉన్నచోట్ల ఆ గ్రామాలకు న్యాయం కలుగకుండా ఉన్నది. ఉదాహరణకు మదనపల్లి తాలూకాలో చిన్న తిరుసంద్రం, కొత్వాలుపల్లె అని రెండు గ్రామాలు ఉన్నాయి. రెండు గ్రామాలలో కూడ ఒక్కొక్క దానిలో 4,500 మంది ప్రజలు ఉన్నారు. ఇందులోని ఒక గ్రామం అమాయకులైన రైతులతో కూడి ఉన్నది. రెండవది బస్తీ అనిపించుకొంటున్నది.

అందులో ధనవంతులు, పెద్ద వ్యాపారులు, భూస్వాములు హెచ్చుగా ఉన్నారు. పంచాయితీలో కొత్తూరుపల్లె నుంచి వచ్చినవారే ఎక్కువ మంది ఉన్నారు దానికి కారణం ఏమిటి ? విద్యావంతులు లేనిచోట్ల, బలవంతులు లేనిచోట్ల బలం కలిగినవారే పదవుల నధిష్టించి బలహీనులకు హక్కులు లేకుండా చేస్తున్నారు. వారు సరైన బాధ్యత వహించుట లేదు. ఆ గ్రామంలోని ప్రజలు అనేక మారులు ప్రభుత్వానికి విన్నపాలు పంపించారు. పంచాయితీ సమితి ఏర్పడే ముందుగానే ఆ రెండు గ్రామాలకు విడివిడిగా ఎన్నికలు జరిపించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుం దని నేను విశ్వసిస్తున్నాను పంచాయతీలలో తగాదాలు రావడం. కోర్టులకు వెళ్లడం జరుగుతున్నది. ఇప్పుడు పంచాయితీల కాలపరిమితిని 3 నుంచి 5 సం వత్సరాలకు పొడిగించుతున్నారు. కాని ఆతగాదాలు కోర్టులలో తీర్పు పొందే సరికి 5 సంవత్సరాలు కూడ చాలడంలేదు అందువల్ల ఎలతను వివాదాలైనా యింతకాలం కంటె ఎక్కువగా కోర్టులలో, విచారణలో ఉండకూడదని కాలపరి మతిని నిర్ణయించడం మంచిదని నా అభిప్రాయం

చిన్నచిన్న గ్రామాలలో వచ్చే ఆదాయం వాటి అభివృద్ధికి చాలదు. అటు వంటి గ్రామాలలో చిన్నచిన్న నేరాల తీర్పు సందర్భంలో జుల్మానా రూపంగా వచ్చేఆదాయం పూర్తిగా గాని, కొంతభాగం గాని ఆ గ్రామ పంచాయితీలకు ఇస్తే వాటి అభివృద్ధికి కొంత అవకాశం ఉంటుంది. Prohibition మున్నగు నేరాలలో జుల్మానాల రూపంగా వచ్చే సొమ్ము పంచాయితీలకు చెందునట్లు చేసినట్లయితే చెడు కార్యక్రమాలకు దిగకుండా ప్రజలను అరికట్టడమవుతుంది. పంచాయితీకి కొద్ది ఆదాయం వస్తుంది.

ఈ బిల్లు మళ్లీ మన సభకు వస్తుంది రహస్య ఓటింగు పద్ధతిని ఎన్నికలు జరిపించాలని నేను కోరుతున్నాను. ఎన్నికల కోసం 30, 40 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. అంత మొత్తం మనం భరించలేమని ఇదివరకు మనం అను కున్నాము. కాని, యీనాడు ప్రజలు ఆ 40 లక్షల కోసం మామీద ప్రత్యేకంగా పన్నులు వేసినా, మేము భరిస్తాము , కాని మమ్ములను బహిరంగ ఎన్నికలు పెట్టడం ద్వారా, కష్టాలపాలు చేయవద్దు అని బ్రతిమాలుకొంటున్నారు. అన్ని పక్షాలవారు కూడ గట్టిగా అడుగుతున్నారు. ఈ అభిప్రాయాన్ని సెలక్టు కమి టీలో పరిశీలించాలని కోరుతూ, నాకు యీ అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలర్పిస్తూ నేను విరమిస్తున్నాను

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : — అధ్యక్షా, మద్రాసులో ఉండగా వచ్చిన పంచాయితీ బిల్లును శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు ప్రవేశపెట్టారు. ఇప్పుడు శ్రీ బ్రహ్మానంద రెడ్డి గారు యీ పంచాయితీల బిల్లును తెచ్చారు. అయితే రెండు బిల్లులు కూడ గుంటూరుజిల్లా వారే ప్రవేశపెట్టారు. నేను కూడ గుంటూరు జిల్లాకు చెందిన వాడనే కనుక, మా జిల్లావారే బిల్లులు

తెచ్చారని నాకు సంతోషంగానే ఉన్నది. కాని, ఆనాడు శ్రీ చంద్రమౌళిగారు కాస్త liberal గా ఉంటే బ్రహ్మానందరెడ్డిగారు అట్టి అవకాశాన్ని తగ్గించడానికి బాగా ప్రయత్నం చేశారని నాకు కొంత విచారంగా ఉన్నది Direct Election లోనే ప్రెశిడెంటు రావాలి అని ఇదివరకటి చట్టంలో ఉన్నది ఇక్కడకు వచ్చిన తరువాత తెలంగాణా పద్ధతి వస్తుందేమోనని ఆశించాము ఇప్పుడు ఆ రెండు కూడ పోయి, బహిరంగ ఎన్నిక పద్ధతి తేవాలని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఆలోచిస్తున్నారు ప్లానింగ్ కు పంచాయితీలే ప్రాతిపదిక అనే సందర్భంలో దానికి కావలసిన assessment కోసం evaluation report తయారు చేశారు. 5వ evaluation report లోని page 106 లో యీ క్రింది విధంగా ఉన్నది—

"In Kerala, Bombay, Punjab, Madhya Pradesh and Hyderabad, elections to the panchayats are held by the secret ballot In Mysore, the pattern is followed only if more than 10 members are to be elected. Other States follow the practice of open elections. Election by secret ballot is generally acknowledged to be preferable to open elections"

మనం Socialistic Pattern of Society ని సాధించుకోడానికి బయలు దేరినాము Socialism కు మనమంత agreed అయినా, కాకపోయినా Socialistic Principle వరకు అందరూ అంగీకరించినవారే దీనికి ప్రాతిపదిక ప్రజాస్వామ్యం. ప్రజాస్వామికంలో ప్లానింగ్ కు ప్రాతిపదిక 3 భాగాలుగా ఉన్నదని శ్రీ జవాహర్లాల్ నెహ్రూగారు చెప్పారు. (1) పంచాయితీ (2) Co-Operation (3) Educational Institutions, Educational Institutions వల్ల వచ్చిన అభివృద్ధి ప్రాతిపదికగా ప్రతిబింబించాలంటే, Co-operation తో వచ్చిన సమిష్టి జీవితం రాజకీయంగా పంచాయితీతో నడవాలి పంచాయితీలు సరిగా సాగాలి. కాని గ్రామసీమలలో పెత్తందారుతనం feudalism ఇంకా పోలేదు. ఫ్యూడలిజమునకు సంబంధించిన చట్టాలుచేసిన మాట నిజమే. Acts ఉన్నాయి కాని, అసలు social structure లో మార్పు రాలేదని శ్రీ జవాహర్లాల్ నెహ్రూ గారంటున్నారు మనకు కంటికి కనబడుతున్నది కూడ ఈనాడు పంచాయితీ ఎన్నికలగురించి కూడ ఒక assessment చదువుతాను.

"Caste, community and kinship play an important part in panchayat elections. The Table 3 shows that majority of panchayat members are from the dominant land-owning high castes. The persons of panchayats are almost invariably from high castes." అని చెప్పడం జరిగింది.

ఏ కులాలు అధికారంలోనికి వస్తాయని ఆలోచిస్తే ఇది కులాల సమస్య కానేకాదు. ఏ కులంలోనైనా డబ్బుకలవాడే వస్తాడు. వాడే తన కులాన్ని ఉపయోగించుకుంటాడు. అధికారంలోనికి రావడానికి ఒక కులంలో ఉన్నవాడు పేదవాణ్ణి రక్షిస్తే, పోనీ కులం ఒకందుకైనా ఉపయోగపడుతోంది అనుకో వచ్చును అది కూడా లేదు. ఏ ఊరిలోనైనా ఒక కమ్యూనిటీలో ఉన్న ధనవంతునికోసం ఆ కమ్యూనిటీ ఉపయోగపడుతోంది ధనిక రైతాంగంతప్ప అధికారంలోనికి ఎవరూ రావడం లేదు Assesment of opinion సందర్భంలో clear గా చెప్పారు

> Panchayat Members: Old people, those belonging to cultivating and land-owning class and those who have some education are preferred for the Panchayat Membership. 60 per cent of the membership are above 40 years of age. Nearly 90 per cent are landowners.

ప్రధానమైన పాయింటు ఇపుడు పైకివస్తున్న వారిలో 40 సంవత్సరాలకు పైబడిన వాళ్లు 90% landowners అనేది

"The majority in all centres belong to high or rather the locally dominant land-owning or cultivating castes However, nearly 33 per cent of them are considered well-off by their fellow villagers."

అంటే 90% గా వచ్చే landowners లో 33% కాస్త పెద్దమనుష్యుల క్రింద లెక్కకు వస్తారు. అంటే పంచాయితీ వరకు డబ్బు తినడు, ఆ పైన తింటాడు అన్న మాట ! Administrative భాగంలో డెమాక్రసీ వచ్చినా feudal structure పూర్తిగా మారాలి. అప్పుడే social structure మారుతుంది. 1937 లోనే feudal structure ను మార్చామనే సంగతి గుర్తుకు తెస్తున్నాను. 1935 చట్టం ప్రకారం రహస్య వోటింగు పద్ధతి పెట్టినపుడే ఈ feudal structure మార్పు జరిగిందని మనవి చేస్తున్నాను. జమీందారులకే వోటు ఇస్తున్నామని ఎదురుగా చెప్పి లోపలకు వెళ్ళి కాంగ్రెసుకు వోటు ఇచ్చి వచ్చారు. చిన్న ఉదాహరణ చెబుతాను. పిఠాపురం రాజాగారిని పడవేయడానికి సాంబమూర్తిగారి ఎన్నిక ప్రచారానికై మొసలికంటి తిరుమలరావుగారు మొదలైనవారు కారులో వెడుతున్నారు. దారిలో ఒక పేద రైతు. కర్ర పుచ్చుకుని నడుస్తూ కనిపించాడు. "ఎవరికి వోటు వేశావయ్యా" అని అడిగారు. "తమకే వేసి వచ్చా"నని అన్నాడు కారులో వచ్చారు కాబట్టి రాజాగారే అనుకున్నాడా రైతు "అదేమిటి, ఎవరికి వోటు వేసి వచ్చావు?" అని మరల అడిగారు. అటూ ఇటూ చూచాడు. కాంగ్రెసు జెండాను ఖద్దరు బట్టలను చూచాడు. "మీరు ఎవరయ్యా, బాబూ" అన్నాడు.

"మేము కాంగ్రెసు వాళ్ళము, జెండా కనిపించడంలేదా" అంటే "మీకే వేశాను వోటు" అన్నాడు ఆ తరువాత కూడా ఎవరైనా అడిగితే రాజాగారికే వేసి వచ్చాను అంటాడు. ఆ feudal structure నుంచి ఇండియాకు స్వరాజ్యం తెచ్చారు ధైర్యంగా "నా వోటు నీకు ఇవ్వను, వానికే ఇస్తాను" అని చెప్పగలిగే స్థితి ఇంకా social structure లో రాలేదు రహస్య వోటింగు పద్ధతి స్వరాజ్యాన్ని తెచ్చింది. రహస్య వోటింగు పద్ధతి లేకపోయినట్లయితే కాంగ్రెసు పార్టీ గెలిచి ఉండేదికాదు 1937 ఎన్నికలలో. ఆ రోజున కాంగ్రెసుపార్టీ social structure ను మార్చింది ఈ రోజున కాంగ్రెసు పార్టీ గ్రామ పెత్తనదారులను తమతో కలుపుకుని, వోటు అడగండని చెప్పి, వోటు ఇవ్వగానే ఇదే డెమాక్రసీ అంటున్నారు. Social structureను మార్చకపోతే సోషలిజం రాదు. సోషలిస్టు పాటరన్ రాదు డెమాక్రసీ కూడా బ్రతుకదు. తెలంగాణాలో అమలులో ఉన్న చట్టంలో 15 వ సెక్షన్ ప్రకారం రహస్య వోటింగు పద్ధతి ఉండాలి. మనం దానిని ఒప్పుకోడం లేదు కదా! పోతనగారు ప్రహ్లాదుని వర్ణిస్తూ మంచి గుణాలన్నీ మనిషి రూపం దాల్చాయి అని అన్నారు. ఈ బిల్లును చూస్తే అవగుణాలన్నీ అవతారం దాల్చినట్లు కనిపిస్తుంది. ఎక్కడెక్కడ పొరపాట్లు ఉంటాయో, అధ్వాన్నం ఉంటుందో, పనికిరానివన్నీ ఉంటాయో, వాటినన్నింటిని రిసెర్చి చేసి వెదకి తెచ్చి decomposed sections అన్నింటినీ చేర్చి ఈ బిల్లును తీసుకువచ్చారు పంచాయితీ సమితులను గురించి ఈ మధ్యనే బిల్లు వచ్చింది బడ్జెటుకు సంబంధించి ఏవో అధికారాలిచ్చామన్నారు. వికేంద్రీకరణ వచ్చిందని అనుకున్నాము, ఈ బిల్లులో ఏ అక్షరంలో చూచినా, ఎక్కడ మరిచిపోతామో అన్నట్లు, రామనామస్మరణ మాదిరి, Inspector General of Local Administration ప్రత్యక్షమవుతాడు ఈ బిల్లు ద్వారా కేంద్రీకృత విధానాన్ని పరిపూర్ణం చేయడం తప్ప మరొకటి కాదు. పంచాయితీ ఆఫీసర్లను వేస్తున్నారు. గ్రామ పంచాయితీ బోర్డు ప్రెశిడెంటు పరిస్థితి ఎట్లా ఉన్నదంటే అతడు ఊరిలో అందరికి పెత్తనదారేకాని పంచాయితీ ఆఫీసరు క్రింద మాత్రం చప్రాసీ కంటే అన్యాయం. 'బజారుకు పోయి కూర కొనుక్కురా' అంటే వచ్చినట్లు కొనుక్కురావలసిందే. లెక్కలు తప్పుగా ఉన్నాయంటే ఏడుస్తూ పోవలసిందే. కరప్షనును ఎవరు నేర్పుతున్నారు? సహజంగా మానవునికి డబ్బు కాజేయాలనే కుతూహలం ఉంటుంది—25% వరకు. దానికి తోడు, పైనుంచి వచ్చే ఆఫీసరు 'డబ్బు కావాలి, నువ్వు లెక్కవ్రాయి, నేను ఒప్పుకుంటాను' అంటే మిగతా 75% పూర్తి అవుతుంది. మనిషి మాంసము తినడానికి అలవాటు పడ్డ పెద్దపులి, డబ్బు తినడానికి అలవాటు పడ్డ మనిషి ఎప్పుడూ వదలి పెట్టలేరు ఎప్పుడూ తింటూనే ఉండాలి. వారికి అవినీతి నేర్పారంటే కావలసినన్ని అవకతవకలు జరుగుతాయి, పంచాయితీల విషయంలో ఎక్కువ ఉన్నతమైన ఆశయం ఇంకారాలేదు. ఎన్నికలలో పెత్తనదారులు, social pests వస్తున్నారు. రాజకీయంగాను administrative side నుంచి కూడా కరప్షన్ వస్తున్నది.

పంచాయితీ ఆఫీసర్లను పరంపరగా లేకుండా నాశనం చేసినా నాకు పరవాలేదు పంచాయితీ సమితుల వ్యవహారాలను పంచాయితీలనే పూర్తిగా చూడ వలసిందని చెప్పండి ఏమైనా తప్పు జరిగితే తరువాత చూద్దాము, మాకు బలం ఉంటే మార్చుకుంటాము. అటువంటి పరిస్థితిని ఏదో ఒక విధంగా చూసుకోవచ్చును Democratic decentralization బదులు Centralization వస్తున్నది, దానిని మార్చాలి. స్త్రీలకు ప్రత్యేక నియోజక వర్గాలను ఏర్పరచడం తప్పుకాదనే అనుకుంటున్నాను, కో-ఆప్షన్ ఏ విధంగా జరుగుతుందో చూస్తూనే ఉన్నాము ఈయనకు కోపం వస్తుందో, ఆయనకు కోపం వస్తుందో అనే పద్ధతిలో జరుగుతున్నది ఆ ప్రాంతంలో ఉన్న స్త్రీలకు రిజర్వేషన్ ఇస్తే బాగానే ఉంటుందని నా అభిప్రాయం. పాత చరిత్రలోనికి వెళ్ళడం ఇష్టంలేదు 1920 లో వచ్చిన నాన్ కోఆపరేషన్ ఉద్యమం పంచాయితీలకు impetus ఇచ్చింది గ్రామసీమలన్నింటిలోను ప్రభుత్వాన్ని బాయ్ కాట్ చేసి పంచాయితీలను పెట్టారు. పన్నులు ఎగగొట్టారు ఊరిలో conciliation ను ఏర్పాటు చేసారు గ్రామాలలో సేవా సమాజాలను ప్రారంభించారు. దానినంతా చూచేసరికి ఇండియాను పరిపాలించే పెద్దలకు ఏమీతోచని స్థితి వచ్చింది. అప్పటి ఘటనలను గురించి ఒక రిపోర్టు మీకు వినిపిస్తాను 9-3-1928 తేదీ 'యంగ్ ఇండియా' లో అచ్చు వేయబడింది a report from Messrs Prakasam, Nageswararao and Narayanarao about Congress work done in Guntur district of Andhra దీనికి హెడ్డింగ్ 'interesting information' అని, 1928 వ సంవత్సరం లోనే ఇది interesting information అన్నమాట.

"We found the so-called untouchables admitted into the Panchayat Board · in some places, the orthodox Brahmins took the panchamas by hand and seated them in their midst; and in some places, they are admitted into the premises of Brahmins to do the same services which other castes have been doing."

అది అప్పటికి రెవల్యూషన్. మనం అప్పుడెక్కడ ఉన్నామంటే, పంచాయితీ బోర్డు మెంబరుగా ఎవరైనా హరిజనుడు రావాలంటే, మన క్రింద పాలేరుగా వున్న వాణ్ణి చూచి గట్టిగా చెప్పి వాడి వోటు ఎటూ పోదని భయంలేకుండా చూచుకుని వానిని నిలబెడతాము! నాకు బాగా జ్ఞాపకం ఉన్న సంఘటన ఒకటి చెబుతాను బ్రహ్మానందరెడ్డి గారు, పాతూరి సుబ్బయ్య గారు చెరొకవైపున జిల్లా బోర్డు ప్రెశిడెంటుగా ఉండేవారు. నేను అపుడు సివిక్ బోర్డు మెంబరును. హరిజనుణ్ణి పెట్టాము, local area కదా అనుకున్నాము. ఒక మెంబరుకు పాలేరుగా ఉండే వానిని పెట్టాము. ఆ సంగతి మాకు తెలియదు. ఆయన గెలిచాడు, జిల్లా బోర్డు సమావేశం జరుగుతోంది, 'అయ్యగారు అక్కడ ఉంటే నేను ఎట్లా కూర్చుంటాను' అని కుర్చీ వేసి ఉన్నా కుర్చీ క్రిందనే కూర్చున్నాడు; పైన కూర్చో

లేదు హరిజనోద్యమం అని ఎంతో ప్రచారం చేసాము కాని ధైర్యంగా మాల వారు బజారులోనికి రావడానికి లేదు పంచాయితీకి అధికారం ఉన్నది; ఎక్కడైనా బాగుచేసినా Caste Hindus కు బాగుచేస్తారు మాలపల్లెలను ముట్టుకోము. విద్యుచ్ఛక్తి వస్తే వారికి లేదు వాటి సౌకర్యం వారికి లేదు ఏదీ లేనిపరిస్థితి ఏర్పడుతున్నది ఏదో ఉన్నతాశయంతో నైనా కాకపోయినా, ఇంగ్లీషు ప్రభుత్వం పంచాయితీలు స్వరాజ్యం తీసుకుని వచ్చేటట్లున్నాయని వాటిని కాంగ్రెస్ వారికి అప్పగిస్తే ప్రమాదం వస్తుందనే అభిప్రాయంతో 'మేమే పంచాయితీలను పెడుతున్నామ'ని 1920 లో పంచాయితీల బిల్లును ప్రత్యేకంగా తెచ్చారు. దానికి వ్యతిరేకంగా జవాబు చెప్పవలసిన స్థితి ఈనాడు వచ్చింది ఏ social base ను పట్టుకుని ఆనాటి ప్రభుత్వం బ్రతకాలని చూచినదో అదే ప్రయత్నం ఈనాటి ప్రభుత్వం చేస్తున్నది ఈరోజున అధికారంలో ఉన్న ప్రభుత్వం తెగిపోయిన roots గల feudalism, గ్రామ పెత్తనదారులు, డబ్బు, లంచం, కులతత్వం—వీటితో బ్రతకాలని ప్రయత్నిస్తున్నది. ఈ ప్రయత్నానికి base రహస్య వోటింగును ఎగరగొట్టి బహిరంగా పేరుచెప్పి ఎన్నుకోవాలని చెప్పడం. ఈ బిల్లు సెలక్టు కమిటీకి పోతుంది అంటున్నారు. సెలక్టు కమిటీనుంచి వచ్చిన తరువాత ఏ అర్ధగంటలోనో నెట్టివేస్తారనే భయం నాకు ఉంది చాలా క్లాజులున్నాయి కొన్ని అతిగా details లోనికి వెళ్ళాయి. ఒకటి చెబుతాను పంచాయతీలకు అధికారాలిచ్చారు కాని ఆదాయాలు లేవు 'మీ ఇష్టం వచ్చినట్లు పన్నులు వేసుకోండి' అన్నారు. నాకు జ్ఞాపకం ఉంది. మొదట పంచాయితీలు వచ్చాయి. తిమ్మారెడ్డిగారు ఎప్పుడు మంత్రిగా వుండేవారు బళ్లమీద పన్ను వేయాలి అన్నారు, ఒకరు 'మా ఊరిలో అందరూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ పన్ను వేయాలంటే నాకీ మెంబరు షిప్ వద్దు' అన్నారట పన్ను ఎంతవరకు వేయమంటాము ? వారికిచ్చిన అధికారాలేమిటి ? మరల Inspector General of Local Administration వస్తారు. ఆయనను చూస్తే నాకు విరాట్ స్వరూపంలో ఉన్న రావణాసురుడు కనిపిస్తాడు. వ్యక్తిగతంగా నాకేమీ అభిప్రాయం లేదు.

వ్యక్తిగతముగా కాదు. అధికార కేంద్రీకరణము గురించి చెబుతున్నాను. అధికార కేంద్రీకరణ ఉంటే decentralization వృధా అవుతుంది. అందువల్ల ఎన్నికలు secret గా జరగాలి. స్త్రీలకు reservation ఉండాలి. హరిజనులకు reservations ఉండాలి. అది అందరూ ఒప్పుకొన్నదే. దానిమీద చెప్పనక్కరలేదు. వారికి కావలసిన డబ్బు యివ్వాలి. Local Administration పేర ఉన్న పంచాయితీ ఆఫీసర్లనే పెనుభూతాల నుంచి, పెద్దపులుల నుంచి పంచాయితీలను రక్షిస్తే యేమైనా ఊర్లలో నైతిక స్థాయి (morale) మిగులుతుంది. లేకపోతే లంచగొండి తనము, రసీదులివ్వకుండా డబ్బు కాజేయడము జరుగుతుంది. పంచాయితీలను రక్షించడానికి ప్రయత్నిస్తే సోషలిజానికి పునాది అయిన గ్రామ రాజ్యము ఏర్పరచుకోడానికి వీలవుతుంది. ఈ ప్రధాన సిద్ధాంతాలను సెలెక్టు కమిటీ జాగ్రత్తగా ఆలోచిస్తుందని నమ్ముతున్నాను. సెలెక్టు కమిటీ నుండి వచ్చి

నతరువాత మరల చర్చచేయవచ్చు కనుక మీరు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు సమర్పిస్తూ బిల్లును సెలెక్టు కమిటీకి refer చేయడానికి అంగీకరిస్తున్నాను.

*శ్రీ ఇ. చిన్నప్ప (మహబూబ్‌నగర్):— అధ్యక్షా, ఇంతవరకు చాలా మంది మిత్రులు మాటలాడారు. గ్రామ పంచాయితీలు రావడం చాలా సంతోషకరము వికేంద్రీకరణ జరగడము మరీ సంతోషకరము. అయితే నేడు మన ఉద్దేశ్యము నెరవేరాలంటే, గ్రామస్థాయిలో గ్రామాభివృద్ధి కొరకు ఏవిధముగా గ్రామ పంచాయితీ పాటుపడాలనే సమస్య మన ఎదుట ఉంది. గ్రామంలో ప్రత్యక్ష ఎన్నికలు జరుగుతున్నాయి అయినప్పటికిని గ్రామ సభగురించి మిత్రులు చెప్పారు. దానిమీద నేనుకూడా చెప్పదలచుకున్నాను గ్రామంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు గ్రామవాసులైన పయోజన వోటరులకు కనీసం ఆరు నెలలకు లేదా సంవత్సరానికి ఒకసారి అయినా తెలిసే అవకాశము లేదు. పంచాయితీ సమితులలో జిల్లా పరిషత్తులో ప్రాతినిధ్యము వహించేవారు గ్రామంకొరకు జరిగే అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థులకు తెలిసే అవకాశములేకుండా ఉంది కాబట్టి గ్రామసభ తప్పకుండా ఉండాలి. ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం ఆధారపడే సూత్రాలు, ప్రజాస్వామిక వికేంద్రీకరణ జాగ్రత్తగా అనులుజరిగే అవకాశముంటుంది. అప్పుడే గ్రామములో తగవులు ఎక్కువలేకుండా ఉంటాయని నేను అభిప్రాయ పడుతున్నాను. గ్రామసభను తప్పకుండా ఏర్పాటు చేయాలని సూచిస్తున్నాను. మంత్రిగారు, సెలెక్టుకమిటీ వారు దీనిని ఆమోదిస్తారని ఆశిస్తున్నాను.

గ్రామం అభివృద్ధికి రావాలంటే పంచాయితీ కార్యాలయం నడపాలంటే పనులు సమర్థవంతముగా జరగాలంటే ఆర్థిక యిబ్బందులు చాలా ఉన్నాయి. ఆర్థిక యిబ్బందులు తొలగడానికి గ్రామం నుండి వచ్చే రివిన్యూలో ఎక్కువ quota —కనీసం 30% వరకైనా—పంచాయితీకి యివ్వాలి. కొంచెం దూరం పోయి ఆలోచిస్తే కొన్ని గ్రామాలలో గ్రామ రివిన్యూ ఆదాయముకంటె excise ఆదాయము చాలా ఉంది. దానిలోంచి కూడా కొంత కేటాయించాలి. ఇవికాక కొన్ని గ్రామాలకు ప్రత్యేక ఆదాయములు లభిస్తాయి. ఆ ఆదాయము నుంచి కూడా పంచాయితీకి కొంత quota లభింపజేయాలి. అప్పుడే ఆ గ్రామ పంచాయితీ బడ్జెటును సమర్థవంతముగా స్థిరపరచుకొని తద్వారా అక్కడ రోడ్లకు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బును వినియోగించే అవకాశం ఉంటుంది. సమితులలో గాని, పరిషత్తులలో గాని ఏ గ్రామాల వారికి majority ఉంటుందో ఆ గ్రామాలకే అవకాశము లభిస్తుంది కాని వెనుకబడ్డ గ్రామాలకు లభించదు. ఎప్పుడైతే quota ను ఏర్పాటు చేస్తారో అప్పుడు అన్ని గ్రామాలు క్రమ క్రముముగా అభివృద్ధి కావడానికి అవకాశము లభిస్తుంది. కాబట్టి కేటాయించే డబ్బు శాతమును ఎక్కువ చేసి గ్రామాలకు సౌకర్యములు కలిగించాలని కోరుతున్నాను. ఈ సూచన కూడా మంత్రిగారు, సెలెక్టుకమిటీ వారు ఆలోచించి ఆమోదిస్తారని నేను ఆశిస్తున్నాను.

పంచాయితీ ఎన్నికలను గురించి మాటలాడుతూ కొందరు డిగ్రీ పొందిన విద్యావంతులను ఎన్నుకోవాలని సూచన చేశారు. చాలా పొరపాటు పడు తున్నారు మన ప్రజాస్వామ్యాను వయోజన వోటింగు పద్ధతి ద్వారా Constitution ఏర్పరచినది దానిని పరిమితి చేయడం చాలా పొరపాటని నేను భావిస్తున్నాను వయోజనులలో విజ్ఞానవంతులైన వారిని, లేదా శీలవంతులైన వారిని ఎన్నుకోవచ్చు వయోజన వోటర్లలో కొందరికి డిగ్రీలు లేకపోవచ్చు త్యాగశీలవంతులై ఉండవచ్చు కొందరు విద్యావంతులై ఉండి కూడా వారిలో త్యాగశీలత లేకుండవచ్చు. అందుచేత డిగ్రీకావాలనే కండిషన్ పెట్టి రాజ్యాంగ ములో యిచ్చిన దానిని పరిమితము చేయడము సమంజసముగా లేదు. అందుచేత ఆ విధముగా డిగ్రీ కావాలని ఉండకూడదని మనవి చేస్తున్నాను.

గ్రామ పంచాయితీ ఎన్నికలలో రహస్యపు బాలెటు పద్ధతి చాలా సమంజ సముగా ఉంటుంది నూటికి 80 మంది ప్రజలు విజ్ఞానవంతులై తమ అభిప్రాయము లను స్వేచ్ఛగా చెప్పేటంత సామర్థ్యము కలిగేవరకు కొన్నేళ్ళు యీ విధముగా రహస్యపు బ్యాలటు పద్ధతి ఉంటేనే చాలా బాగా ఉంటుంది. లేకుంటే, పలుకుబడి గల వ్యక్తులు అధికారంలోకి రావడానికి అవకాశం కలుగుతుంది. అందుచేత రహస్యపు బ్యాలెటు పద్ధతి ప్రవేశపెట్టాలి ఈ సూచనలను కూడా సెలెక్టుకమిటీ వారు పరిశీలిస్తారని ఆశిస్తూ నాకు అవకాశమిచ్చినందులకు ధన్యవాదాలు సమర్పిస్తున్నాను

*శ్రీ కె. రామచంద్రారెడ్డి (రామన్నపేట):—అధ్యక్షా, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల చట్టములను సమ్మిళనము చేస్తూ తెచ్చిన బిల్లుపై నిన్నటినుండి చర్చ సాగుతున్నది ఆ విధముగా చేయవలసినదే, చేస్తున్న సందర్భములో రెండు ప్రాంతముల చట్టములలోని మంచిని తీసుకోవడము సహజముగా ప్రభుత్వము కర్తవ్యముగా ఉండవలసినది. అలా కాకుండా వారికి అనుకూలించిన విషయాలను మాత్రము తీసుకుని అనుకూలించని విషయాలను వదలి వేయడం సాంప్రదాయ సిద్ధంగా గత రెండు మూడు సంవత్సరాలనుండి చట్టాలను సమన్వయంచేసే సందర్భములో జరుగుతూ వచ్చినవి.

ఈ పంచాయితీ బిల్లు చాల ముఖ్యమైనది. రహస్య బాలట్ పద్ధతిని వుంచాలని అధికారపక్ష సభ్యులు, ఇటుప్రక్కనున్న సభ్యులు మాట్లాడారు. అది చాల ప్రధాన విషయము. రహస్యబాలట్ పద్ధతికి ఈనాడు ప్రభుత్వమెందుకు భయపడుతున్నదో నాకర్థము కాకుండావున్నది. ప్రజాస్వామికము మీద నమ్మకము పోతున్నదాఅని నాలాంటి వారికనుమానము కలుగుతున్నది. సాధ్య మయినంతవరకు ప్రజాస్వామిక విధానాన్ని కుదింపచేసి, కృత్రిమముగా తమ కను గుణ్యమైన ప్రజాస్వామ్యపద్ధతిని అమలులో పెట్టుకోవడానికి ప్రయత్నిస్తు న్నట్లు ఈ బిల్లువల్ల స్పష్టమవుతున్నది. కంపల్సరీ రహస్య బాలట్

వుండాలని తెలంగాణా ఆక్టులో స్పష్టంగా వుంది. 15 వ సెక్షనులో "shall ordinarily be held by secret ballot" అని స్పష్టముగా వ్రాసి వున్నది. కాని దానిని ఒమిట్ చేశారు దానిలోని కొన్ని భాగాలు తీసుకొన్నారు దానివల్ల బోధపడుతున్నదేమంటే రహస్య బాలట్ ద్వారా గ్రామాలలో తాము అధికారములోనికి రాగలమా, లేమా అనే అప నమ్మకము వారికి ఏర్పడుతోందని అనుకోవలసి వస్తున్నది వారి పనులమీద, వారి పరిపాలనమీద వారికే విశ్వాసము తగ్గిపోయి రహస్య బాలట్ పద్ధతిని తీసివేసి, చేతులు ఎత్తే పద్ధతికి దిగజారినారు 1959 జూన్–జులై లలో తెలంగాణాలో పెద్ద పెట్టున పంచాయితీ ఎన్నికలు జరిగినవి. గ్రామములో వున్న ఓటర్లలో మూడింట రెండువంతుల మంది చేతులెత్తే పద్ధతి కావాలంటే అమలు జరుపవచ్చునని తెలంగాణా చట్టములో వుంది. ప్రతి గ్రామానికి అధికారులుపోయి విచారించగా ఈ చేతులెత్తే పద్ధతి అవసరములేదని నిరాకరించారు తెలంగాణా మొత్తముమీద 3,4 గ్రామాలలో తప్పితే మిగిలిన అన్ని గ్రామాలలోను చెయ్యి ఎత్తే పద్ధతిని నిరాకరించారు. వారంతా రహస్య బాలట్ పద్ధతే కావాలని తీర్పు యిచ్చారు. ప్రజల యొక్క అనుభవమును దృష్టియందుంచుకొని కూడ ఈ పద్ధతిని తీసివేయడానికి ప్రయత్నించడము సరియైనది కాదు. అందరు సభ్యుల అభిప్రాయాలు దృష్టియందుంచుకొని సెలక్టు కమిటీ స్టేజిలో తగురీతిగా సవరించి, సరియైన పద్ధతిలో ప్రవేశపెడతారని ఆశిస్తున్నాను గ్రామీణ ప్రజలమీద అనేక రకములయిన పన్నులు విధింపబడుచున్నవి వివరాలలోనికి పోదలచుకొనలేదు. ఈ చట్టములో వృత్తిపన్ను అని పెట్టారు వృత్తిపన్ను అంటే ఏమిటి? గ్రామాలలో వుండి చెప్పులు కుట్టుకునేవారిది కూడ వృత్తే. అతని వద్దనుంచి కూడ పన్ను వసూలు చేయాలన్నమాట బుట్టలు అల్లుకునే ఎరుకల వాళ్ళ మీద, గీత గీసేవారిమీద, నేత నేసేవారిమీద అందరిమీద కూడ ఆ వృత్తి పన్నును విధించి వసూలు చేయాలన్నమాట. ఈ విధముగా వీరందరిమీద వృత్తి పన్ను విధించి వసూలు చేయాలని ప్రభుత్వమెందుకాలోచిస్తున్నది? పంచాయితీకి ఆదాయము వచ్చు వసరులనేకమున్నవి. గ్రామములలో, చిన్నచిన్న వ్యాపారము చేయువారుంటారు వారివద్దనుంచి వసూలు చేయవచ్చును. ఈనాడు గ్రామాలలో సంతజరుగుతూ వుంటుంది. పశువుల సంతలు జరుగుతున్నాయి. తెలంగాణా ఆక్టు ప్రకారము దానిమీద వచ్చే ఆదాయము పంచాయితీకి చెందాలి. కాని ఇప్పుడు ఆ ఆదాయము పంచాయితీదా లేక జిల్లా పరిషత్తుదా అని నిర్ణయించే అధికారము ప్రభుత్వము చేతుల్లో పెట్టుకుంది. ఇది సమంజసమైనది కాదు దానివలన ఆ గ్రామము యొక్క ఆదాయము తగ్గడము జరుగుతున్నది. ఆ ఆదాయమంతా పంచాయితీకే చెందాలి. బండ్లమీద పన్నును తెలంగాణాలో తీసివేశారు. కాని ఇక్కడ వాటిమీద పన్ను వేయాలని అన్నారు. ఆ బండ్ల మూలముగా లాభము సంపాదిస్తూ వుంటే వాటిమీద పన్నును విధించవలసినదే. కాని వారు వ్యవసాయపు పనుల కుపయోగించుకొంటారు. ఆ పన్నును తొలగించాలని

కోరుతున్నాను దీనిని కూడ సెలక్టుకమిటీ దశలో విచారించాలని కోరుతున్నాను. గ్రామాలలో చేపల హర్రాజులు (వేలం) వుంటాయి ఉమ్మెచెట్లు మొదలగు చెట్లు వేలము వేస్తారు బంజరు భూములలోని ఫల వృక్షాలమీద ఆదాయము వస్తూ వుంటుంది ఆ ఆదాయము అన్నింటినీ పంచాయితీకి ఎందుకివ్వకూడదు? వాటిమీద కొద్దో గొప్పో ఆదాయము వచ్చే అవకాశముంటుందికదా అలా ఆదాయము వచ్చే పద్ధతులన్నింటిని ప్రభుత్వము తీసుకొంటున్నది వాటన్నింటినీ పంచాయితీ బోర్డులకే యివ్వాలి గ్రామములో వచ్చు ఆదాయమంతా పంచాయితీ బోర్డులకే యిస్తే బాగుంటుంది. తాడిచెట్లమీద విపరీతమైన ఆదాయము వచ్చే అవకాశముంది ఆ ఆదాయము ప్రభుత్వానికి సరిగా రావడము లేదు గ్రామములో పలుకుబడిగల వ్యక్తి ఆ తాటిచెట్టు యొక్క ఆకులు మొదలగునవి ఉపయోగించుకొంటాడు ప్రభుత్వ భూములలోని చెట్లమీద ఫలసాయము కూడ ఆ పలుకుబడి కలిగిన వ్యక్తులే ఉపయోగించుకుంటున్నారు ఈ ఆదాయమంతా గ్రామ పంచాయితీకే యిచ్చిన యెడల వారి ఆదాయము పెరగడానికవకాశ ముంటుంది. సెలక్టు కమిటీలో తగు మార్పులు గావించి మరల అసెంబ్లీకి వచ్చినప్పుడు క్లాజువారీగా చర్చించేటప్పుడు మాట్లాడే అవకాశముంటుంది. సమయము లేదని అంటున్నారు కనుక యింతటితో ముగిస్తున్నాను.

*శ్రీ కె. అప్పారావు (కైకలూరు):—అధ్యక్షా, అసలు మాట్లాడే అవకాశాలు నాకు చాల తక్కువగా వుంటాయి. అందులోను ఇప్పుడు సమయము తక్కువయిచ్చారు పంచాయితీల సమగ్ర చట్టమును ప్రవేశ పెట్టినందులకు శ్రీ బ్రహ్మానంద రెడ్డి గారిని అభినందిస్తున్నాను. ఒక్క బ్రహ్మానంద రెడ్డిగారినే కాదు—.

*[Mr. Speaker in the Chair]*

Statement of objects and reasons క్రింద శ్రీ సంజీవయ్యగారి సంతకము కూడ వున్నది. వారు ప్రస్తుతము ఇక్కడ వున్నారనే వుద్దేశముతో కాదు. దీనిని తయారు చేయడములో ప్రధానపాత్ర వహించి వుంటారనే ఉద్దేశముతో వారిని కూడ అభినందిస్తున్నాను పంచాయితీ చట్టములు వచ్చినప్పటినుంచి ఈ పంచాయితీ ఎన్నికలు జరుగుతూనే వున్నవి. ఇందులో ఈనాడు ఇంకా ప్రత్యేకత ఏర్పడింది. సమితులు, పరిషత్తు లేర్పడినవి. వాటినన్నింటిని దృష్టిలో పెట్టుకొని పంచాయితీల ఎన్నికలు చాల కోలాహలముగా జరిగినవనే చెప్పవచ్చు కొలది కాలములోనే మన విశాలదేశములో కొన్ని వేల పంచాయితీలకు ఎన్నికలు సక్రమముగా నిర్వహింపచేయడంలో Inspector General of Local Administration వారి క్రిందవున్న సిబ్బంది యొక్క కృషిని కొనియాడ దగినదే, ఇంత స్వల్పవ్యవధిలో ఇన్ని పంచాయితీలకు ఎన్నికలు జరపడము దుర్లభమనే చెప్పవచ్చును. అందుకుగాను ఉద్యోగులను కూడ అభినందిస్తున్నాను. శ్రీ గోపాలకృష్ణయ్యగారు కొన్ని విషయాలు చెప్పారు.

ఎన్నికల విషయములో సీక్రెట్ బాలట్ వుంచాలంటున్నారు. దాదాపు హెచ్చు మంది ఈ సీక్రెటు బాలట్ వుండడం అవసరమని అంటున్నారు. ఈ సీక్రెటు బాలట్ ద్వారా ఎన్నికలు జరపడము వలన బాగా ధనవ్యయము అవుతుంది. ఈ పంచాయితీ ఎన్నికలకు ధనమును వ్యయము చేసేదానికన్న ఆ ధనమును వాటికి కేటాయింపు చేస్తే బాగుంటుందనే ఉద్దేశముతో సీక్రెటు బాలట్ విషయములో ప్రభుత్వం ముందుకు రావడంలేదు. 10 సంవత్సరముల క్రితము అది ఎక్కువ అవసరమై వుండెడిది. కాని ఇప్పుడు అంతగా అవసరము లేదనుకొంటాను. ధనిక వర్గాలవారు, పలుకుబడి కల్గిన వర్గాలవారు, ఈ ఎన్నికలలో ఎక్కువగా ఎన్నుకోబడుతున్నారని శ్రీ గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. కాని దానిని నేను ఒప్పుకొనలేకుండా వున్నాను. పూర్వము నుంచి పెత్తనము చేసే గ్రామ పెద్దలు ఎవ్వరు కూడ ఈ ఎన్నికల రంగములో పాల్గొనలేదని గట్టిగా చెప్పగలను. డబ్బు గలిగిన పెద్దలే ఎన్నుకోబడినారు. కాని రాష్ట్రం మొత్తము మీద చూస్తే పూర్వము నుంచి పెత్తనము చేసే పెద్దలు తప్పుకొని క్రొత్తవారికే యీ పంచాయితీలను అప్పచెప్పడం జరిగింది. రాజీవలన జరగనివ్వండి, లేకపోతే పోటీలో గెలవనివ్వండి ఏదయినా మొత్తముమీద కొద్దిమంది ధనికవర్గాల వారే ఆ పంచాయితీలకెన్నుకోబడ్డారు అని నిస్సందేహముగా చెప్పగలను. అనేక గ్రామాల్లలో నాకు చిరపరిచితులుగా వున్న రాజకీయములలో వున్న పెద్దలు, పలుకుబడి వర్గాలవారు ఈనాడు ఆ పంచాయితీలలో వేరు. సమితులను, పరిషత్తులను చూసినట్లయితే అందరు కొత్తవారే ఎన్నుకోబడినారని చెప్పవచ్చు. సీక్రెటు బాలట్ బాగా అవసరమని సోదాహరణముగా చెప్పిన శ్రీ గోపాలకృష్ణయ్యగారికి సమాధానము ఈ రూపేణా చెబుతున్నాను సాంబమూర్తిగారి ఎన్నికల విషయములో హరిజనుల గురించి ఒక ఉదాహరణ చెప్పారు. ఒక పాలేరు ఎన్నికయినాడని, అతడు వీరితో కూర్చొనడానికి భయపడి కుర్చీక్రింద కూర్చొన్నాడని చెప్పారు నేనుకూడ ఒక ఉదాహరణ చెబుతాను. హరిజన సోదరుడు పంచాయితీ బోర్డులో సభ్యుడిగా ఎన్నికయినాడు. అతని భార్య కో-ఆప్షన్‌లో ఎన్నికయింది. అతనే సమితిలో సభ్యుడుగా ఎన్నుకోబడినాడు. ఇతడు నా నియోజక వర్గములోని మా బ్లాకులోనే సభ్యుడుగా వున్నాడు. మాతోపాటు అతను కూడ సమానస్థాయిలో కూర్చొంటున్నాడు. వారికి రిజర్వేషన్ పద్ధతి వుంది. ప్రెసిడెంటు అవాలన్నా, వైస్ ప్రెసిడెంటు అవాలన్నా, ఈ హరిజనులకున్న ఒకటి రెండు వోట్లతోనే decide అయ్యే పరిస్థితి రావడము జరుగుతోంది. ఈ adult franchise వచ్చినతరువాత, ఒకరితో ఒకరు కలుసుకొనడములోను, హరిజనులను కూడ గుర్తించడములోను ఒక ప్రత్యేకత వచ్చింది. దానికి తగ్గట్లుగా వారుకూడ ఎన్నుకోబడడం జరుగుతున్నది. 10 సంవత్సరములనాటి పరిస్థితులతో పోల్చిచూస్తే ఈనాడు నిస్పృహచెందవలసినపని లేదనుకొంటాను. స్త్రీల విషయములో కొద్దిగా చెప్పారు. స్త్రీలను Co-opt చేసుకొంటారు. సాధారణముగా ప్రెసిడెంటు తన భార్యనుగాని, తనకు కావలసినవారిని Co-opt చేసుకొనడము జరుగుతూ వుంటుంది. వారు ఏ మీటింగులోను సాధారణముగా పాల్గొనక

పోవుటచే వారిచే కావలసిన సంతకాలు ఇంటివద్దనే తీసుకొంటారు. వారు కూడ విద్యావంతులైతే క్రమముగా సమాజములో మార్పు వస్తుంది. అప్పుడు వారు కూడ ముందుకు వస్తారని ఆశిస్తున్నాను ౫ సంవత్సరముల వరకు గడువును పెంచారు. ౩ సంవత్సరముల వ్యవధి చాల తక్కువని వారు చాలకాలముగా ఆందోళన చేస్తున్నారు ఈ పంచాయితీల గడువును ౫ సంవత్సరములకు పెంచడము సముచితముగా వున్నది. విశ్వాసరాహిత్య తీర్మాన పద్ధతిని క్రొత్తగా ప్రవేశపెట్టారు ఈ పద్ధతి పూర్వము వుండేది మధ్యలో తీసివేశారు మళ్ళీ ప్రవేశపెట్టారు. గ్రామాలలో ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు ఒక్కొక్కతూరి నిరంకుశముగా ప్రవర్తిస్తూ వుంటారు. అటువంటి నియమాలు చేయడము సముచితమని పిస్తోంది ఇక delays విషయములో ఒక విషయము చెపుతాను. ఈనాడు ఏ ప్రెసిడెంటును ముచ్చటించినా ఏ కార్యకర్తలను ముచ్చటించినా ఈ delays విషయములో చాల నిస్పృహచెంది మాట్లాడుతున్నారు. రికార్డులు పుచ్చుకొని హెడ్ క్వార్టర్సులోని పంచాయితీ ఆఫీసరుల చుట్టూ తిరగడం చాల ఎక్కువగా వుంది. జిల్లా పంచాయితీ ఆఫీసరు, డిప్యూటి పంచాయితీ ఆఫీసరుల లెవెల్ లో కన్న ఓవర్ సీర్, సూపర్ వైజర్ల లెవెల్ లో ఎక్కువ delay జరుగుతున్నది. ఒక్కొక తాలూకాకు ఒక్కొక ఓవర్ సీర్ వుంటాడు ఆయనకు అనేక వేల పనులుంటాయి తక్కువ వ్యవధిలో అనేక గ్రామాలకు వెళ్ళవలసి వుంటుంది. సాధారణముగా works అన్నీ summer season లోని ఆ ౩,4 నెలలలోనే జరుగుతూ వుంటాయి. check measurements సకాలములో జరుగకపోవుటచే, అంతలో వర్షాకాలమువచ్చి అవన్నీ కరిగిపోయి రూపు మారిపోవడము జరుగుతూ వుంటుంది. అది Overseer, Supervisors level లోనే హెచ్చుగా వుంది. అదంతా కొలతలతోను, లెక్కలతోను సంబంధించినది కనుకను, తాలూకాకు ఒక్కరే ఓవర్ సీర్ వుండడమువల్లను ఈ ఆలస్యము జరుగుతున్నది. ప్రెసిడెంట్లలో తప్పుచేసేవారు లేరనను. చదువురానివారు అనేకమంది వస్తున్నారు. చాలమంది నిజాయితీగానే ప్రవర్తిస్తున్నారు. Delays లేకుండా వుండే మరొక పద్ధతిని చూడవలసినదని చెపుతూ విరమిస్తున్నాను.

*శ్రీ వి. గోపాలురెడ్డి (*తిరుత్తని—జనరల్*) :—అధ్యక్షా, ఈనాడు ఆర్థికశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన బిల్లు క్రొత్తదేమీ కాదు. పాత బిల్లునే కొన్ని మార్పులతో తెలంగాణా ఏరియాకు extend చేస్తున్నారు అది ఎప్పుడో రావలసిన బిల్లు అని అనుకొంటున్నాము. ఈ బిల్లును తెచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. తెలంగాణాలో వున్న అవకాశాలను ఆంధ్రబిల్లులో అన్వయించడానికి ప్రయత్నము చేశారు ఆ సందర్భములో కొన్ని మార్పులు వచ్చినవి. ఈ చట్టములోని అవకాశాలను మన గ్రామములోని ప్రజలుపయోగించుకొనే వ్యక్తతతోను సమర్థతతోను వున్నారా అని మన ప్రభుత్వం గ్రహించుకోవలసి వున్నది. ఈ దినము పంచాయితీ సభ్యులుగానో, అధ్యక్షులుగానో ఎన్నుకోబడినారు అర్థము చేసుకునే పద్ధతిలో మాత్రము ఈ బిల్లును రూపొందించలేదని చెప్పవలసి

వుంటుంది. తగుమైన అధికారాలు అవకాశాలు గ్రామప్రజలకివ్వాలనే ఉద్దేశ్యముండడము మంచిదే. వారి సమర్థతను గమనించి ఇప్పుడు కొన్ని అధికారాలు, అవకాశాలు కలుగచేసి మరల కొన్నాళ్ల తరువాత పూర్తి అవకాశాలు కల్పిస్తే బాగుంటుందనుకొంటాను. ఉదాహరణకు taxes, tolls వేసుకొనవచ్చుననే అవకాశములు ఈ బిల్లులో కల్పింపబడినవి ఈమధ్య కొన్ని పంచాయితీల లెఖ్ఖలు చూచే అవకాశము కలిగింది. వారిచ్చిన పుస్తకాలను విప్పి లెఖ్ఖలు చూస్తే ఎవ్వరికి అర్థమయ్యే రీతిగా లేవని మనవిచేస్తున్నాను. ప్రభుత్వోద్యోగులు కొంత సౌకర్యము కలిగించుకొని వాటిని సవరించాలి. ఏవిధముగా అయితే వారికుండే సమర్థతతో లెఖ్ఖలు వగైరాలు జరుపుకొనగలరో ఆ విధముగానే ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అనేక విధాలయిన పన్నులు పంచాయితీలు వేసుకొను హక్కు కల్పించడము అర్థరహితముగా నున్నది Profession tax విధించవచ్చునని అన్నారు. గ్రామములో ఈ profession tax ద్వారా రాగలిగింది ఏపది రూపాయలో వుండవచ్చు దానిని వసూలు చేయడానికి నోటీసులు మొదలైనవి యివ్వడములో అనేక యిబ్బందులున్నట్లు ఈ చట్టములో నున్నది. Tolls విషయములో కూడ demand notice యివ్వడము, వసూలుచేయడము కొంచెము కష్టమే 500 మంది జనముగల యూనిట్‌కు ఒక పంచాయితీని ఏర్పాటు చేయాలనే సిద్ధాంతాన్ని ఈ బిల్లులో పెట్టి వున్నారు 500 మంది వుండే గ్రామములో ఏవిధమైన ఆదాయము పంచాయితీకి వస్తుందో నాకు అర్థము కావడములేదు. పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్లే బిల్లు కలెక్టరు పనికూడ చేసుకొనవలెనని వారి ఉద్దేశమే మోననుకొంటాను. ఏవిధముగా చూచినా పంచాయితీకి ఆదాయము తగినంత వుండదనుకొంటాను ఇంత చిన్న unit గా పంచాయితీని చేస్తే దానికి కావలసిన వసతులను చేసుకోలేకుండా వుండే పరిస్థితులలో వుంటున్నారు

మిస్టర్ స్పీకర్ :—మీరు సెలక్టు కమిటీలో మెంబరుగా వున్నారు. ఎక్కువ మాట్లాడవలసినఅవసరం లేదు మీరు అంతా విచారించేవారు కనుక దయచేసి కూర్చోండి.

*శ్రీ ఉప్పల మల్సూర్ (సూర్యాపేట-రిజర్వుడు) -అధ్యక్షా, ఈ బిల్లు ఇంగ్లీషులో ఇచ్చారు. దీనికి తెలుగు అనువాదము supply చేయలేదు. అందువల్ల దీంట్లో ఉన్న విషయాలు అన్నీ మాకు తెలుసుకొనే అవకాశంలేదు

మిస్టర్ స్పీకర్ :—తెలుగులోను, ఉర్దూలోను ఇవ్వలేదా ?

శ్రీ ఉప్పల మల్సూర్ .—ఇవ్వలేదండి.

***Mr. Speaker*** :-The Government must do it. The Assembly is superior to Government.

శ్రీ ఉప్పల మల్సూర్ :-మంత్రిగారు కొద్ది ఉపన్యాసం ఇచ్చారు అనుకోండి, ఇప్పుడు ఈ బిల్లు ప్రకారంగా, అన్నీ ఎట్లా ఉన్నా, రహస్యఓటింగు పద్ధతి తీసినందువల్ల (Interruption)

*Mr. Speaker.*—I am very particular about translations. We have put it in rules If the Government is not going to cooperate, I am not going to give permission for publication. The translations also must be published in time and the Telugu Copies also must be before the House before three days. Therefore I want the Departments to take note.

శ్రీ ఉప్పల మల్సూర్ :—ఈ బహిరంగ వోటింగ్ పద్ధతివల్ల, గ్రామాలలో ఉన్నటువంటి డబ్బుఉన్నవారికి పెత్తందారులకే ఆ అధికారన్ని అంతా కట్టి పెట్టినట్లు అవుతుంది తప్ప మరేమీకాదు. ఉదాహరణకు గతములో హైదరాబాదు చట్టము సందర్భములో, secret ballot పద్ధతిని అనుసరించవలెనా లేక చేతులు ఎత్తే పద్ధతిని అనుసరించవలెనా అని ప్రజలను కోరినప్పుడు, గ్రామాలలో ఉండే ప్రజలకు అదికూడా చెప్పడానికి స్వేచ్ఛలేకుండా, అక్కడ ఉండే పెత్తందారుల చేతులు ఎత్తే పద్ధతికే చేతులు ఎత్తగా, తక్కినవారు కూడా వారికి భయపడి ఆవిధంగానే చేతులు ఎత్తవలసి వచ్చింది. ఆవిధంగా వారు బలవంతంగా, ఇష్టం లేకపోయినా చేతులు ఎత్తే పద్ధతిని ఒప్పుకోవలసి వచ్చింది మా తాలూకాలో ఎఱ్ఱుపాడు జమీందారు, ఆ జమీందారీ గ్రామాలలో పంచాయితీ ఎన్నికలు జరగాలంటె, ఆ ఎన్నికల సందర్భంలో చేతులు ఎత్తే పద్ధతి కావలెనా లేక రహస్య వోటింగు పద్ధతి కావలెనా అని నిర్ణయించడానికి సభను పిలిపిస్తే ఆ సభలో ఆ జమీందారు చేతులు ఎత్తే పద్ధతిలోనే వోటింగ్ జరగాలని ఆయన చేతులు ఎత్తితే, మిగతా ప్రజలందరు కూడా చేతులు ఎత్తారు. అందువల్ల ఎన్నికలే జరగకుండా పంచాయితీ బోర్డు election అయిపోయిందని ప్రకటించడం, దానికి ఆయన ప్రెసిడెంటు కావడం జరిగింది. ఈ విధమైన పరిపాలనలో ఆ గ్రామప్రజలు ఏ విధంగా ఉంటువ్నారో, దానిని వివరించవలసిన అవసరం ఉన్నది గాని, time లేదు, కనుక ఈ బహిరంగ వోటింగ్ పద్ధతి వల్ల, ఆయా గ్రామాలలోని పెత్తందార్లకే ఆ అధికారమంతా పోయే అవకాశం ఉన్నది. కాబట్టి ఈ పద్ధతివల్ల, ప్రజాస్వామిక సూత్రం ప్రకారం ప్రజలకు వారి ఇష్టం వచ్చినటువంటి ప్రతినిధులను ఎన్నుకొనే అవకాశం కలగడానికి వీలులేకుండా పోతున్నది. కనుక కేవలం పెత్తందార్లకు, దేశ్‌ముఖ్‌లకు ఈ అధికారమంతా కట్టపెట్టేందుకు మాత్రమే ఈ బిల్లును తీసుకు వచ్చినట్లు స్పష్టకుతున్నది. కనుక ఈ పద్ధతిని తీసివేసి రహస్య పద్ధతినే పెట్టాలని నేను మనవి చేస్తున్నాను. లేకపోతే, ఈ బిల్లు ప్రకారం గ్రామ పెత్తందార్లు ఈ అధికారమంత చేజిక్కించుకోనడమే అవుతుంది. తరువాత, ఈ గ్రామ పంచాయితీ కార్యక్రమం నడిపించేటప్పుడు, గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు పనిచేయాలని ఇందులో ఉన్నది. నిన్న ఒక గౌరవసభ్యులు చెప్తుతూ ప్రజలు

విధిగా పనిచేయాలని చెప్పారు. ఆ విధంగా మనం అన్నప్పుడు, గ్రామాలలోని పెద్దలు అంతా కట్టుపుచ్చుకొని బయటికి వారు తట్ట, పార, చీపురు కట్ట తీసుకొని గ్రామాన్ని బాగుచేయడానికి తయారవుతారా అంటే కారు. నిర్బంధంగా అందరు పనిచేయాలన్నప్పుడు, ఆ పద్ధతిలో పెద్దలంతా కట్టుపుచ్చుకొని బయటికి వస్తారు కాని నిజంగా పనిచేసేందుకు తట్ట, పార, తీసుకుని బయటికి వచ్చేది బీద ప్రజానీకమే. ఒకవేళ వాళ్ళు వ్యతిరేకించినట్లయితే, ఇదిగో ఈ చట్టం ప్రకారం మీరు వచ్చి తీరవలసిందే, అని వారిని నిర్బంధపెట్టడానికి అవకాశం ఉన్నది. అంటే, నిర్బంధంగా వారు వెట్టిచాకిరి చేయవలసి యుంటుంది. గతములో కూడా ఇదేవిధంగా ప్రజలను నిర్బంధించడం, ఆ తరువాత ప్రజలు తెలుసుకొని దానిని వ్యతిరేకించడం, ఆ విధంగా అది సన్నగిల్లడం జరిగింది. అటువంటప్పుడు మళ్ళీ ఆపద్ధతే రావడం, దానిని ప్రజలమీద రుద్దడం, అధికారమేమో పెద్దలకు అట్టి పెట్టడం, వారిక్రింద నిర్బంధంగా ప్రజలను పనిచేయించడం సమాత్రం సమంజసంగా లేదు. కనుక ఆ పద్ధతిని ఈ బిల్లునుండి తీసివేసి, ప్రజాస్వామ్య పద్ధతి ప్రకారంగానే నిర్ణయించేటట్లుగా చేయవలెను ఆ విధంగా చేయకపోతే, ప్రభుత్వము తమయొక్క అధికారము, ఈపద్ధతివల్ల అనగా రహస్య వోటింగు పద్ధతివల్ల, ఎక్కడ జారిపోతుందోననే ఆతురతచేత, భయముచేత ఈ విధముగా చేసిందని అనుకోవలసి యుంటుంది. ఈ బిల్లును, ప్రత్యేకంగా ఈ క్లాజును మేము వ్యతిరేకిస్తూ, దానిని సవరించాలని కోరుతూ, విరమిస్తున్నాను.

*శ్రీ మల్లెపూడి రాజేశ్వరరావు:— అధ్యక్షా, ప్రతిపక్షం తరఫున ఈ బిల్లుమీద చర్చ ప్రారంభిస్తూ ఉపనాయకులు ప్రప్రథమంగా చెప్పినటువంటి మాటలను ఈ ప్రతిపక్షము తరఫున చర్చను ముగిస్తూ మళ్ళీ జ్ఞాపకం చేయవలెనని అనుకొన్నాను. ఈ బిల్లు అంతా చదివిన తరువాత పంచాయితీ పరిపాలనలో ప్రభుత్వమే general powers అన్నీ తనక్రింద వుంచుకుని మిగతా సాధారణ పరిపాలన మాత్రం పంచాయితీలకు అప్పగించడానికి అనువుగా ఈ బిల్లు రూపొందించబడిందనిన్నీ, శాసనసభ strict గా scrutinise చేయడానికి అవకాశం లేనటువంటి rules క్రిందనే యికమీదట పంచాయితీ పరిపాలన నడపబడడానికి అనుగుణ్యంగా ఈ బిల్లును ప్రభుత్వం తయారుచేసిందని మాత్రం తప్పకుండా చెప్పవలసి యున్నది.

ఇతర విషయాలు చెప్పేముందు, ఇంకొక విషయం కూడా ప్రభుత్వ దృష్టికి తేవలసి యున్నది. ఇంతవరకు జరిగిన చర్చ అంతా గమనిస్తే, గత పంచాయితీ ఎన్నికలలో ఆయా పార్టీలు తమ అభ్యర్థులు గెలవడానికి వీలుగా ఎన్నోవిధాలుగా వార్డుల మార్పులను చేశారు అని చాలామంది చాలా అసంతృప్తి ప్రకటించారు. నేడు ప్రజాస్వామ్య వికేంద్రీకరణను అమలు పరచుటలో మనం ఒక continuous election process లో ఉన్నాము. పంచాయితీలకు elections, blocks కు elections, పరిషత్తుకు elections ఈ విధంగా మన పరిపాలనా వ్యవస్థ అంతా ఒక continuous election process లో ఉన్నది Democratic setup ఉన్నంతవరకు యీ election process తప్పదు. మన రాజ్యాంగ వ్యవస్థలో యీ

democracy పోయేటట్లు కనపడలేదు కనుక, అలాంటి పరిస్థితులలో మన స్థానిక సంస్థలను ఎన్నికలద్వారా నిర్మాణం చేయటంలో complaints లేకుండా చేయడం ఈ పంచాయితీ ఎన్నికలు సక్రమంగా జరుగుతున్నాయి అని అందరికి విశ్వాసాన్ని కలిగించడం ఎంతైనా అవసరము. పార్లమెంటు, శాసనసభల ఎన్నికల నిర్వాహణలో కేంద్రంలో Delimitation Commission ఉన్నది. ఆ విధంగానే మనం కూడ పంచాయితీ వార్డులను, బ్లాకులను delimit చేయడం కోసం ఒక statutory ని ఎందుకు ఏర్పరచకూడదు? అని అడుగుతున్నాను.

ఈ విషయాన్ని పునరాలోచించాలని, ఈ సూచనలను Select Committee ముందు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను Representations విషయంలోను rules విషయంలోను నేనేమి చెప్పదలచుకోలేదు. పంచాయితీలలో Scheduled Castes కు representation ఇచ్చే విషయంలో పాత పద్ధతినే ప్రభుత్వం వారు అవలంబించారు. ప్రభుత్వం వారు, లేక వారి powers delegate చేయబడినటువంటి తదితర అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు, seats reserve చేస్తారని బిల్లులో వుంది. ఇందుకు ప్రత్యామ్నాయంగా నేనొక సూచన చేస్తున్నాను. శాసన సభ్యులలో పార్లమెంటులో మెజార్టీలు తరగతులకు ఈ ప్రాతినిధ్యం యిచ్చేటప్పుడు ఒక నిర్ణీతమైన విధానం, లేక సూత్రం అవలంబింపబడుతుంది అది జనాభా ప్రాతిపదిక కాబట్టి అదే ప్రాతిపదిక ప్రకారం పంచాయితీలలో, సమితులలో, పరిషత్తులలో, మెజార్టీలు కులాలకు proportionate representation ఎందుకు యివ్వకూడదో ప్రభుత్వము పునరాలోచించాలి. ఈ పంచాయితీ బోర్డులకు, పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు, ఈ మూడింటి మధ్య Co-ordination ఉండాలని, ఇది మా సిద్ధాంతం అని ఆనాడు జిల్లా పరిషత్తు బిల్లు ప్రవేశ పెడుతూ మంత్రిగారు సెలవిచ్చారు. అయితే ఆ లక్ష్యాన్ని ఎంతవరకు యీ బిల్లులో సాధించగలిగినారు అని పరిశీలిస్తే అది శూన్యం, అని మాత్రం చెప్పక తప్పదు. ఉదాహరణకు, ప్రతి పంచాయితీకి ఒక Executive Officer ను నియమించాలన్నారు. కాని ఆ Executive Officer కు, ప్రసిడెంటుకు ఏమీ సంబంధం ఉన్నట్లు మాత్రం కన్పడడం లేదు One is independent of the other. Executive Officer కు నిర్దేశింపబడినటువంటి jurisdiction లో ఆయన తన ఇష్టంవచ్చినట్లు వ్యవహరించుకోవచ్చు ఆయన కనీసం ప్రసిడెంటు యొక్క administrative control క్రింద అయినా ఉండాలనే provision కూడ ఈ బిల్లులో లేదు. కాని పంచాయితీ సమితిలో B.D.O., సమితి ప్రెసిడెంటు యొక్క administrative control క్రింద ఉంటాడని సమితుల చట్టంలో వుంది ప్రతి పంచాయితీ నిర్వాహణలో కొన్ని emergency cases arise అవుతూ వుంటవి. అటువంటి అత్యవసర పరిస్థితులలో పంచాయితీ ఏరియాలో, Executive Officer తానే పనులను execute చేసి తరువాత పంచాయితీ ఆమోదానికి పెట్టాలని యీ బిల్లులో చెప్పారు. కాని పంచాయితీ సమితులలో ప్రెసిడెంటు emergency cases లో, works ను

execute చేసి పంచాయితీ సమితికి తెలియపరచాలని సమితులచట్టంలో వుంది. మళ్లీ జిల్లా పరిషత్తుల విషయం చూచినప్పుడు emergency works ను కలెక్టరే executive చేయవచ్చునని, వాటికి జిల్లా పరిషత్తు approval అక్కరలేదు అని, వాటిని పరిషత్తులకు 'for information' కొరకు మాత్రమే పంపితే చాలునని, వాటిని గవర్నమెంటుకే తెలియపర్చాలని సమితుల పరిషత్తుల చట్టంలో వుంది. కాబట్టి ఎన్నుకోబడిన అధ్యక్షునికి ప్రభుత్వముచే నియమింపబడిన అధికారికి మధ్య వుండవలసిన సంబంధ బాంధవ్యాలు యీ మూడు రకాలైన సంస్థలలోను ఒకే రకంగా maintain చేయకపోవుటకుగల కారణాలు ఏమిటో మళ్ళీ ప్రభుత్వము పునరాలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ బిల్లు ప్రకారం పంచాయితీకి కొంత staff ను నియమిస్తున్నారు. కాని ఆ విషయంలో పంచాయితీకిగాని ప్రెసిడెంటుకుగాని ఏవిధమైన అధికారము ఇవ్వలేదు అదేవిధంగా ఉద్యోగస్థులను appoint చేసేటప్పుడు కూడ ఇన్స్పెక్టర్ గాని, లేక గవర్నమెంట్ గాని, వారు ఎవరు ఉండాలని భావిస్తారో వారిని నియమించవచ్చును. పంచాయితీలు వారికి జీతాలు యివ్వడం తప్ప, వారిని appoint చేసేటప్పుడు కనీసం వాటి అవసరాలు ఏమిటో తెలుసుకునేందుకైనా పంచాయితీలను సంప్రదించే అవకాశమైనా ఈ బిల్లులో కల్పించకపోవడం చాల విచిత్రముగా ఉన్నది.

Village officers ఉన్నారు ఇదివరకు చట్టంలో పంచాయితీ వ్యవహారాలకు సంబంధించినంతవరకు ఏఏ information తమకు అవసరమని పంచాయితీలు భావిస్తారో ఆ information ను గ్రామోద్యోగులనుంచి తెప్పించుకునే అధికారము పంచాయితీలకు యివ్వబడింది ఇప్పుడు కూడ అటువంటి అధికారాన్నే పంచాయితీలకు యిస్తున్నామని చెప్పుతున్నప్పటికి, బిల్లులో మాత్రం "They can call for information only in respect of such categories which may be prescribed-" అని వున్నది. పంచాయితీలు ఏఏ సందర్భాలలో గ్రామాధికారులనుండి information ను తెప్పించుకోవాలి అనే విషయాన్ని కూడ ప్రభుత్వమే నిర్ణయించవలసిన అవసరమేమో నాకు తెలియుటలేదు. పంచాయితీ అడ్మినిస్ట్రేషన్ కు కావలసిన information నే గ్రామాధికారులనుండి పంచాయితీలు తెప్పించుకొంటవి తప్ప, వారి యావత్తు రికార్డు యివ్వమని పంచాయితీలు అడగవు. ఈ విధంగా చిన్న చిన్న అధికారాలను కూడా ప్రభుత్వం తమ చేతిలో ఎందుకు పెట్టుకోవలసి వచ్చినదో నాకు అర్థము కావడం లేదు.

ఇంకొక కొత్త విషయం. ప్రెసిడెంటు, వైస్ ప్రెసిడెంట్, పంచాయితీ తరఫున executive head గా పవర్సు discharge చేస్తున్నారు కాబట్టి, ఎప్పుడైనా వారు తమ powersను misuse చేస్తే వారిని తొలగించడానికి అధికారం పెట్టుకొన్నారు. దానికి అభ్యంతరం లేదు. కాని సాధారణ సభ్యుని కూడ తొలగించుటకు

కూడ ప్రభుత్వానికి ఎందుకు అధికారము కావలసి వచ్చినదో అర్థం కావడం లేదు. పంచాయితీ పరిపాలనలో సభ్యులు తమ individual capacity లో ఏరకంగా బాధ్యులో తెలియుటలేదు ఈ విషయం యింతకుముందే ప్రభుత్వానికి జ్ఞాపకం ఉన్నట్లయితే పంచాయితీ సమితుల, జిల్లాపరిషత్తుల మెంబర్సును కూడా తొలగించే అధికారాన్ని సమితుల చట్టంలో వుంచుకునేవారు. (నవ్వు)

No-confidence motion ద్వారా ప్రెసిడెంటును తీసివేసే అవకాశాన్ని యీ బిల్లులో కలిగించారు చాల సంతోషము. తాము ఎన్నుకొన్న అధ్యక్షుని తామే తొలగించుకునే అధికారాన్ని ఎన్నికయిన యితర సభ్యులకు కల్పించడం మంచి విషయమే, కాని no confidence motion, ⅔ majority తో ఆమోదింపబడా లని బిల్లు సూచిస్తోంది. పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తుల అధ్యక్షులను తొల గించే విషయంలో ఒక uniform సిద్ధాంతాన్ని follow అయినాము. అదే సూత్రం ప్రకారం అనగా ప్రభుత్వం చెప్పే coordination సిద్ధాంతం ప్రకారం పంచాయితీ అధ్యక్షులను కూడా 2/3 మెజారిటీతో కాకుండా 3/5 majority తో తొలగించవచ్చు అని పెట్టితే సరిపోతుందనుకొంటున్నాను. ఒక పంచాయితీలో 8 మంది సభ్యులు వుంటే ఆ 8 మందిలో 2/3 అంటే ఆరుగురు ఆ తీర్మానాన్ని ఆమో దించాలన్నమాట ప్రెసిడెంటుకు ఇంకో యిద్దరు మెంబర్సు support ఉంటే అయ నను ఎప్పుడూ తొలగించుటకు వీలుండదన్నమాట అటువంటప్పుడు యీ no-confi-dence provision వల్ల ప్రయోజనం ఉండదు. ఒక అధ్యక్షుడు కనీసం ఒక సభ్యుని సంపాదించుకుంటే కోఆప్టెడ్ మెంబరు ఎలాగూ తన స్వంతమనిషే గనుక, తనమీద no-confidence motion రావడానికే వీలులేదన్నమాట. ఏ ఉద్దేశంతో యీ no-confidence provision ను పెడుతున్నామో ఆ ఉద్దేశం మాత్రం నెరవేరదు. అందువల్ల 2/3 ను 3/5 కు తగ్గించుటకు తిరిగి ఆలోచించవలెనని మనవి చేస్తున్నాను.

ప్రభుత్వం పంచాయితీలను dissolution గాని, supersession గాని రెండు సంవత్సరముల వరకు చేయవచ్చును అని బిల్లులో వుంది ఇంత పీరియడ్ ఎందుకు పెట్టుకోవలసివస్తుందో నాకు అర్థము కావడం లేదు. మన కాన్‌స్టిట్యూషన్ ప్రకారం అసెంబ్లీని గాని, పార్లమెంటును గాని రద్దు చేసినప్పుడు President's proclamation ఒక సంవత్సరం కంటె ఎక్కువ ఉండదు. కాని పంచాయితీలను రెండు సంవత్సరముల వరకు dissolution లేక supersession లో వుంచడం న్యాయంకాదు అంటే ఒక పీరియడ్ అంతా పంచాయితీలను గవర్నమెంటే పరిపాలించే అవకాశం కల్పించబడింది. ఈ వ్యవధిని ఆరు నెలలకు గాని లేక ఒక సంవత్సరమునకు గాని మించకుండ పరిమితం చేస్తే బాగుంటుంది. Dissolu-tion, supersession అయిన పంచాయితీకి special officer ను appoint చేసే అధికారమును ప్రభుత్వం పెట్టుకొన్నారు. కాని, పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తుల చట్టం ప్రకారం dissolve అయిన పంచాయితీ గాని, supersede

అయిన పంచాయితీగాని ఉంటే అట్టి పంచాయితీ అధికారాలన్నీ పంచాయితీ సమితులకే సంక్రమింపచేయబడినవి. అలాంటప్పుడు dissolve గాని upersede గాని అయిన పంచాయితీలకు స్పెషల్ ఆఫీసరు యొక్క అవసరం ఉంటుందో, లేదో, తిరిగి ఆలోచించమని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంటిపన్ను, వృత్తిపన్ను విధించేటప్పుడు కొంత పరిమితికిలోబడి పంచాయితీ వేసుకొనే అధికారము ఇదివరకు చట్టంలో ఉన్నది. ఇప్పుడు ఆవిధమైన పన్నులు విధించుటకు ప్రభుత్వము యొక్క నోటిఫికేషన్ గాని, ఆర్డర్సుగాని, ఉంటే తప్ప వీలులేదని, అన్నారు. ఇప్పుడు యీ మార్పు ఎందుకు అవసరమైనదో తెలియడంలేదు. ఈ విషయం కూడ తిరిగి ఆలోచించమని కోరుతున్నాను.

ఈ బిల్లులో ఇంకొక విచిత్రం ఏమంటే, Executive Officer ఇన్స్పెక్షన్ కోసం అనీ, enquiry కోసం అనీ, ముందు నోటిసు లేకుండానే ఎవరి ఇంటిలోనైనా ప్రవేశించవచ్చునట. ఈ పద్ధతి క్రిమినల్ ప్రొసీజరు కోడులో గాని, సివిల్ ప్రొసీజరు కోడ్ లో గాని లేదు. సేల్సు టాక్సు చట్టములో కూడ లేదు నోటీసు కూడ లేకుండ forcible గా వెళ్ళడం చాల అసభ్యమైన విషయం. ఈ విధంగా ప్రవేశించినపుడు 'damages' కొరకు suit కూడా వేయడానికి వీలులేకుండ చేశారు. ఇది అసభ్యంగా, అసందర్భంగ ఉన్నది, సెలెక్టు కమిటీవారు యీ విషయాన్ని జాగ్రత్తగా ఆలోచిస్తారని భావిస్తున్నాను.

Preparation of electoral rolls సందర్భాలలో గాని process of election లో గాని temporary or permanent injunction యిచ్చుటకు కోర్టువారికి jurisdiction లేకుండా చేశారు. అయితే యీ సూత్రాన్ని తమకు కూడా voluntary గా వర్తింప జేసుకొంటారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ మధ్య సంఘటనలు చూస్తే పంచాయితీ ఎన్నికలలో cooption ను postpone చేయడం ప్రెసిడెంటు ఎన్నిక postpone చేయడం ఎన్నో సందర్భాలల్లో జరిగినవి. అందుచేతనే ప్రభుత్వం కూడ కోర్టుల అధికారాలను తీసివేసేముందు, తాము voluntary గా ఆ సూత్రాన్ని వర్తింప చేసుకొంటారా అని మళ్ళీ అడుగుతున్నాను. పంచాయితీ పరిపాలనలో conciliation Board ను ప్రవేశపెట్టడం ముదావహమైన సంగతి. కాని పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ Conciliation Boardకు తప్పకుండా ప్రెసిడెంటు కావాలని ఉన్నది. ఆవిధంగా ప్రెసిడెంటుగా ఉండటానికి తిరస్కరిస్తే ఆయన వైస్ ప్రెసిడెంటుగా ఉండటానికి వీలులేదన్నారు. ఒకసారి వైస్ ప్రెసిడెంటుగా ఎన్నికయినప్పుడు కన్సిలియేషన్ బోర్డుకు ప్రెసిడెంటుగా ఉండటానికి శక్తిలేకనో, judicial junction చేయలేకనో తిరస్కరిస్తే అసలు పంచాయితీ వైస్ ప్రెసిడెంటుగా ఉండటానికి వీలులేదనడం సమంజసంగా కనపడుటలేదు. పదిమంది సభ్యులుగల ఈ Board proceedings రహస్యంగా జరగాలన్నారు. పంచాయితీ బోర్డు ప్రొసీ

డింగ్సు అన్ని పబ్లిక్‌గా జరుగుతున్నాయి. పబ్లిక్‌గా వ్యవహారాలు జరుగుతూ వుంటే అందరి సమక్షంలో ఎవరు గాని అబద్ధాలాడటానికి వెరుస్తారు అని అసలు ఉద్దేశం. పంచాయితీ బోర్డులే బహిరంగంగా వ్యవహరించాలన్నప్పుడు న్యాయంకోసం ఉద్దేశింపబడిన కన్సీలియేషన్ బోర్డులు రహస్యంగా వ్యవహరించవలసిన అవసరం కనపడుటలేదు అందువల్ల ఈ బోర్డులకు గ్రామ ప్రజలు కూడా హాజరు కావడానికి వీలుగా క్లాజును సవరించాలని సెలెక్టు కమిటీ వారికి సూచిస్తున్నాను. Evidence ను record చేయడానికి statutory గా prohibit చేశారు. ఎవరైనా కావాలని రికార్డు చేయించుకుంటే prohibit చేయవలసిన అవసరం కనబడుటలేదు. అందువల్ల నష్టము కన్పించదు.

ఈ బిల్లులో న్యాయ పంచాయితీల స్థాపనగురించి విపులంగా చెప్పబడింది. ఈ క్రొత్త పేరుతో అయిదారు ఊళ్ళకు కలిపి ఒక న్యాయపంచాయితీ పెట్టడమే కన్పిస్తుంది గాని, ఇదివరకు పంచాయితీ బోర్డుకు ఉన్న పవర్సుకు, వీటికి ఉద్దేశించిన పవర్సుకు భేదము మాత్రం తెలియుటలేదు. తరువాత మంత్రిగారి సమాధానములో ఏమైనా చెబుతారేమో విశాలి Jurisdiction పెరగలేదు. ఇదివరకు వున్న రూ. 100 జూరిస్‌డిక్షనే ఇప్పుడు కూడా ఉన్నది ఇదివరకు with the consent of the parties? అయితే రు 200 ల వరకు జూరిస్‌డిక్షన్ అయితే ఇప్పుడు కూడా అదే వున్నది క్రిమినల్ ప్రొసీడింగ్సుకు సంబంధించినంత వరకు దొంగతనమునకు రూ. 10 ల వరకు జరిమాన విధించవచ్చును. ఇప్పుడు కూడా అలాగే ఉన్నది. గవర్న మెంటు పర్మిట్ చేస్తే రూ. 20 ల వరకు జరిమాన వేయవచ్చును అన్నారు. Other offences కు రూ. 15 అన్నారు. ఇప్పుడు jurisdiction పెరగలేదు. ఈ న్యాయస్థానాల స్థాపన litigants కు సౌకర్యము కలుగజేయటమే అయితే ఈ న్యాయస్థానాల jurisdiction ను పెంచాలి. అవసరమయితే యింకా పీటిని కట్టుబాట్లతో నడుపుటకు ప్రయత్నం చేయవచ్చును. ఇందులో ప్లీడర్సు appear కావడానికి వీలులేదు అన్నారు. ప్లీడర్సు వచ్చినట్లయితే వారు questions of lawఅనే పేరుతోనో మరొకవిధంగానో లిటిగేషన్ పెంచుతారని, ఆ విధంగా, జరిగితే, లిటిగెంట్లకు ఎక్కువ ప్రయాస, వ్యయం అవుతుందనే ఉద్దేశంతో ప్లీడర్లను allow చేయకూడదని భావించియుండవచ్చును. సంతోషమే. కాని ఆ party యొక్క friend గాని, relation గాని appear కావచ్చునని బిల్లులో ఉద్దేశింపబడింది. ఉదాహరణకు నేను advocateను. నేను ఒక పార్టీకి స్నేహితుడననో, బంధువుడననో అని ఒక caseలో appear అవుతాను. అటువంటప్పుడు ఆ విధంగా నేను గాని మరో ప్లీడరు గాని నల్లకోటు లేకుండా వకాల్తా లేకుండా ఒక పార్టీ తరఫున appear కావడానికి ఎలా వీలు లేదో తెలపాలని కోరుతున్నాను.

ఇంకొక విచిత్ర విషయం: కన్సీలియేషన్ బోర్డు చేసిన సెటిల్ మెంట్ డిక్రీ క్రింద భావించాలని అది మామూలు సివిలుకోర్టు వలెనే అములు జరపబడాలని

బిల్లులో వున్నది, "That will be executed as any ordinary decree of a competent court అని వున్నది. కాని న్యాయ పంచాయితీ యిచ్చిన డిక్రి అయితే మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన విధంగా అమలు జరపబడాలని వున్నది. " It shall be executed in the manner prescribed " అన్నారు. మధ్యవర్తిత్వం కోసం ఏర్పాటు కానున్న conciliation board ల తీర్పులు సివిలు కోర్టుల డిక్రీలవలె అమలు జరపబడాలని అంటూ, అసలు న్యాయ పంచాయితీల తీర్పులు మాత్రం ప్రభుత్వం చెప్పినట్లు అమలు జరపబడాలనడంలో ప్రభుత్వానికేమైన ఉద్దేశం ఉన్నదా? అదేమో, ప్రభుత్వం తెలియపర్చడం ఎంతైనా అవసరం. ప్రభుత్వం వారు తిరిగి యీ విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను.

న్యాయ పంచాయితీలలో వాటి జూరిష్ డిక్షన్‌లో వున్న గ్రామ పంచాయితీల ప్రెసిడెంట్లు ex-officio members అవుతారని అన్నారు. న్యాయ పంచాయితీ ప్రెసిడెంటును మాత్రం మిగతా సభ్యులు ఎన్నుకొంటారని బిల్లులో వున్నది. కాని ఆయనను కలెక్టరు remove చేయవచ్చునని బిల్లులో వున్నది. ఇది సబబుగా లేదు ప్రెసిడెంటును remove చేసే అవకాశం ఆయనను ఎన్నుకున్న సభ్యులకే యిస్తేనే బాగుంటుందని భావిస్తున్నాను.

పంచాయితీలు సక్రమంగా పరిపాలన చేయలేకపోవటానికి కారణం, వాటికి రెవిన్యూ సరిగా లేకపోవటమేనని చెబుతూ వచ్చారు. మద్రాసు చట్టములో సెక్షన్ 74లో ఒక ప్రొవిజన్ ఉన్నది. కొంత పర్సెంటేజ్ ఆఫ్ లాండు రెవెన్యూ, పంచాయితీలకు ఇవ్వటానికి అందులో ఒక ప్రొవిజన్ క్రియేట్ చేసుకొన్నారు పంచాయితీలకు ఆవిధంగా రెవిన్యూలో కొంత భాగం ఇచ్చినా, ఇవ్వకపోయినా, ఆవిధంగా మాత్రం ప్రొవిజన్ క్రియేట్ చేసుకొన్నారు. కాని ఇప్పుడు తీసుకు వచ్చిన బిల్లులో ఆ ప్రొవిజన్ తీసివేశారు లోకల్ సెస్సులో కొంత భాగము ఇస్తామంటున్నారే తప్ప లాండ్ రెవిన్యూలో కొంత భాగము పంచాయితీలకు ఇవ్వటానికి యీ బిల్లులో ప్రొవిజన్ కల్పించబడలేదు. ఇదివరకు పంచాయితీ యూనియన్స్ దీనినిగురించి ఎన్నో తీర్మానాలు చేసి ఉన్నారు. అయినప్పుడు ఆ ప్రొవిజన్ యీ బిల్లులో తీసివేయటానికి కారణం ఏమిటో తెలియదు. ప్రభుత్వానికి తెలియకుండా, అది ఒమిట్ చేయటం జరిగిందో, లేక, ప్రభుత్వ ఉద్దేశం అదేనో నాకు అర్థం కావటంలేదు కాబట్టి లాండ్ రెవిన్యూలో కొంత పర్సెంటేజ్ పంచాయితీలకు ఇవ్వాలనే ప్రొవిజన్‌ను కూడా యీ బిల్లులో ఇన్‌కార్పొరేట్ చేయాలని కోరుతున్నాను.

మనము అధికారవికేంద్రీకరణ సిద్ధాంతాన్ని ఒప్పుకొన్ని, అన్ని పవర్స్ పంచాయితీలకు, పంచాయితీసమితులకు, జిల్లా పరిషత్‌లకు ఇస్తున్నాము. ఇట్టి పరిస్థితిలో, లాండ్ రెవిన్యూ కలెక్ట్ చేసే అధికారంకూడ యీ పంచాయితీలకు ఇవ్వట్లానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచించకూడదని నేను అడుగుతున్నాను. నేను 1955వ సంవత్సరం నుండి ఈ విషయాన్ని చెబుతూ ఉన్నాను. ఇప్పుడు యీ

లాండ్ రెవిన్యూలో కలెక్షన్ చార్జీలు 44 పర్సెంట్ వరకు ఉన్నవి. ఇప్పుడు పంచాయితీలకు అన్ని ఫంక్షన్స్ ఇస్తున్నారు. వాటితోపాటు యీ లాండ్ రెవిన్యూ కలక్షన్ వ్యవహారం కూడ వారికి ఇస్తే, ఓ 24 పర్సెంట్ కలెక్షన్ చార్జెస్ క్రింద వారికి ఇస్తే, ఇంకో 20 పర్సెంటు ప్రభుత్వానికి అదనంగా మిగులుతాయి. కాబట్టి రెవిన్యూ కలక్షన్స్ బాధ్యత పంచాయితీలకు ఇవ్వాలి. అంతేగాకుండా, ఈ విలేజెస్ అన్నింటిని గ్రూప్స్ క్రింద మనం చేసి, ఒక్కొక్క గ్రూపుకు ఒక్కొక్క కరణాన్ని వేసుకొంటే మంచిది. ఎక్కువ జీతాలు ఇచ్చికూడ వారిని వేసుకోవటానికి వీలుగా ఉంటుంది. ఆవిధంగా చేస్తే, పంచాయితీలు తమ రెవిన్యూను ఇంప్రూవ్ చేసుకోటానికి వీలుగా ఉంటుంది ఈ సూచనలను దృష్టిలో పెట్టుకొని, సెలక్టు కమిటీవారు, ప్రభుత్వమువారు ఆలోచిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*మిస్టర్ స్పీకర్* :—మీకు తిరిగి ఒక సంగతి జ్ఞాపకం చేస్తున్నాను.

మనము నెమ్మదిగా తెలుగుభాషలో వ్యవహారమంతా జరుపుకోవాలి. ఇంగ్లీషుభాషలో వ్యవహారము జరపటము అస్వాభావికమైనది. మనం చెప్పే డెమాక్రసీకి అది వ్యతిరేకమని మనం అనుకొంటూ ఉన్నాము విధిలేక ఇంగ్లీషులో వ్యవహారము జరుపు కొంటున్నాము కాబట్టి ప్రతి బిల్లుకు తెలుగు కాపీ ఇవ్వటంలో డిపార్టుమెంట్స్ అశ్రద్ధ చేయకూడదు. According to Rule 103-A of the Assembly Rules, 'The Telugu copies thereof shall be supplied to all the members and Urdu and Hindi copies shall also be supplied to the members who want them, at least three days before the first reading of the Bill in the Assembly unless the Speaker otherwise directs." Therefore, I warn the departments thot they should take care of this clause because I am not going to give any latitude in this matter.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు* :—On a point of order. Sir. మన అసెంబ్లీకి డిపార్ట్ మెంట్స్ మీద ఏమి హక్కు ఉన్నదో మాకు తెలియటం లేదు మనకు ఏమి హక్కు ఉన్నదో మన రూల్సులో ఎక్కడా కనబడటంలేదు

*మిస్టర్ స్పీకర్* :—శాసనసభకు ప్రభుత్వము, మంత్రులు బాధ్యులు. మంత్రులు బాధ్యత వహించవలసినప్పుడు, వారి తాబేదార్లయిన ప్రభుత్వోద్యోగులు కూడ శాసనసభ కార్యక్రమాలపట్ల బాధ్యతతో వ్యవహరించాలి. ఇది జ్ఞాపకం పెట్టుకోండి. మనయొక్క హక్కులను వదలుకోకండి. అందువల్ల నేను మంత్రులద్వారానే డిపార్టుమెంట్స్ వారికి చెబుతున్నాను. We have control over the whole administration. Government officers are responsible to us through the Ministers.

*శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, తమరు ఇప్పుడు బిల్సు తెలుగువర్షన్ సప్లయిచేయటం గురించి చెప్పిన విషయాలతో అందరము ఏకీభవిస్తున్నాము. బిల్సు తెలుగులో కూడ ఇవ్వాలనే దానిని అందరము ఒప్పుకొంటున్నాము మేము యీ బిల్లును తెలుగులో పబ్లిష్ చేయుమని గవర్నమెంట్ ప్రెస్‌కు చెప్పి మూడు మాసాలైనది మేముకూడ తొందరపడుతున్నాము. మా ఆఫీసర్సను పంపిస్తున్నాము. మా సూపరింటెండెంట్సను అక్కడ పెట్టాము. ఇప్పుడు వచ్చిన ఇన్‌ఫర్మేషన్‌బట్టి, 17 వ తారీఖున ఇస్తామని వారు చెప్పారు. ఆలస్యము చేయాలని మా ఉద్దేశ్యము కాదు ఇది గవర్నమెంట్ ప్రెస్‌లో ఉన్నటువంటి ఇబ్బంది అని మనవిచేస్తున్నాను.

ఇప్పుడు ఈ పంచాయితీ బిల్లుపై 26 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. మొత్తము మీద అందరూ యీ బిల్లును ఆహ్వానిస్తూ మాట్లాడారు. ఇది చాలా మంచి బిల్లు అని చెప్పారు చాలా సంతోషము. గౌరవసభ్యులు కొన్ని సూచనలు చేశారు కొన్ని విమర్శలుకూడ చేశారు ఇప్పుడు నేను ప్రతి చిన్న విషయానికి సమాధానం చెప్పలేను. సమాధానం చెప్పటం సాధ్యంకాదుకూడా. కొన్ని ముఖ్యమైన విషయాలపైన, కొందరు విమర్శించిన విషయాలపైన నేను సమాధానము చెబుతాను.

ఆయా సెక్షన్స్‌లో ఏమి ఉండాలనేది జాయింట్ సెలక్ట్ కమిటీవారు దీర్ఘంగా చర్చిస్తారు. జాయింట్ సెలక్ట్ కమిటీవారి రిపోర్టు ఇక్కడకు రావటం, తిరిగి ఇచ్చట క్లాజు బైక్లాజు చర్చ జరగటం ఉంటుంది కాబట్టి, నేను ముఖ్యమైన విషయాలను గురించి మాత్రమే మనవి చేస్తాను.

గ్రామసభ గురించి చాలామంది గౌరవ సభ్యులు చెప్పారు. ఇది హైదరాబాదు చట్టంలో ఉన్నటువంటి ప్రొవిజన్ ఇది ఒక విధంగా చాలా మంచి ప్రొవిజన్ అని నా అభిప్రాయము. పంచాయితీ పరిపాలన చేసే బాధ్యత, హక్కు కేవలం పంచాయితీ ప్రెసిడెంట్, మెంబర్సుపైననే పెడితే చాలదు. ఆ గ్రామ పంచాయితీ పరిపాలన ఎడల గ్రామస్థులందరూ శ్రద్ధ తీసుకోటానికి వీలుగా గ్రామస్థులందరిని ఆరు నెలలకో సంవత్సరానికో ఒకసారి సమావేశపరచి ఆ గ్రామ పరిస్థితులను తెలియజేయటము అవసరమనే, ఉద్దేశంతో గ్రామసభను ఏర్పాటు చేయాలనే భావము ఉన్నది. దానిని గురించి సెలక్ట్ కమిటీ వారు ఎక్కువగా ఆలోచించవచ్చును. గ్రామస్థులందరూ బడ్జెటు చర్చించుట సాధ్యముకాదు. కాని "మన బడ్జెటు ఎంత ఉన్నది., మనకు ఎంత డబ్బు వస్తున్నది. మన పంచాయితీ పరిపాలన ఎలా జరుగుతోంది" మొదలైన విషయాలు గ్రామస్థులు తెలుసుకొని పంచాయితీ ఎడ్మినిస్ట్రేషన్‌లో ఎక్కువ శ్రద్ధ చూపించేలాగు చేయటం అవసరమనే భావము ఉన్నది అది సెలక్ట్‌కమిటీవారు ఆలోచించవచ్చును. ఈ మధ్య ఇక్కడ లోకల్ ఎడ్మినిస్ట్రేషన్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్ జరిగినపుడు యీ విషయము చర్చకు

వచ్చింది. ఈ గ్రామ సభ అన్నది "పార్లమెంట్ ఆఫ్ ది విలేజ్" గా ఉంటుందని, పంచాయితీ ప్రెసిడెంట్, మెంబర్సు, ఎగ్జిక్యూటివ్ బాడీగా ఉంటారనే భావంలో చర్చ జరిగింది. దానిని స్థూలంగా అంగీకరించి, గ్రామసభ పెట్టాలని అనుకొంటూ ఉన్నాము. బడ్జట్ పాస్ చేయటం గ్రామస్థులందరితో అయ్యేది కాదు. వారిలో పంచాయితీ పరిపాలన ఎడల శ్రద్ధగలగటానికి, పంచాయితీ పరిపాలనలో ఏమేమి మంచి పనులు జరుగుతున్నవో వారు తెలుసుకోటానికి యీ గ్రామ సభలను ఏర్పాటు చేయాలనే అభిప్రాయము ఉన్నది. దానిని గురించి సెలక్టుకమిటీలో చర్చించుకొని ఆలోచించవచ్చును. చాలా మంది గౌరవసభ్యులు (అన్ని పక్షాలకు చెందినవారు) పంచాయితీ ఎన్నికలు సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిన జరగాలని చెప్పారు. ఇది ఒక ముఖ్యమైన అంశము. థియరీప్రకారం ఆలోచిస్తే, సీక్రెట్ బ్యాలెట్ పద్ధతి మంచిదే కావచ్చును. కాని, సీక్రెట్ బేలట్ లేనందు వల్ల కొన్ని నష్టాలు వస్తున్నాయంటే, సీక్రెట్ బేలట్ ఉన్నా కొన్ని నష్టాలు రావచ్చును. సాధారణంగా గ్రామాలలో ఏ గ్రూపు వారు ఆ గ్రూపు వారికి, ఏ కమ్యూనిటీ వారు ఆ కమ్యూనిటీ వారికి వోట్ చేస్తూఉంటారు. ఇది ఎవరికీ తెలియని విషయముకాదు. ఇప్పుడు మన రాష్ట్రములో ఉన్నటువంటి పంచాయితీ లన్నింటికి ఎన్నికలు జరిగిపోయాయి. పదిహేను వేల పంచాయితీలకు ఎన్నికలు జరిగిపోయాయి. ఇప్పుడు ఎన్నికైనవారి టరమ్ 5 సంవత్సరములు ఇప్పుడు ఎన్నికలు జరిగిపోయిన పంచాయితీలకు కూడ అది వర్తిస్తుంది. అంటే, 1965 వరకు యీ పంచాయితీలకు ఎన్నికలు లేవు అన్నమాట 1965 వ సంవత్సరములో వచ్చే ఎలక్షన్స్‌కు సీక్రెట్ బెలెట్ ఉండాలా, లేదా అన్నది ఇప్పుడు ఆలోచించటం అంత అవసరము కాదనుకొంటాను. అయినప్పటికీ, దానిని గురించి సెలక్టుకమిటీలో చర్చించుకోవచ్చును. కావాలనుకొంటే, రూల్సులో పెట్టుకోవచ్చును. కొన్ని రాష్ట్రాలలో సీక్రేట్ బేలట్ పద్ధతి ఉన్నదని, మైసూరు రాష్ట్రములో కొంత జనాభాకు మించి ఉన్న జనాభాగల గ్రామాలకు సీక్రెట్ బేలట్ పద్ధతి ఉన్నదని వావిలాల గోపాలకృష్ణయ్యగారు చదివి వినిపించారు. అదంతా మనము జాయింట్ సెలక్టుకమిటీలో ఆలోచించవచ్చును.

ఇప్పుడున్న చట్టం ప్రకారంకూడ secret ballot ఉంటుంది. 5 వేల పైచిల్లీర జనాభా ఉన్నవాటికి secret ballot యిదివరకు ఉన్నది. ఇప్పుడూ ఉంటుంది. తగాదాలు ఉన్నచోట యిదివరకు secret ballot ఉన్నది. ఇప్పుడూ ఉంటుంది. Hyderabad Act లో ఉన్న secret ballot పద్ధతి చెడ్డది అని నేను అనడం లేదు. ఇంకా 5 సంవత్సరాలకుగదా elections జరిగేది. ఈలోపల select committee లో ఆలోచిద్దాము. Rules లో ఎక్కడ పెట్టాలో ఆలోచిద్దాము. అటుపక్షం వారు అయితేనేమి మా పక్షంవారు అయితేనేమి అంతా secret ballot పద్ధతి పెడితే మంచిదేమోననే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. Secret ballot కు భయపడుతున్నవారు ఎవరూ లేరనే విషయాన్ని ఖచ్చితంగా తెలుసుకోవాలి. ప్రజాస్వామికంలో ప్రజల దగ్గరకు వెళ్ళడానికి భయపడే వ్యక్తులకుగాని, పార్టీలవారికిగాని

స్థానం లేదు దానికి కోట్లు ఖర్చు అవుతుంది. మళ్ళీ ఆ డబ్బు అంతా పంచాయితీల దగ్గరనుండే వసూలు చేయవలసి వస్తుంది కనుక ఈ రూపాయలు తీసుకుపోయి elections లో పోసేదానికంటె ఈ రూపాయలు వాళ్ళకే యిస్తే అనేక కార్యక్రమాలు చేసుకుంటారు గదా అనే ఉద్దేశ్యం తప్ప మరేమిలేదు. ప్రజాస్వామికంలో ఇటువంటి ఖర్చులు సహజం, ఉండక తప్పవు నిజమే కాని ప్రజాస్వామికం అన్నంత మాత్రాన ప్రతిదానికి డబ్బు వృధాచేయడం అంత న్యాయం కాదు ఏమైనప్పటికి ఒక general opinion ఉన్నది గనుక దానిని మనం దీర్ఘంగా ఆలోచించవలసి ఉన్నది.

Reservation for Women కావాలి అన్నారు Constitution ప్రకారం reservation పెట్టడానికి ఆస్కారం ఉన్నదని నేను అనుకోను. ఒక్క scheduled castes కు తప్పితే Women కు యిన్ని స్థానాలు ఉండాలి అని చెప్పడానికి అవకాశం లేదని నేను అనుకుంటున్నాను. అది unconstitutional ఆంధ్ర ప్రాంతానికి సంబంధించినంతవరకు co-option పద్ధతిని పెట్టుకున్నాం. Hyderabad Act లో అది లేదు ఈ Act అమలులోకి వస్తే తెలంగాణా ప్రాంతాలలోని పంచాయితీలలో కూడ ఏక్‌దమ్‌న 4,500 మంది స్త్రీలు ప్రతి పంచాయితీకి ఒకరు చొప్పున సభ్యులు అవుతారు. గ్రామాలలో ఉండే స్త్రీలు ఉత్సాహపడి ముందుకు వచ్చి పనిచేస్తామనుకొన్నవాళ్ళకు ఈ new Act వల్ల అవకాశం ఏర్పడుతుంది

Direct elections to Panchayat President ఇదివరకు ఉండేవి. ఆ పద్ధతే బాగుంది అనే అభిప్రాయం కొందరు వెలిబుచ్చారు 1950 లో Madras లో చేసిన చట్టంలో అలా ఉన్నది. దానివల్ల చాలా యిబ్బందులు వచ్చాయి. ప్రెసిడెంటు ఒక వర్గంవాడు, సభ్యులు వేరొక వర్గంవారు అయినచోట్ల ప్రొద్దున లేచిన దగ్గరనుంచీ తగాదాలే. సభ్యులకు ఆయనకు సంబంధం ఉండేది కాదు. President గారిది ఒకదారి, సభ్యులది ఇంకొక దారి అయితే కార్యక్రమాలు ఎలా జరుగుతాయి? ప్రెసిడెంటు ఎన్నుకోబడినవాడు అయినప్పటికీ అన్ని కార్యక్రమాలు పంచాయితీ మెంబర్లు అంతా చర్చించుకోవాలి, అందరు ఒప్పుకోవాలి. వారు తీర్మానాలు pass చేస్తేనేగాని ఆచరణలోనికి రావు నేను ప్రజలందరివల్ల ఎన్నికైనాను కాబట్టి నా యిష్టంవచ్చినట్లు నేను చేస్తాను అని President, మేమూ ప్రజలచేత ఎన్నికైనవాళ్ళమే, మా యిష్టం వచ్చినట్లు మేము చేస్తామని members చెప్పడం జరుగుతుంది. ఈ విధమైన conflict యిదివరకు, arise అయింది. (Interruption) అనుభవంపైననే కర్నూలులో ఉండగా ఈ provision ను మార్చి యిదివరకు వున్న పాత పద్ధతినే—సభ్యులను ఎన్నుకోవడం, సభ్యులలోనుండి అధ్యక్షుణ్ణి ఎన్నుకోవాలని పెట్టుకున్నాం. ఆ పద్ధతే మంచిదని నేను మనవి చేస్తున్నాను.

Collection of revenue పంచాయితీలకు యివ్వమని ఒకరిద్దరు గౌరవ సభ్యులు సూచనచేశారు. అది ప్రస్తుత పరిస్థితులలో కొంచెం ప్రమాదకరం. ఇది

దీర్ఘంగా ఆలోచించాలి. వాస్తవిక విషయాలకు దూరమై idealistic గా మాట్లాడుకుంటే ప్రయోజనం లేదు. ఇవ్వాళ కాకపోయినా కొన్ని సంవత్సరాలకైనా, గ్రామపంచాయితీలు పటిష్టంగా పనిచేసి వారి బాధ్యత వారు గుర్తెరిగి పనిచేసినట్లయితే అప్పుడు యిటువంటి బాధ్యతాయుతమైన పనిని వారికి ఒప్పగిస్తే మంచిదేమో మన ఆశయం కూడ అదే ప్రస్తుతం గ్రామాలలో House Tax వసూలు చేయలేకుండా ఉన్నామని అనేకమంది పంచాయితీ అధ్యక్షులు నాతో చెప్పారు మీతోకూడ చెప్పి ఉంటారు. "ఈ బాధ ఎక్కడిదండి! పోతే తగాదాలు వస్తున్నాయి. House Tax వసూలు చేయలేక చస్తున్నాం" అని చెప్తున్నారు House Tax పావలా, బేడా వసూలు చేయలేక పోతూఉంటే, Collection of revenue కూడ వారి చేతిలో పెడితే ఇప్పుడు కొన్ని కోట్లే బకాయి ఉంటె అప్పుడు మొత్తం బకాయి అవుతుందేమోనని భయం ఉన్నది

The trend is towards entrustment of more responsiblities and powers to these democratic institutions.

*Sri Pillalamarri Venkateswarlu*: Will you kindly consider entrusting more responsibilities than powers ?

*Sri K. Brahmananda Reddy* · Collection of land revenue is a very big responsibility which ordinarily neither I nor Mr Pillalamarri Venkateswarlu can discharge.

అది కొంచెం కష్టమైన విషయం. అందుచేత మనం తొందర పడకూడదనే విషయం గౌరవ సభ్యులు అంతా ఆమోదిస్తారు. Land revenue లో ఒక నిర్ణీతమైన భాగాన్ని పంచాయితీలకు యివ్వమన్నారు. అది శాసనంలో చేస్తేనే మంచిదని అన్నారు. నాకేమి ఆక్షేపణ లేదు.

శ్రీ జి. యల్లమందారెడ్డి — Point of Clarification, Sir, మంత్రిగారు నిన్న 30% యిస్తామని చెప్పారు వివిధ రూపాలలో వచ్చె సెస్సులు అన్ని కలుపుకుని 30 పరసెంటా ? లేక ప్రత్యేకంగా land revenue లో 30% యిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇదివరకు యిచ్చేది కాదు. ఇప్పుడు ప్రత్యేకంగా తల 1కి అర్ధరూపాయి చొప్పున, కోటి 65 లక్షల రూపాయలు అంటే land evenue లో 5వ వంతు 15% పైన 20%కు తక్కువ పంచాయితీలకు handover చేస్తున్నాము. అంత మొత్తమే మళ్ళీ పంచాయితీ సమితులకు జిల్లా పరిషత్తులకు యివ్వాలని అనుకుంటున్నాము. డబ్బు విషయంలో ప్రభుత్వం జంకడం లేదు. ప్రభుత్వం కొంత సహాయంచేస్తే, ఆక్ట్రాయ్ పన్ను, House Tax, మొదలైన పన్నులు గ్రామాలలో వేసుకుని కార్యక్రమాలు చేసుకోవాలనే ఆలోచన గ్రామస్థులలో కలగాలి. "ఫలానా development work కు ప్రభుత్వం 1000 రూపా

యలు యిస్తున్నది. గ్రామస్థులు కూడ వెయ్యో, అయిదువందలో గ్రామంలో వసూలు చేసుకుని కార్యక్రమం చేసుకోండి" అని ప్రోత్సహించే ఉద్దేశ్యంతోనే ఈ డబ్బును కేటాయించడం జరిగిందని నేను మనవిచేస్తున్నాను సెలక్టు కమిటీ వారు 15% యివ్వాలంటే నాకేమీ ఆక్షేపణ లేదు. ఇప్పుడు 15% కంటె ఎక్కువే యిస్తున్నాం. ఎక్కువ యివ్వడానికి నిర్ణయించుకున్నాం ఎప్పుడో 1960-61 బడ్జెట్‌లో యిస్తాము అని అనుకోకుండా, సమితులు నవంబరులోనో, డిసెంబరు లోనో వచ్చినప్పటికీ గత ఆరు నెలల నుంచి, అనగా 1-10-1959 నుంచి ఈ 6 నెలలకు వాళ్ళ భాగం వాళ్ళకు యిచ్చేస్తేనే మంచిదనే నిర్ణయానికి రావడం, ప్రభుత్వం ఆవిధంగా ఉత్తరువులు జారీచేయడం కూడ జరిగింది. అది చాల మంచి దని గౌరవ సభ్యులు హర్షించగలరు.

ఇంకా కొన్ని విషయాలు చెప్పారు. పాత ప్రెసిడెంట్ తనకు సరిపోనటు వంటి వారు ఎవరైన ఎన్నిక అయినట్లయితే వారికి charge handover చేయ కుండా కోర్టుకు త్రిప్పి మూడేళ్ళవరకు charge యివ్వని పరిస్థితులు ఉన్నాయి. ఆ విషయం నాకు తెలుసు దానిని ఎట్లా కట్టుదిట్టం చేయాలి? President ఎన్నిక అయినతరువాత నిర్ణీతమైన time లో 15 days లోనో, three weeks లోనో, month days లోనో యిచ్చేటట్లు చేయవలసిన అవసరం ఉన్నది అది కూడ ఆలోచిద్దాం.

Compulsory Contribution of Labour కు సంబంధించి ఒక clause మనం యిదివరకు పెట్టుకున్నాం. దానిలో ప్రభుత్వానికి ఒక ఖచ్చితమైనటువంటి...

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ప్రెసిడెంట్ ఎన్నిక ఎవరో officer వచ్చి జరిపించుతారు. ఎన్నిక అయినతరువాత ఆ ఆఫీసరే ఆ record అంతా తీసుకుని క్రొత్తగా ఎన్నిక అయిన ప్రెసిడెంట్‌కు అప్పజెప్పే పద్ధతి పెడితే చిక్కులేకుండా పోతుంది గదా !

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :– అది మంచి విషయమే. సెలక్టు కమిటీలో ఆలో చించవచ్చు.

Compulsory Contribution of Labour గురించి మిత్రులు ఒకరు చెప్పారు "హరిజనులను యిబ్బంది పెట్టి చేయిస్తున్నారు" అని. Compulsory Contribution of Labour వల్ల శీఘ్రంగా ఎక్కువ కార్యక్రమాలను చేసుకో డానికి అవకాశం ఉంటుందని మేము అనుకున్నాం తప్ప యిది విధిగా ఉండి తీరాలి అనే అభిప్రాయం మాకు లేదు. దానిని కూడ మనం select committee లో detailed గా ఆలోచించవచ్చు.

తరువాత శ్రీ రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ వార్డు డివిజనులో మోసాలు జరుగుతున్నవని, యింకేవేవో జరుగుతున్నవని చెప్పారు. ఉపన్యాసాల్లో

చేయడం సులభమే మాటలు అనేకం చెప్పవచ్చు. కాని అది ప్రధానం కాదు. అన్ని విషయాలు సమగ్రంగా విచారించి బాధ్యతగా ఉపన్యాసంచేయాలి. ఈ సందర్భములో గౌరవ సభ్యులను నేను ఒక విషయం అడుగుతాను. మనం, మన రాష్ట్రములో, దాదాపు 14 వేల, రెండువందల పంచాయితీలకు సంబంధించి ఎన్నికలు జరుపుకున్నాం. వీటిలో ఎన్ని పంచాయితీలకు సంబంధించి వార్డుల డివిజన్‌లో తగాదాలు వచ్చినవి? ఆ విషయం గ్రహించండి. కావలయునంటే, గౌరవసభ్యులు ప్రత్యేక ప్రశ్న వేస్తే నేను, ఆ సమాచారమును తెప్పిస్తాను. దానినిబట్టి యదార్థమును గ్రహించవచ్చు, అయిదారు మాసాలలో మనం 14 వేల పంచాయితీలకు ఎన్నికలు జరుపుకున్నాం. కాని, ఒక్క దాని విషయములో కూడా అటువంటి తగాదా రాలేదు. ఆ విషయాన్ని గమనించకుండా, ఊరికే, వార్డు డివిజన్‌లో మార్పులు జరిగాయి, ప్రెసిడెంటును తీసివేశారు, ఎన్నికలను కొన్నిచోట్ల పోస్టుపోన్ చేశారు...అని అనడంవలన ప్రయోజనం లేదు. విపరీతమైన పరిస్థితులు ఏర్పడటమువలన ప్రభుత్వం అక్కడక్కడ జోక్యం కల్పించుకోవలసి వచ్చింది. Government will be abdicating its responsibility if it does not intervene in time. కనుక, ఊరికే ఆవిధంగా అనడంవలన ప్రయోజనం లేదని మనవిచేస్తున్నాను మొత్తం రాష్ట్రంలో ఎన్ని వేల పంచాయితీలకు ఎన్నికలు జరిపాము, ఎన్నింటిలో ప్రభుత్వం జోక్యం కలుగజేసుకుంది, యీ విషయాలు పరిశీలించవలసిందిగా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

**శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం-జనరల్)* :- ఒక్క ఆత్మకూరు తాలూకాలోనే 20% పైగా జరిగింది.

*Mr. Speaker:* The Hon. Minister is not yielding.

*Sri K. Brahmananda Reddy* : I take all this as correct information. I do not take false information. తరువాత, "ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు వున్నారు" అని, అందుకు తమ అనుమానాన్ని రాజేశ్వరరావు గారు తెలియజేశారు. ఎంతమంది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు వున్నారు? దయచేసి సంఖ్యను గమనించవలసిందిగా కోరుతున్నాను. దాదాపు 14 వేల పైచిల్లర పంచాయితీలు వున్నాయని యింతకుముందు మనవిజేశాను. దాదాపు మేజరు పంచాయితీలుగా వున్నవి ఓ 200, తెలంగాణా ప్రాంతములో టౌన్ కమిటీలుగా వున్నవి, మొత్తం కలిపితే దాదాపు 250, 300 వుండవచ్చు. కనుక యీ 300 పంచాయితీలలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు వున్నారు. తక్కిన 13, 700 పంచాయితీలకు అధ్యక్షులుగా ఎన్నికయినవారే వస్తారు. President is an elected man. He is the executive authority. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లపై కంట్రోలు పంచాయితీ అధ్యక్షులకు వుండాలా, లేదా ? అనే విషయం, వారి అధికారములు పరిమితి చేయవలయునా, అక్కరలేదా ? అను విషయము మనము ఆలోచించుకోవచ్చును. Let us not forget the broad thing. It is a matter of detail. Generally, do not be under the impression that all these

panchayats have got executive officers and they are being manned by officials. It is not so and it is not our intention either.

అధ్యక్షా, తరువాత నేను ఇంగ్లండులో లోకల్ అడ్మినిస్ట్రేషన్ యొక్క చట్టములు ఏ విధముగా నున్నవోనని వాటిని తెప్పించి చదివాను అందులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు ఎటువంటి ప్రాబల్యమును కల్పించారు—యీ మొదలైన విషయములు పరిశీలించాము. ఎందుకంటే—దాదాపు 200, 300 సంవత్సరముల నుండి వాళ్ళు ప్రజాస్వామ్య పరిపాలనములో వున్నవారు, ఆ హక్కులను అనుభవిస్తున్నవారు గనుక వారెలాంటి పద్ధతులను అమలు చేయుచున్నారో తెలుసుకొనవలయు ననుకున్నాను. ఆ చట్టాలన్నీ తెప్పించుకుని చదివాను. ఇప్పుడు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు ఏ పద్ధతులనైతే మనం అవలంబిస్తున్నామో, అవే పద్ధతులు వారు కూడా అవలంబిస్తున్నారు ఇందులో ఏవిధమైన అతిశయోక్తి లేదని మనవి జేస్తున్నాను. అందువలన మనమవలంబిస్తున్న పద్ధతులు తప్పు అనడానికి వీల్లేదని మనవి జేస్తున్నాను. కావలయునంటే మనం కొన్ని పరిమితులను పెట్టుకుందాము. మంత్రులయినా, శాసనసభ్యులైనా, అధికారుల యొక్క సలహా సహకారాలు లేకుండా పనులు చేయడం అసాధ్యమని మనవి జేస్తున్నాను. అలాగే మునిసిపల్ ఛైర్మనులుగాని, జిల్లా పరిషత్తు ఛైర్మనులు గాని అధికారుల సలహా సంప్రదింపులతో పనులు చేసుకొనడానికి గాను యీ పద్ధతి అవలంబించడం జరుగుతున్నది. ఇది ప్రజాస్వామ్య సిద్ధాంతానికి ఎంత మాత్రము వ్యతిరేకము కాదని మనవి జేస్తున్నాను Non-official is at the apex. There is absolutely no doubt about it and there cannot be any doubt about it. మనం జిల్లా పరిషత్తుకు ఛైర్మన్‌గా నాన్-ఆఫీషియల్‌ను ఎందుకు పెట్టుకున్నామంటే—దానికి ఒకటే ముఖ్యకారణ మున్నది.

The first principle that must be understood is that in this country the non-official is always at the apex. Even the District Collector may be having full powers, perhaps, more powers than anybody else, but still he is subordinate to the Chairman.

అధికారాలు ఎక్కువ లేవు అన్నారు అందుకు సమాధానంగా యీ విషయం చెప్పవలసి వచ్చింది.

That principle is accepted always in democracy and, therefore, there is no going back on such thing.

తరువాత, సభ్యులను తొలగించడం గురించి చెప్పారు. ఈ విషయం గురించి అధికారులను కూడా నేను సమాచారం కొరకు అడిగాను. ఇది యీ

బిల్లు ఒక్కదానిలోనే కొత్తగా పొందుపరచిన విషయం కాదు. ఇదివరకే వుంది. కాని, యింతవరకు ఐ.జి.యల్.ఏ గారికి గాని, ప్రభుత్వానికి గాని ఒక్క సభ్యుణ్ణి కూడా తొలగించవలసిన అవసరం రాలేదు. గత 10 ఏళ్ళ చరిత్రలోను ఎక్కడైనా ఒకరిద్దరు వుండవచ్చు. కాని ఎవరిని తొలగించలేదు. (ఇంటరప్షన్) మాటలు చెప్పవచ్చును లెండి. అయితే యీ మాటలు ఆక్టులో ఎందుకు అంటారు దానికి సమాధానం చెప్పవచ్చు. మొత్తం 14 వేల చిల్లర వున్న పంచాయితీలలో ఎంత మంది పంచాయితీ అధ్యక్షులను తొలగించాము? బహుశా 15 మంది అనుకుంటాను. ఆ 15 మంది కొరకు యీ ప్రొవిజను ఎందుకు అంటే ఎలా? భారత దేశంలో 40 కోట్ల మంది ప్రజలున్నారు. అందులో మిస్అప్రోప్రియేషన్ జరిపేది 5 వేలమంది. ఈ 5 వేలమంది కొరకు ఇండియన్ పీనల్ కోడ్‌లో మిస్అప్రోప్రియేషన్ చేసిన వాళ్ళకు పనిష్‌మెంటు ఎందుకు ఉండాలి? అంటే దానికి సమాధానము ఏమి చెబుతాము. నేను ఉదాహరణగా యీ విషయాన్ని చెబుతున్నాను, అంతే. కనుక పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు కొంచెం ప్రాక్టికల్‌గా ఆలోచించడం అలవాటు చేసుకోవాలి (నవ్వులు)

చిట్టచివరిగా నేను ఒక ముఖ్య విషయమును మనవిజేయవలస వుంది. పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు బిల్లు ప్రవేశపెట్టినప్పుడు, పంచాయితీల బిల్లును ప్రవేశపెట్టినప్పుడు సభ్యులు ఎంతో శ్రద్ధతో క్లాజుపై క్లాజు చదివి ఎన్నో అభిప్రాయాలను వ్యక్తపరచారు— వాటితో అంగీకరించామా, లేదా, అనేది వేరే విషయం. ఒకరు, యిద్దరు అని గాక, మొత్తం సభ అంతా ఈ విషయములో చూపిన శ్రద్ధాసక్తులకు నేను నా కృతజ్ఞతను తెలుపుతూ యీ ఫస్ట్ రీడింగును ఒప్పుకోవలసిందిగా కోరుతున్నాను.

*Mr. Speaker*: The question is:

"That the Andhra Pradesh Village Panchayats Bill, 1959, be read a first time."

The motion was adopted.

*Sri K. Bhrahmananda Reddy*: Sir, I beg to move:
"That the Andhra Pradesh Village Panchayats Bill, 1959, be referredto a Joint Select Committee consisting of 32 members, 24 members from this Assembly, namely–

1. Sri K. Brahmananda Reddy, Minister for Finance & Planning
2. ,, D. Sanjeevayya, Minister for Labour & Excise
3. ,, D. V. Ramana Reddy
4. ,, K. V. Vema Reddy
5. ,, P. N. Appa Rao
6. ,, P. Gopal Reddy

7. Smt. C. Ammanna Raja
8 Sri Rallapalli Achutha Ramayya
9. „ Battam Sriramamurthy
10. „ Bommu Rami Reddy
11. „ E. Basappa
12. „ Gopal Rao Ekbote
13. „ P. Narasing Rao
14. „ Gundam Veerayya
15. „ Dawar Hussain
16. „ Goka Ramalingam
17. „ P. V. Rajeswar Rao
18. „ D. Venkateswarulu
19. „ K. L Narasimha Rao
20. „ M. Nagi Reddy
21. „ Dodda Narsiah
22. „ Goutu Lachanna
23. „ D. V. Kondiah Chowdary
24. „ D Hanumantha Rao

and 8 members from the Legislative Council, that this Assembly recommends to the Council that Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of the members to be appointed by the Council to the said Joint Select Committee."

*Mr. Speaker* :-Motion moved

(Pause).

*Mr. Speaker* : The question is :

"That the Andhra Pradesh Village Panchayats Bill, 1959, be referred to a Joint Select Committee consisting of 32 members, 24 members from this Assembly, namely:-

1. Sri K. Brahmananda Reddy Minister for Finance & Planning
2. „ D. Sanjivayya Minister for Labour & Excise
3. „ D. V. Ramana Reddy
4. „ K. V. Vema Reddy
5. „ P. N. Appa Rao
6. „ P. Gopal Reddy
7. Smt. C. Ammana Raja
8. Sri Rallapalli Achutha Ramayya
9. „ Battam Srirammurthy

10. „ Bommu Rami Reddy
11. „ E. Basappa
12. „ Gopal Rao Ekbote
13. „ P. Narasing Rao
14. „ Gundam Veerayya
15. „ Dawar Hussain
16. „ Goka Ramalingam
17. „ P. V. Rajeswar Rao
18. „ P Venkateswarulu
19. „ K. L. Narasimha Rao
20. „ M. Nagi Reddy
21. „ Dodda Narsiah
22. „ Goutu Lachanna
23. „ D. V. Kondiah Chowdary
24. „ D. Hanumantha Rao

and 8 members from the Legislative Council; that this Assembly recommends to the Council that Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of the members to be appointed by the Council to the said Joint Select Committee."

The motion was adopted.

మిస్టర్ స్పీకర్—బిజినెస్ అడ్వయిజరీ కమిటీ నిర్ణయము ప్రకారమే రేపటి సభా కార్యక్రమము జరుగుతుంది. మార్పు ఏమీ వుండదు ఇంతటితో యీరోజు సమావేశము సమాప్తమవుతున్నది తిరిగి రేపు ఉదయం 9—00 గంటలకు సమావేశ మవుదాము.

The House then adjourned till Nine of the Clock on Wednesday, the 16th December, 1959.